నవచేతన పబ్లిషింగ్ హౌస్
దశాబ్దకాలం వెదజల్లిన విజ్ఞానం, సాహిత్యం
2015
11th Anniversary
NBH
www.navachethanabooks.in
Navachethana Vignana Samithi
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్), హైదరాబాద్-68. ఫోన్:040-29884453/54

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
PRAJAPAKSHAM ★

ఐక్య కార్మికోద్యమం నేటి అవసరం 06
విధుల నిర్వహణలో సిఎక్యూఎం విఫలం 05

సంపుటి 28, సంచిక: 196 | బుధవారం | 07-01-2026 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | వెల రూ. 5.00

## ప్రజారోగ్యం కోసమే హిల్ట్

**కాలుష్య పరిశ్రమల తరలింపుపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ ; అపోహలు, ఆరోపణలకు ఖండన**



ప్రజాపక్షం/హైదరాబాద్

భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన తెలంగాణను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం హైదరాబాద్ పారిశ్రామిక భూ వినియోగం మార్పిడి–2025 పాలసీని (హిల్ట్) తీసుకు వస్తోందని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శాసనసభలో మంగళవారం హైదరాబాద్ పారిశ్రామిక భూ వినియోగం మార్పిడి విధాన పత్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టెక్నాలజీలో దూసుకుపోతున్నామని గర్వంగా చెప్పుకుంటున్న మనం ఈ భూమి మీద పుట్టిన ప్రతి జీవికి ప్రాథమిక హక్కులైన గాలిని, నీటిని, ఆహారాన్ని కూడా స్వచ్ఛందంగా అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనే చేదు నిజాన్ని మాత్రం మనం గుర్తించడం లేదన్నారు. ఏదో ఒక చోట... ఎప్పుడో ఒకప్పుడు చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒక్క అడుగుతోనే ప్రారంభం అయ్యాయన్నారు. ఆ 'ఏదో చోటు' మనం నిలబడ్డ ఈ పోరాటాల పురిటిగడ్డ 'తెలంగాణ' ఎందుకు కాకూడదు..? ఆ 'ఎప్పుడో ఒకప్పుడు'... ఇప్పుడే ఎందుకు కాకూడదని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చారిత్రక బాధ్యతను భుజానికెత్తుకుందన్నారు. అందులో భాగంగానే రేపటి తరాల భవిష్యత్తు కోసం, ఈ నేల మనుగడ కోసం తాము హిల్ట్ పాలసీ పేరిట ఓ చరిత్రాత్మక మార్పు వైపు మొదటి అడుగు వేశామన్నారు.

**పాలసీ అమలుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం :**
ఈ పాలసీ పూర్తిగా పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులతో పాటు తన కూడిన మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 21 పారిశ్రామిక వాడలు ఉన్నాయని వీటిలో రెడ్ ఆరెంజ్ కేటగిరిలో ఉన్న పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ పారిశ్రామిక వాడలకు సంబంధించి భూములు సర్వ హక్కులు పరిశ్రమల యాజమన్యాలకే ఉన్నాయని ఆ భూములను ఎస్ఆర్ఓ మార్కెట్ ధరలో 80 అడుగులపై రోడ్ల ఉన్న వాటిని 50 శాతం, అంతకన్న తక్కువ రోడ్లు ఉన్నవాటికి 30 శాతం మేర రుసుం చెల్లించి భూ వినియోగం మార్పడికి అవకాశం కల్పించాలని ప్రభుత్వ నిర్ణయించిందని తెలిపారు. అది కూడ ఎలాంటి బలవంతం లేదని, ఇష్టం ఉన్న వారు నేరుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ ప్రక్రియను ఇంతా పారదర్శకంగా చేపడుతున్నా ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఇది మంచిది కాదన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని మంత్రి శ్రీధర్‌బాబు కోరారు.

**పాలసీని స్వాగతిస్తున్నాం : దానం నాగేందర్**
భవిష్యత్ తరాల కోసం హిల్ట్ పాలసీని, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ రెండు పాలసీలు పూర్తిగా సమర్థిస్తున్నానని సభ్యులు దానం నాగేందర్ తెలిపారు. హిల్ట్ పాలసీలో భాగంగా పరిశ్రమలను ఒఆర్ఆర్ అవతలి వైపు కు తరలిస్తే ఇప్పటికే వీటి పనిచేస్తున్న వారు ఉపాధి కోల్పోయే అవకాశం ఉన్నందున వారికి జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం చేపట్టిన రైజింగ్ తెలంగాణ పాలసీతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నత స్థితికి చేరుకుంటాయని పూర్తిగా విశ్వసిస్తున్నామని తెలిపారు.

**పరిశ్రమల స్థలాల్లో లాంగ్ స్పెస్ ఏర్పాటు చేయాలి : ఏలేటి మహేశ్వరరెడ్డి**
హిల్ట్ పాలసీలో భాగంగా 21 పారిశ్రామిక ప్రాంతాల్లో కాలుష్యం వెద జల్లుతున్న పరిశ్రమలను ప్రభుత్వం ముందు ఎక్కడికి తరలించనుందో స్పష్టం చేయాలని బిజెపి శాసనసభాపక్ష నాయకులు ఏలేటి మహేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. అదేవిధంగా పారిశ్రామిక ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి తరువాయి 2లో

ఆర్‌టిసి విలీనం, కార్మిక సంఘాల పునరుద్ధరణపై

## త్వరలోనే మార్గదర్శకాలు

- విడుదల చేస్తామని అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి
- సిపిఐ శాసనసభాపక్షనేత కూనంనేని అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన మంత్రి
- తెలంగాణ ఉద్యమంలో ఆర్‌టిసి కార్మికుల పాత్ర మరువలేనిదని వ్యాఖ్య



ప్రజాపక్షం/హైదరాబాద్

ఆర్‌టిసి విలీన అంశంతో పాటు గత ప్రభుత్వం రద్దు చేసిన ఆర్‌టిసి కార్మిక సంఘాల పునరుద్ధరణ అంశం ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నదని, త్వరలోనే మార్గదర్శకాలు వస్తాయని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఆర్‌టిసి డ్రైవర్లు, తరువాయి 2లో

కార్మిక సంఘాల ఏర్పాటును

## పరిశీలించండి

కూనంనేని సాంబశివ రావు

ఆర్‌టిసి విలీన ప్రక్రియను, కార్మిక సంఘాల ఏర్పాటు అంశాలు పరిష్కరించాలని సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి, బ్యాంకింగ్ ఇలా అన్ని సంస్థలలో కార్మిక సంఘాలు ఉన్నాయని, కానీ ఆర్‌టిసిలో మాత్రం ఆర్‌టిసి యూనియన్లు లేకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్యాయమన్నారు. ఆర్‌టిసి యూనియన్ల విషయంలో ప్రభుత్వం సొంత నిర్ణయం తీసుకుంటుందా? లేదా అధికారుల పైన ఆధారపడ్డారా? తద్వారా వారు తప్పుదోవ పట్టిస్తున్నారా? అని ప్రశ్నించారు. ఆర్‌టిసి సంస్థకు తరువాయి 2లో

'తెలంగాణ రైజింగ్ 2047'

చిన్నారుల భవిష్యత్తుకు

## దిశా నిర్దేశం

TELANGANA RISING 2047

- ప్రభుత్వ నివేదిక కాదు.. రాజకీయ ప్రణాళికా పత్రం అంతకన్నా కాదు
- శాసనసభలో తెలంగాణ రైజింగ్ 2047 విధాన పత్రాన్ని ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- దేశ విదేశాల్లో మేధావులు, ఆర్థికవేత్తలతో చర్చించి రూపొందించామని వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్

ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిన తెలంగాణ రైజింగ్ 2047'(విజన్ డాక్యుమెంట్) కేవలం ప్రభుత్వ నివేదిక కాదని, రాజకీయ ప్రణాళికా పేపర్ అంతకన్నా కాదని, ఇది మన పిల్లల భవిష్యత్తుకు ఒక దిశా నిర్దేశమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు తెలిపారు. శుక్రవారం శాసనసభలో తెలంగాణ రైజింగ్ 2047 విధాన పత్రాన్ని ఉపముఖ్యమంత్రి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదగడమే లక్ష్యంగా రాష్ట్రం, దేశం, విదేశాలలోని ఎంతో మంది ఆర్థిక వేత్తలు, మేధావులతో చర్చించి తెలంగాణ రైజింగ్ 2047 విధాన పత్రాన్ని ప్రభుత్వం రూపొందించిందన్నారు. ఈ లక్షాన్ని చేరుకునే భాగంగా రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని అభివృద్ధి బాట పట్టించడమే ధ్యేయంగా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర తరువాయి 2లో

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలు మంగళవారం నిరవధికంగా వాయిదాపడ్డాయి. గత డాది డిసెంబర్ 29న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 6వ తేదీ వరకు 6 రోజుల పాటు జరిగాయి. ఈ సమావేశాలలో మొత్తం 13 బిల్లులు ఆమోదం పొందగా, నాలుగు అంశాలపై స్వల్పకాలిక చర్చలు జరిగాయి. రెండు ప్రభుత్వ తీర్మానాలను సభ ఆమోదించింది. సభ రోజుకు సగటున 6–7 గంటల పాటు సుమారు 40.45 గంటల పాటు జరగగా అధికార, ప్రతిపక్షాల నుండి సుమారు 66 మందికి పైగా సభ్యులు వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రశ్నోత్తరాల సమయం, జీరో అవర్‌లలో దాదాపు 32 ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇవ్వగా, సభ్యులు 82 ఉప ప్రశ్నలు వేశారు. జీరో అవర్‌లోనే దాదాపు 40 మందికి పైగా ఎంఎల్‌ఎలు తమ నియోజకవర్గ సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన 'విబి జీ రామ్ జీ ఉపాధి హామీ బిల్లు'ను వ్యతిరేకిస్తూ, ఎంజిఎన్ఆర్ఈజిఏ పేరు తరువాయి 2లో

## జిల్లాల విభజన అశాస్త్రీయం

- గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తాం : శాసనసభలో మంత్రి పొంగులేటి హామీ
- ఇష్టానురీతిలో మొక్కుబడిగా ఏర్పాటు చేశారని మండిపాటు



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో గత పాలకుల హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లను, జిల్లా లను పునర్వ్యవస్థీకరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీనిచ్చారు. శాసనసభలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు రామ్మోహన్ రెడ్డి, వీరేశం, పాల్వాయి హరీష్‌బాబు తదితరులు లేవనెత్తిన తరువాయి 2లో



రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ

## అవార్డు ప్రదానోత్సవానికి రండి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ఆహ్వానం
- అవార్డు గ్రహీత జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ సాయుధ పోరాట యోధులు, నల్లగొండ లోక్‌సభ మాజీ సభ్యులు రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి రావాలని తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆహ్వానించింది. ఈ మేరకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, తెలంగాణ అమర వీరుల స్మారక ట్రస్ట్ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, కార్యదర్శి కందిమళ్ల ప్రతాప రెడ్డి, సభ్యులు రావి భారతి, కె.శ్రీనివాస్ రెడ్డి తదితరులు మంగళవారం శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఒక లేఖను అందజేశారు. రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ అవార్డును ఈ ఏడాది సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి ఇవ్వాలని ట్రస్ట్ నిర్ణయించిందని ట్రస్ట్ అధ్యక్షులు చాడ వెంకట్‌రెడ్డి సిఎం రేవంత్ రెడ్డికి వివరించారు. నిరంకుశ నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించేందుకు సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో ఒకరైన రావి నారాయణ రెడ్డి పోరాట స్ఫూర్తిని తరతరాలు స్మరించుకునే విధంగా ఆయన విగ్రహాన్ని ఎల్‌బి నగర్‌లో ఏర్పాటు చేయాలని, ఎల్‌బి నగర్ (కొత్తపేట)లో నిర్మిస్తున్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (టిమ్స్) ప్రభుత్వ ఆసుపత్రికి రావి నారాయణ రెడ్డి పేరు పెట్టాలని కందిమళ్ల ప్రతాప్ రెడ్డి తరువాయి 2లో

డెంగీ నియంత్రణలో హైదరాబాద్

## దేశానికి ఆదర్శం

జిహెచ్‌ఎంసికి కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు 12

## ఆసుపత్రిలో చేరిన సోనియాగాంధీ



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరారని మంగళవారం వర్గాలు తెలిపాయి. అయితే ఆమె ఆరోగ్యంగానే ఉన్నారని, ఛాతీ వైద్యుడి పర్యవేక్షణలో ఉంచారని వారు చెప్పారు. ఆమెకు దీర్ఘకాలిక దగ్గు సమస్య ఉందని, ముఖ్యంగా నగరంలో ఈ కాలుష్యం కారణంగా ఆమె తరచుగా తనిఖీల కోసం వస్తుంటారని ఆసుపత్రి వర్గాలు పిటిఐకి తెలిపాయి. ఆమె సోమవారం సాయంత్రం ఆసుపత్రిలో చేరారని వారు తెలిపారు. సోనియాగాంధీకి డిసెంబర్ 2025లో 79 ఏళ్లు నిండాయి.

ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణ

## జాతీయ ప్రయోజనాలకు ముప్పు

- అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ (ఎఐబిఇఎ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు
- 'ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకుందాం - దేశాన్ని రక్షించుకుందాం' నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త జనజాగృతి సైకిల్ యాత్ర ప్రారంభం



ప్రజాపక్షం/హైదరాబాద్

దేశంలో ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ వినాశకరమైన ఆలోచన అని, కేంద్రంలోని ఫాసిస్ట్ మోదీ ప్రభుత్వం దీనిని వెంటనే విరమించుకోవాలని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ (ఎఐబిఇఎ) జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు డిమాండ్ చేశారు. బ్యాంకుల ప్రైవేటీకరణ పౌరులకు కాకుండా కార్పొరేట్లకు ప్రయోజనం చేకూరుస్తుందని, ఇది భారతదేశ ఆర్థిక సార్వభౌమాధికారాన్ని దెబ్బతీస్తూ జాతీయ ప్రయోజనాలకు తరువాయి 2లో



ఇద్దరు చిన్నారులను

## హతమార్చిన తండ్రి

తానూ ఆత్మహత్యాయత్నం

ప్రజాపక్షం/ నారాయణపేట్ / మరికల్

ఓ తండ్రి ఇద్దరు పిల్లలను అత్యంత కర్కశంగా హతమార్చి తానూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఘటన తరువాయి 12లో

భారీ ఆన్‌లైన్ పెట్టుబడి స్కామ్

## 'ఫాల్కన్' ఎండి అరెస్టు

- రూ.4,215 కోట్ల అక్రమ డిపాజిట్లు సేకరణ
- 7,056 మందికి నమ్మకద్రోహం
- ఈ కేసులో ఇప్పటివరకు 11 మంది అరెస్టు
- సిఐడి చీఫ్ చారుసిన్హా వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్

అధిక లాభాల ఆశ చూపించి వేలాది మంది పెట్టుబడిదారులను మోసం చేసిన భారీ ఆన్‌లైన్ పెట్టుబడి కుంభకోణం కేసులో సిఐడి కేసు మంగళవారం కీలక మలుపు చోటుచేసుకుంది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అమర్‌దీప్ కుమార్‌ను తెలంగాణ సిఐడి పోలీసులు అరెస్ట్ చేసినట్లు అదనపు డిజి చారుసిన్హా వెల్లడించారు. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో పనిచేసిన ' క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ' అక్రమంగా డిపాజిట్లు సేకరించి, నమ్మకద్రోహం, మోసం, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందని తరువాయి 12లో

## కార్మికుల హక్కుల సాధనకు కృషి

**ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో మంత్రి వివేక్**




ప్రజాపక్షం/తుర్కయంజాల్

కార్మికుల హక్కుల సాధన కోసం తమ వంతు కృషి చేస్తామని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని బిఎమ్ఆర్ సార్థ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్లాటినం జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా యూనియన్ నాయకులు కార్మికుల సమస్యలపై మంత్రి వివేక్ వెంకటస్వామికి మెమోరాండం అదజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్, ఒకే పనికి వేర్వేరు సర్వీస్ రూల్స్, వేతన సవరణ,కార్మికులకు ప్రమాద భీమా, తరువాయి 12లో

# మదురోపై కోర్టు విచారణ మార్చి 17కు వాయిదా

**న్యూయార్క్:** అమెరికాకు కిడ్నాప్ చేసి తీసుకుపోయిన వెనిజులా దేశాధ్యక్షుడు నికొలస్ మదురో దంపతులపై బనాయించిన మాదక ద్రవ్యాల ఉగ్రవాదం కేసు తదుపరి రెండో విడత విచారణను మన్‌హట్టన్ ఫెడరల్ కోర్టు మార్చి 17వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకూ మదురో (63) ఆయన సతీమణి సిలియా (70) అక్కడ జైలులోనే ఉంటారు. అమెరికా కాలమానం ప్రకారం సోమవారం మధ్యాహ్నం తర్వాత మదురో దంపతులు కోర్టు బోనులో నిలబడ్డారు. కోర్టులో ఆయనపై విచారణ ప్రక్రియ 30 నిమిషాలలో పూర్తయింది. తొలుత న్యాయమూర్తి ఆల్విన్ హెల్లెర్‌స్టీన్ అభియోగ పత్రాలను వారికి అందజేశారు. వారిపై ఏ ఏ అభియోగాలు మోపారో తెలియజేశారు.

"నేను వెనిజులా దేశాధ్యక్షుణ్ణి, మర్యాదస్తుణ్ణి, నన్ను నా పడక గదిలో నుండి కిడ్నాప్ చేసి తీసుకు వచ్చారు, యుద్ధ ఖైదీని చేశారు, నేను ఏ తప్పూ చేయలేదు, మేం నిర్దోషులం, ఇప్పటికీ నేను వెనిజులా దేశాధ్యక్షుడినే" అని మదురో న్యాయమూర్తికి తెలియజేశారు. నార్కో–టెర్రరిజం కుట్ర, కొకైన్ ఎగుమతులు, మెషిన్‌గన్స్, ఇతర ప్రమాదకరమైన ఆయుధాలను గుట్టలుగా పేర్చుకుని ఉండటం వంటి నేరాలకు మదురో పాల్పడ్డారని సిఐఏ కేసు నమోదు చేసింది. అదేసమయంలో



కోర్టు వెలుపల పెద్దసంఖ్యలో మదురో అనుకూల ప్రదర్శనలు, ట్రంప్ అనుకూల ప్రదర్శనలు జరిగాయి. నాలుగుసార్లు దేశాధ్యక్షుడుగా పనిచేసి వెనిజులాలో పేదరికాన్ని నిర్మూలించిన హ్యూగో ఛావెజ్ (58) మరణానంతర నికొలస్ మదురో 2013లో అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టారు. అమెరికా ప్రైవేటు చమురు కంపెనీలను దేశం నుండి వెళ్ళగొట్టి వాటిని జాతీయీకరణ చేసిన హ్యూగోఛావెజ్, వెనిజులాలపై కక్షపెంచుకున్న అమెరికా అదనుచూసి ఆంక్షలు అమలు చేసింది. ఇక ఆ తర్వాత వెనిజులాలో ఆర్థిక సంక్షోభ పరిస్థితులు తలెత్తాయి. ట్రంప్ రెండో విడత అధికారంలోకి రాగానే నికొలస్ మదురోను పదవీచ్యుతుణ్ణి చేసేందుకు చాపకింద నీరులాగా వ్యూహరచన చేశారు. వేరే దేశానికి పారిపోయి గౌరవంగా జీవించాలని బాహాటంగానే కొద్దివారాలుగా ట్రంప్ బెదిరింపులు చేసినప్పటికీ మదురో వాటిని ఎంతమాత్రం పట్టించుకోలేదు. దేశాన్ని కాపాడుకుంటామని ఆయన ప్రకటించారు. కానీ కరీబియన్ జలల్లో క్రమంగా వెనిజులాను చుట్టుముట్టిన ట్రంప్ కొత్త ఏడాదిలో జనవరి మూడో తేదీ తెల్లారకముందే డెల్టాఫోర్స్ ద్వారా మదురోను దొంగ దెబ్బ తీసి కిడ్నాప్ చేసి తీసుకుపోయారు.

మదురో అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుండీ పదేళ్ళుగా అమెరికా–వెనిజులా మధ్య మరింత శత్రుత్వం పెరిగింది. ఇక అప్పటినుండీ అమెరికాతోపాటు పాశ్చాత్యదేశాలు కూడా మదురోపై ఆరోపణలు గుప్పిస్తున్నాయి, మదురో ఎన్నికల మోసాలకు పాల్పడ్డారనీ, పచ్చి నియంత, అవినీతి పరుడు, మానవహక్కులను ఉల్లంఘించాడనీ ఆరోపణలు చేస్తూ వచ్చారు. ఆయన ఎన్నికల చెల్లదంటూ ప్రతిపక్ష నేత జుయాన్ గుయెడోను 2019లో ప్రత్యామ్నాయ దేశాధ్యక్షుడుగా గుర్తించారు. వెనిజులాలో పూర్తిస్థాయిలో సైన్యాన్ని మోహరించాల్సిన అవసరం లేకుండా వందల మంది సిఐఎ ఏజంట్లు రంగంలోకి దిగి అనేక సంవత్సరాలుగా సైన్యంలో మదురోపట్ల అవిధేయతను ప్రోత్సహించారు.

# అధ్యక్షురాలు రోడ్రిగ్జ్‌కు మదురో కుమారుడు మద్దతు

## వెనిజులా వీధుల్లో భారీ భద్రత, సాధారణ జీవితం

**కారకస్:** సుప్రీంకోర్టు ఆదేశం మేరకు వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ (56) దేశాధ్యక్షురాలుగా పదవీ బాధ్యతలు తీసుకున్నారు. జాతీయ పార్లమెంటులో ఆమె మాట్లాడుతూ, దేశంలో శాంతి, స్థిరత్వాలను కాపాడటం కోసం, ఆర్థిక, సాంఘిక పరివర్తన సాధించడంకోసం ఎంతో ఆవేదనతో అధ్యక్ష బాధ్యతలు చేపట్టానని ప్రకటించారు. నికొలస్ మదురో మాత్రమే తమ నాయకుడని ఆమె ఉద్ఘాటించారు. దేశంలో పరిస్థితులు చక్కబడి సాధారణ స్థితికి వస్తున్నాయన్నారు. వెనిజులా వీధుల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. భద్రతా దళాలు కాపలా తిరుగుతున్నాయి. దుకాణాలు తెరిచారు. ఐతే దుకాణదారులు ఒకేసారి ఐదుగురు కంటే ఎక్కువమందిని లోనికి అనుమతించడంలేదు. దుకాణాల వెలుపల వ్యాపారులు పెంపుడు కుక్కలను కాపలాగా ఏర్పాటు చేసుకున్నారు. దుకాణాలలో నిత్యావసర వస్తువుల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయి. లూటీలు జరగకుండా ఉండటంకోసం వ్యాపారులు తమ సొంత ఏర్పాట్లు చేసుకున్నారు. కాగా దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రోడ్రిగ్జ్‌కు నికొలస్ మదురో కుమారుడు, వెనిజులా చట్టసభ సభ్యుడు నికొలస్ మదురో గెర్రా బేషరతుగా తన పూర్తి మద్దతు తెలియజేశారు. వెనిజులాను మోసం చేసినవారు ఎవరో త్వరలోనే బాహ్య ప్రపంచానికి తెలుస్తుందని ఆయన అన్నారు. ఆయన ఇచ్చిన పిలుపు మేరకు దేశంలో 4,5 తేదీలలో భారీ ఎత్తున ప్రజలు అమెరికాకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేశారు. సోమవారం రాధాని కారకస్‌లో వేలాదిమంది అమెరికాకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన జరిపారు.

## ట్రంప్‌కు గుస్తావో పెట్రో సవాల్

వెనిజులా పరిణామాల తర్వాత కొలంబియాను ట్రంప్ హెచ్చరించినప్పటికీ ఆ దేశం భయపడకుండా ధైర్యంగా నిలబడింది. ట్రంప్‌కు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో సవాలు విసిరారు. "రా..వచ్చి తీసుకెళ్ళు, నేను నీ కోసమే ఎదురుచూస్తున్నా..." అని ట్రంప్‌కు సవాలు విసిరారు. వెనిజులాపై దాడి తర్వాత వంతు కొలంబియా, మెక్సికోలదేనని ట్రంప్ హెచ్చరించిన తర్వాత గుస్తావో పెట్రో పైవిధంగా స్పందించారు. ట్రంప్ చేసిన హెచ్చరికలను ఆయన తోసిపుచ్చారు. ఒకప్పటి గెరిల్లా యుద్ధ నాయకుడు గుస్తావో పెట్రో ఎక్స్ వేదికగా సోమవారం రాత్రి పొద్దుపోయాక ఒక ప్రకటన చేస్తూ, "ఇక ఆయుధాలు నా చేత్తో మళ్ళీ పట్టుకోకూడదని అనుకున్నా, కానీ నా మాతృభూమి సంరక్షణకోసం తిరిగి ఆయుధాలు చేపట్టక తప్పడంలేదు" అని పేర్కొన్నారు. ఒక రోగిష్ఠి నాయకుడు కొలంబియాను పాలిస్తున్నాడని ట్రంప్ ఆరోపణలు చేశారు.

కాగా వెనిజులా పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయించి ఖండించిన పొరుగుదేశం కొలంబియా తన సరిహద్దులను కట్టుదిట్టం చేసింది. వెనిజులా నుండి తమదేశంలోకి ప్రజలు భారీసంఖ్యలో వలసలు రాకుండా, వచ్చినవారికి మానవతా సహాయం చేయడం కోసం మానవతా సహాయం చేసింది. కొలంబియా రక్షణకోసం తాను ఆయుధాలు చేపట్టేందుకు సన్నద్ధమవుతున్నట్లు పెట్రో చెప్పారు.



# బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యాపారి హత్య

## నిరసన ప్రదర్శన

ఢాకా: బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యాపారి హత్యకు గురయ్యాడు. పలాష్ ఉపజిల్లా నార్సింగ్డిలోని చార్‌సిందూర్ బజార్‌లో సరుకుల దుకాణం యజమాని మోనీ చక్రవర్తి (40) ని దుండగులు నరికి చంపారు. ఎంతోకాలంగా హిందూవ్యాపారి ఈ బజారులో దుకాణం నడుపుతున్నారు. నిష్కారణంగా ఆయనను నరికిచంపారంటూ ఆ ప్రాంతంలో దుకాణదారులు మంగళవారం ఉదయం నిరసన ప్రదర్శన జరిపారు. పోలీసు అధికారి ఓసి షాహెద్ అల్ మామున్ ఈ ఘటన గురించి వివరిస్తూ, ప్రతిరోజూ లాగానే మోనీ చక్రవర్తి రాత్రి 11 గంటలకు దుకాణం మూసివేసి షిబ్‌పూర్ ఉపజిల్లాలోని షాదర్‌చార్ యూనియన్‌లో ఉన్న తన ఇంటికి వెళుతుండగా ఆకస్మికంగా గుర్తుతెలియని దుండగులు ఆయనపై పదునైన ఆయుధాలతో దాడిచేసి హత్య చేశారని, ఆయన తీవ్ర గాయాలతో అప్పటికే మరణించారని చెప్పారు. సోమవారం రాత్రి ఈ హత్య సంఘటన జరిగినట్లు చెప్పారు. సోమవారం రాత్రి ఈ హత్య జరగడానికి ముందుగా సోమవారం సాయంత్రం ఖుల్నా డివిజన్ జెస్సోర్ కేశవ్‌పూర్ ఉపజిల్లాలోని అరుయా గ్రామ నివాసి రాణా ప్రతాప్ బైరాగి (38) కపలియా బజార్‌లో హత్యకు గురయ్యాడు. గుర్తుతెలియని ఆయనను హత్యచేశాడు. అంతకుముందు శనివారం (జనవరి 3వతేదీ) ఖోకన్ చంద్ర దాస్ (50)ను నరికిచంపి అగ్నికి ఆహుతి చేశారు. 2025 డిసెంబరు 24న అంటే ఖోకన్ చంద్రదాస్ హత్యకు 10 రోజుల ముందుగా పంగ్సా ఉపజిల్లాలోని రాజ్‌బరి పట్టణంలో బెదిరించి డబ్బులు గుంజుతున్నాడని ఆరోపిస్తూ స్థానికులు అమృత్ మండన్ అనే హిందూ



మైనార్టీని కొట్టి చంపారు. డిసెంబరు 18వ తేదీన మైమెన్‌సింగ్ నగరంలో మత దూషణ చేశాడన్న ఆరోపణపై దీపూ చంద్ర దాస్ (25) అనే యువకుణ్ణి అల్లరిమూకలు దాడిచేసి కొట్టి చంపి మంటల్లో దగ్ధం చేశాయి. డిసెంబరు 23వ తేదీన ఛత్తోగ్రామ్ శివారు ప్రాంతం రావుజన్ లో శుఖ్‌శీల్, అనిల్ షిల్ అనే ఇద్దరు కార్మికులను కూడా గుర్తుతెలియని వ్యక్తులు సజీవదహనం చేసి చంపారు.

# ఇరాన్‌లో కొనసాగుతున్న ప్రజాందోళన

## 35కు చేరిన మృతుల సంఖ్య

**దుబాయ్:** ఇరాన్‌లో గడచిన వారం రోజులుపైగా జరుగుతున్న ప్రజాందోళనల్లో ఇప్పటివరకూ 35 మంది ప్రదర్శకులు మరణించారు. ప్రభుత్వం ప్రదర్శకులను అణచివేతకు గురిచేస్తోంది. ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకుని ఇలాంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. తాజాగా ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సంఘం కూడా ఈ విషయంలో జోక్యం చేసుకుంది. ప్రజలకు నిరసన తెలియజేసే హక్కు ఉందని, వారికి హక్కులను గౌరవించాలని కోరింది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న మానవహక్కుల కార్యకర్తలు చెప్పిన సమాచారం ప్రకారం ఈ అల్లర్లను నివారించేందుకు ప్రభుత్వం 1200 మంది ప్రదర్శకులను అరెస్టు చేసి జైళ్ళల్లో నిర్బంధించింది. ఒక ఇరాన్ భద్రతాదళ అధికారితోపాటు నలుగురు పిల్లలు, 29 మంది ప్రదర్శకులు మరణించినవారిలో ఉన్నారు. ఇరాన్ దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలలో ఉన్న 27 ప్రాంతాలలో నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. దీంతో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ దేశీయమంత్రికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. అసలు నిరసన ప్రదర్శనలు జరుగుతున్న ప్రాంతాలలో ఏం జరుగుతోందో తెలుసుకోవాలని కోరారు. ప్రధానంగా ఇలామ్ రాష్ట్రంలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో ఖుర్దిష్‌లు, లుర్ జాతి ప్రజలు ఉన్నారు. వారంతా తీవ్రమైన ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారు ధరల పెరుగుదలను భరించలేకపోతున్నారు.

## అవార్డు ప్రదానోత్సవానికి రండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ రావి నారాయణ రెడ్డి అవార్డు ప్రదానోత్సవానికి వస్తానని చెప్పినట్లు చాడ వెంకట రెడ్డి తెలిపారు.

## పరిశీలించండి

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులను ఎండిగా నియమిస్తారని, దాదాపు వారికి పోలీసు, లాఠీ దర్పం ఉంటుందన్నారు. ఆర్‌టిసి సంస్థలో యూనియన్ల ఏర్పాటు అంశాన్ని ఇదివరకే తాను సిఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన యూనియన్లు ఉండాల్సిందేనని చెప్పారని కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆర్‌టిసిలో యూనియన్ లేకపోవడం మాత్రం దుర్మార్గమన్నారు.

## ప్రజారోగ్యం కోసమే హిల్ట్

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులిస్తే వారు వాటిని భవనాలు నిర్మించుకుని ఆర్థికంగా మరింత బలపడి పరిశ్రమలను ఏర్పాటు చేయకపోతే రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని, అందుకే పరిశ్రమ స్థలాల్లో ప్రజల కోసం లాంగ్ స్పేస్ ఏర్పాటు చేయాలన్నారు.

**హైదరాబాద్ మరో ఢిల్లీలా మారకూడదనే హిల్ట్ పాలసీ : యెన్నం శ్రీనివాస రెడ్డి**

కాలుష్యంలో హైదరాబాద్ నగరం మరో ఢిల్లీలా మారకుడదనే ప్రభుత్వం పరిశ్రమల తరలింపు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎందుకంటే వాయు కాలుష్యంలో ఢిల్లీ , కొల్‌కత్తా తర్వాత స్థానం హైదరాబాదే ఉందన్నారు. అందుకు భూములు, రెవెన్యూ పరంగా చూడకుండ భవిష్యత్ తరాలను కోసం ఆలోచించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి న తర్వాత ఈ ప్రాంతం దశ దీశను మార్చే అవకాశం బిఆర్‌ఎస్‌కు వచ్చినా వారు ఏమి చేయలేదన్నారు.ఇప్పుడు ఆ అవకాశం కాంగ్రెస్ వచ్చిందని చేసి చూపుతుందని ఆయన పేర్కొన్నారు.

## జిల్లాల విభజన అశాస్త్రీయం

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నకు మంత్రి పొంగులేటి సమాధానమిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మండలాల ఏర్పాటు మొదలుకుని, జిల్లాల పునర్వ్యవస్థీకరణ వరకు ఇష్టానురీతిలో మొక్కుబడిగా జరిగాయని, తద్వారా ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తమను పొగిడినవారి కోసం ఒక విధంగా, పొగడని వారికోసం మరో విధంగా, తమ అదృష్టసంఖ్యను ఊహించుకుని అశాస్త్రీయంగా జిల్లాల విభజన చేపట్టాలరని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కొత్త మండలాలు, డివిజన్ల ఆవశ్యకతను కూడా గుర్తించామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డితో, మంత్రి వర్గంలో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపడతామన్నారు. దీనికి సంబంధించి ప్రత్యేకంగా నివేదిక తెప్పించి ఇదే శాసనసభలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని హామీనిచ్చారు.

## త్వరలోనే మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

కండక్టర్ల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందన్నారు. శాసన సభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివ రావు అడిగిన ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ తెలంగాణ ఉద్యమంలో ఆర్‌టిసి కార్మికుల పాత్ర మరువలేనిదని, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణంలో ఆర్‌టిసి కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని, దాదాపు ప్రతిరోజు 65 లక్షల మంది ప్రయాణికులను తీసుకుని 35 లక్షల కిలోమీటర్ల తిరుగుతూ 342 బస్ స్టేషన్లు కనెక్టివిటీ చేస్తూ 12 వేల గ్రామాలు కనెక్ట్ చేస్తూ ఆర్‌టిసి బస్సులు నడుస్తున్నాయని వివరించారు.

సన్మానం జాతీయ రోడ్డు భద్రత మాహోత్సవంలో భాగంగా గత 30 సంవత్సరాలుగా ఒక్క ప్రమాదం కూడా చేయని డ్రైవర్లకు సత్కరించుకున్నామని, ఆర్‌టిసి ఉద్యోగి ఎవరైనా చనిపోతే ఇన్సూరెన్స్ విషయంలో యూనియన్ బ్యాంక్‌తో కలిసి ఒక కోటి రూపాయల నష్టపరిహారాన్ని చెల్లిస్తున్నామన్నారు. పది సంవత్సరాల క్రితం ఆర్‌టిసి నుంచి సర్వీస్ రిమూవ్ అయిన వారు ప్రజావాణి దరఖాస్తు చేసుకుంటే త్రీ మెన్ కమిటీని ఏర్పాటు చేసి, వారిని తిరిగి ఉద్యోగంలోనికి తీసుకున్నామని తెలిపారు.

కార్మికులు చనిపోతే కారుణ్య నియామకాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం ఒక్క కొత్త బస్సు కొనుగోలు చేయలేదని, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త బస్సులు కొనుగోలు చేస్తుందని, ఉద్యోగాలు ఇస్తుందన్నారు.

# పేదరికాన్ని మార్చే ఆయుధం...విద్య

## మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పేదరికం అనే సంకెళ్లను తెంచి, సామాన్యుడి తలరాతను మార్చే శక్తి ఉన్న ఏకైక ఆయుధం విద్య మాత్రమేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర్ రాజనర్సింహ అన్నారు. తరగతి గదిలో నేర్పే చదువే రేపటి సమాజాన్ని, దేశ భవిష్యత్తును నిర్మించే అసలైన పునాది అని పేర్కొన్నారు. శాసనమండలిలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో జాతీయ విద్యా విధానంపై సభ్యులు మల్కా కొమురయ్య, శ్రీపాదరెడ్డిలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలు చెప్పారు. గతంలో సరియైన సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో గురుకులాలను ప్రారంభించారని, దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారని మంత్రి రాజనరసింహ తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ పాలసీని తీసుకొచ్చామన్నారు. ఒక్కో స్కూల్‌ను రూ.200 కోట్ల తో, 25 ఎకరాల సువిశాల ప్రాంగణంలో అన్ని సౌకర్యాలతో నిర్మిస్తున్నామన్నారు. గురుకుల విద్యా సంస్థల్లో టైమ్ టేబుల్ మార్చే అంశాన్ని పరిశీలించి విద్యార్థులు, టీచర్ల సౌకర్యం మేరకు అవసరమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. డాక్టర్ కె.కేశవరావు (కెకె) అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. కమిటీ నివేదిక ఇచ్చిన అనంతరం రాష్ట్ర విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఎన్ఇపి అమలుపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

**లగచర్లలో 8 నెలల్లో పరిశ్రమలు పెట్టి తీరుతాం: మంత్రి శ్రీధర్‌బాబు**

ఎన్ని అడ్డంకులు వచ్చిన లగచర్లలో పరిశ్రమలు పెట్టి తీరుతాం అని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శాసనమండలిలో స్పష్టం చేశారు.ఈ మేరకు శాసనమండలిలో మంగళవారం కొత్త పరిశ్రమలుపై ఎంఎల్‌సి వెకంట్ నర్సింగ్‌రావు బల్మూర్‌తో పాటు సభ్యులు శ్రీపాల్‌రెడ్డి, అంజిరెడ్డిలు అడిగిన ప్రశ్నలకు శ్రీధర్‌బాబు సమాదానాలు చెప్పారు. మంత్రి మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం పరిశ్రమలు పెడుతుంటే ప్రతిపక్ష పార్టీలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. లగచర్లను కూడా ఇదే విధంగా అడ్డుకోవడంతో కొంత నిరసనల నేపథ్యంలో ఆలస్యం అయిందన్నారు. రాష్ట్ర ప్రగతిలో అంద రి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇప్పటివరకు వివిధ కంపెనీలతో తాము చేసుకున్న ఎంఒయులలో 60 శాతం కంపెనీలు నెలకొల్పారని మిగతా 40 కంపెనీలు నెలకొల్పేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. గతంలో ఆయా దేశాలకు వెళ్లి సమయంలో రూ.2,71,000 కోట్లు పెట్టుబడి సామర్థ్యంతో 1,33,000 ఉపాధి సామర్థ్యం కలిగిన 73 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 19న దావోస్‌లో జరిగే అంతర్జాతీయ ఆర్థిక సదస్సులో పెట్టుబడులు రాబట్టేందుకు సిఎం నేతృత్వంలో వెళ్తున్నామన్నారు. ప్రైయివేటు ఇంజనీరింగ్ కాలేజీలు విద్యార్థులను దోచుకుంటున్నాయని శాసన మండలిలో ఎంఎల్‌సి విజయశాంతి పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు లేని ఇంజనీరింగ్ కాలేజీల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్రాడ్ కాలేజీల వివరాలు ప్రభుత్వం బయటపెట్టాలన్నారు.

**సిర్పపల్లి డంపింగ్ యార్డ్‌ను విరమించుకోవాలి: ఎంఎల్‌సి డాక్టర్ బల్మూర్ వెంకట్**

హుజూరాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్ పట్టణాన్ని ఆనుకుని ఉ న్న సిర్పపల్లి గ్రామం లో నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డ్ సమస్యపై శాసనమండలిలో మంగళవారం ఎంఎల్‌సి డాక్టర్ బల్మూర్ వెంకట్ మాట్లాడారు. సిర్పపల్లిలో తలపెట్టిన డంపింగ్ యా ర్డు ఏర్పాటును విరమించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**రూ.500 కోట్లతో ఎర్త్ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తాం: మంత్రి దామోదర్ రాజనర్సింహ**

కొత్తగూడెంలో రూ.500 కోట్లతో ఎర్త్ యూనివర్సింటీని అభివృద్ధి పరుస్తామని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. డాక్టర్ మన్మో హన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి చట్టబద్ధత కల్పించే తెలంగాణ యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లును శాసనమండలిలో మంగళవారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రవేశ పెట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనివర్సిటీ వివరాలను మండలికి మంత్రి వివరించారు. 310 ఎకరాల సువిశాల ప్రాంగణంలో యూనివర్సిటీ విస్తరిస్తున్నామన్నారు. చర్చ అనంతరం బిల్లును శాసన మండలి సభ్యులు ఆమోదించారు.

సింగరేణి వెనుకబడిన ప్రాంతం లో తెలంగాణ ఎర్త్ యూనివర్సిటీ నెలకొల్ప డం హర్షణీయమని ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం అన్నారు. యూనివర్సిటీలో మంచి కోర్సు లు పెట్టాలని, తగిన సంఖ్యలో ప్రొఫోసర్లను నియమించాలని, నిధులను కూడా పెంచాలని కోరారు.విద్యను ప్రయివేటికరణ చేస్తున్నారని రానున్న రోజుల్లో ఇలా చేస్తే వాటిలో రిజర్వేషన్లు అమలు కావని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నిరవధిక వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

మార్చవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. కృష్ణా, గోదావరి నదీ జలాల పంపకంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై సుదీర్ఘ చర్చ జరిగింది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. కృష్ణాగోదావరి జలాల విషయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన నీటి కేటాయింపులు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వైఫల్యాలపై అధికార పక్షం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చింది. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు, ఎన్నికల నిర్వహణపై చర్చ సాగింది. సుమారు ఏడాది కాలం తర్వాత మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కె.చంద్రశేఖర్ రావు సభకు హాజరుకావడం ఈ సమావేశాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కెసిఆర్ వద్దకు వెళ్లి పలకరించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రధానంగా ఉపాధి హామీ పథకానికి బదులుగా కేంద్రం తెచ్చిన కొత్త చట్టంపై చర్చలు కొనసాగాయి. జిఎస్‌టి సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా అధికార కాంగ్రెస్, ఎంఐఎం, బిజెపి సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. ధరణి, పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరికంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారు పోటీ చేయకూడదనే నిబంధనను రద్దు చేస్తూ తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లు2026ను ఏకగ్రీవంగా ఆమోదించారు. జిహెచ్‌ఎంసి వార్డులను 150 నుండి 300కు పెంచే బిల్లుతో పాటు, శివారులోని 27 మున్సిపాలిటీలను విలీనం చేసే బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. తెలంగాణ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లుపై తీవ్ర చర్చ అనంతరం ఆమోదం లభించింది. డెలివరీ బాయ్స్, ఓలా, ఉబర్ డ్రైవర్ల కోసం సామాజిక భద్రత కల్పించే గిగ్ వర్కర్ల సంక్షేమ బిల్లుపై చర్చ జరిగింది.

**ఐదు రోజుల్లో 20 గంటలు పనిచేసిన మండలి :** తెలంగాణ శాసనమండలి మంగళవారం సాయంత్రం నిరవధికంగా వాయిదా పడింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన శాసనమండలిలో పలు కీలక అంశాలపై సభ్యులు చర్చించారు. మున్సిపల్ సవరణ బిల్లును ఆమోదించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటల తర్వాత సభను స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 2025 డిసెంబర్ 29న ప్రారంభమైన 25వ శాసనమండలి సమావేశాలు ఐదురోజులు పాటు కొనసాగి మంగళవారంతో ముగిశాయి. ఐదు రోజుల్లో 19 గంటల 52 నిమిషాలు పాటు సమావేశాలు జరిగాయి. సభ్యులు మొత్తం 33 ప్రశ్నలను వేయగా 13 బిల్లులు పాస్ అయ్యాయి. సభలో మొత్తం 34 మంది సభ్యులు మాట్లాడారు.

## సమృద్ధిగా ఎరువుల నిల్వలు

### మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రస్తుతం రాష్ట్రం లో ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ఇప్పటి వరకు 1,67, 884 మెట్రిక్ టన్నుల యూరియా, డిఏపి 51, 458 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2,67,661 మెట్రిక్ టన్నులు, ఎస్.ఎస్.పి 22,367 మెట్రిక్ టన్ను లు, ఇతర ఎరువులు 30,880 మెట్రిక్ టన్నులు నిల్వల్లో ఉన్నాయని స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయం సభ్యులు మదన్ మోహన్ రావు, పాల్వాయి హరీశ్‌బాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి చేసుకున్న యూరియా సరఫరాలో జరిగిన జాప్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్.ఎఫ్.సి.ఎల్) మూతపడటంతో గత ఖరీఫ్ సీజన్‌లో కొంత ఇబ్బంది ఏర్పడిందని వివరించారు. అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, అవసరమైన ఒత్తిడి తీసుకువచ్చి రాష్ట్రానికి మొత్తం 9.79 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. 2024–25 సంవత్సర ఖరీఫ్‌తో పొల్చితే 13 వేల మెట్రిక్ టన్నులు అధికమన్నారు. 201819 నుండి 202324 వరకు యూరియా అమ్మకాల గణాంకాలను పరిశీలిస్తే, రబీ సీజన్‌లో ఏ సంవత్సరంలోనూ డిసెంబర్ 31 నాటికి 3 లక్షల మెట్రిక్ టన్నులకు మించి అమ్మకాలు జరగలేదని,కానీ రబీ సీజన్‌లో మాత్రం డిసెంబర్ 31 నాటికి 3.93 లక్షల మెట్రిక్ టన్నులు, ఈ రోజు వరకు మొత్తం 4.52 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని మంత్రి వివరించారు.

# రాష్ట్రాల హక్కులు హరించే విధంగా జిఎస్‌టి బిల్లు

## సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం ఆవేదన



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జిఎస్‌టి బిల్లు రాష్ట్రాల హక్కులను హరించే విధంగా ఉందని, ఈ బిల్లును సిపిఐ వ్యతిరేకిస్తుందని సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం చెప్పారు. శాసన మండలిలో మంగళవారం రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రవేశపెట్టిన జిఎస్‌టి బిల్లుపై జరిగిన చర్చలో ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం పాల్గొన్నారు. వన్ నేషన్ వన్ ట్యాక్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వ తీసుకువచ్చిన జిఎస్‌టి బిల్లును వ్యతిరేకిస్తున్నామని సత్యం చెప్పారు. ఈ బిల్లు రాష్ట్రం నుంచి మనం చెల్లించిన పన్నులు తిరిగి కేంద్రం నుంచి రాష్ట్రాలకు రాబడి ఉండడం లేదన్నారు. జిఎస్‌టి పేరుతో పన్నులను కేంద్ర తీసుకుపోయి రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకే ఈ బిల్లును తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా కేంద్రం చేనేత వస్త్రాలపై జిఎస్‌టి విధించిందని ఆయన తెలిపారు. విలాసవంతమైన వస్తువులపై నాలుగు స్లాబ్‌ల స్థానంలో రెండు స్లాబులు తెచ్చిందన్నారు. దీంతో అనేక రాష్ట్రాలను కేంద్రం నిర్వీర్యం చేస్తుందన్నారు. చివరకు సభ్యుల చర్చ అనంతరం బిల్లును శాసనమండలి ఆమోదించింది.

## భవిష్యత్తుకు దిశా నిర్దేశం

(మొదటి పేజీ తరువాయి)

సమగ్ర అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్ పాలసీ తీసుకువచ్చిందని తెలిపారు. 1991 నుండి ప్రతి దశాబ్దంలో మన ప్రాంతం యొక్క స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి) రెట్టింపు అవుతూ వస్తూ ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్నామన్నారు. కానీ తనను వెంటాడుతున్న, ఈ సభలోని ప్రతి సభ్యుడిని వెంటాడాల్సిన ప్రశ్న ఏమిటంటే తర్వాత ఏమి జరుగుతుందోనని అన్నారు. మనం ఏమీ చేయకపోయినా ఇలాగే 'యథావిధిగా' కొనసాగితే— 2047 నాటికి మనం సహజంగానే 1.2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ఆర్థికవేత్తలు అంచనా అన్నారు. ఇది గౌరవప్రదంగానే అనిపిస్తున్నప్పటికీ ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడానికి సరిపోదన్నారు. ఆ 1.2 ట్రిలియన్ డాలర్ల సహజ వృద్ధికి, మనం ఆశించే 3 ట్రిలియన్ డాలర్ల గమ్యానికి మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికే తెలంగాణ రైజింగ్ 2047'(విజన్ డాక్యుమెంట్) రూపొందించుకోవడం జరిగిందన్నారు. మనం నిర్దేశించుకున్న ఒక కఠినమైన లక్ష్యాన్ని చేరుకుకోవాలంటే మా పెట్టుబడి రేటును జిఎస్‌డిపిలో 52% శాతానికి పెంచడం. దీని కోసం మనం మూలధనాన్ని నియంత్రించే రాష్ట్రం నుండి దానిని ఉత్ప్రేరకపరిచే రాష్ట్రంగా మారాలని డిప్యూటీ సిఎం వివరించారు. 2014లో సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో మనం రాజకీయ తెలంగాణ కలను సాకారం చేసుకున్నామని, 2024 నుంచి సంపన్న తెలంగాణ లక్ష్యంగా ముందుకు సాగుదాం అన్నారు.

## జాతీయ ప్రయోజనాలకు ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

ముప్పు కలిగిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం' అనే నినాదంతో హైదరాబాద్ కెనరా బ్యాంకు ఉద్యోగి జి.ఉమామహేష్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్త 'జనజాగృతి సైకిల్ యాత్ర'ను హైదరాబాలోని కోఠి సెంట్రల్ బ్యాంకు వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య (ఎపిటిబిఈఎఫ్) అధ్యక్షులు టి.రవీంద్రనాథ్ ఎఐబిఈఎ జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ దేశంలో చాలా ప్రైవేట్ బ్యాంకుల్లో నిధుల దుర్వినియోగం జరిగి, కుప్పకూలిన సంఘటనలు అనేకం జరిగి, ప్రజల సొమ్ము లూటీ అయిందని, కేవలం ప్రభుత్వరంగ బ్యాంకుల్లో కష్టపడి సంపాదించిన ప్రజల పొదుపు భద్రంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణ ప్రతిపాదనను వెంటనే విరమించుకుని ప్రభుత్వరంగ బ్యాంకుల బలోపేతం చేసి ఉద్యోగ భద్రతకు, ప్రజల నిధులకు ముప్పు వటిల్లకుండా చూసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడుకునేందుకు ప్రజలను భాగస్వామ్యం చేసి భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమిస్తామని అయన హెచ్చరించారు. రవీంద్రనాథ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ప్రయోజనాలను చేకూర్చే ప్రభుత్వరంగ బ్యాంకులను బలోపేతం చేయడానికి బదులుగా వాటిని ప్రైవేటీకరించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించాలనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఉద్దేశం దీర్ఘకాలంలో ప్రజా సంపద నష్టానికే దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేసారు. కార్యక్రమంలో ఎపిటిబిఈఎఫ్ సంయుక్త ప్రధాన కార్యదర్శి పి.వి.కృష్ణరావు, ఉప ప్రధాన కార్యదర్శులు సమద్ ఖాన్, పి.ఉదయ్ భాస్కర్, మధుసూదన్, అజయ్, సంయుక్త కార్యదర్శి నల్లపు రెడ్డి, ఎఐబిఓఎ సంయుక్త కార్యదర్శి బిఎన్ఆర్.నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నాటికి పెండింగ్‌లో ఉన్న
# వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పోస్టుల భర్తీ

భట్టి విక్రమార్క




ప్రజాపక్షం/హైదరాబాద్ : సింగరేణి పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రుల్లో పెండింగ్‌లో ఉన్న వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులను మార్చి నాటికి పూర్తిగా భర్తీ చేస్తామని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. కార్మికుల భద్రతకు భరోసా కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం లేదా సింగరేణి సంస్థపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా కేవలం బ్యాంకుల ద్వారానే కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని వెల్లడించారు. శాసనసభలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ సభ్యులు రాజ్‌ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు భట్టి విక్రమార్క సమాధానమిస్తూ సింగరేణి మనుగడ, కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ముగిసిన పది రోజుల్లోగా సింగరేణి పరిధిలోని మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలతో పాటు సంస్థ సిఎండి, డైరెక్టర్లతో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. సింగరేణి పరిధిలోని ఖాళీ స్థలాల్లో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఇండ్ల నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించే అంశాన్ని బోర్డులో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పబ్లిక్ సెక్టార్ సింగరేణి సంస్థను వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఈ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులు అందరిపై ఉందని చెప్పారు.

ప్రస్తుతం 11 మంది కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారని, 32 మంది డాక్టర్ల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలోనే ఆ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. 176 పారామెడికల్ సిబ్బంది అంతర్గత నియామకం ప్రక్రియ కొనసాగుతున్నదన్నారు. రామగుండంలో క్యాత్ లాబ్ నిర్మాణాన్ని పిపిపి మోడల్‌లో చేపడుతున్నామని కాంట్రాక్ట్ అవార్డు కూడా పూర్తయిందని, 75 రోజుల్లో ప్రారంభిస్తామన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు సింగరేణి ఆసుపత్రుల్లో మందుల సౌకర్యం కల్పిస్తున్నామని, సిపిఆర్ఎంఎస్ పథకం అందుబాటులో ఉన్నదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు 8లక్షల వరకు మందులను తీసుకునే అవకాశం కూడా కల్పించామని, టెర్మినల్ బెనిఫిట్స్ కూడా అందిస్తున్నామని వివరించారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ సవాళ్ల మధ్య సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క అసెంబ్లీ వేదికగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన విధానాల వల్ల రాష్ట్రంలోని బొగ్గు గనులను నేరుగా సింగరేణికి కేటాయించకుండా వేలం నిర్వహిస్తున్నారని, దీనివల్ల ప్రైవేట్ ఏజెన్సీలు రంగ ప్రవేశం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్లో సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గు ధర కంటే ప్రైవేట్ సంస్థలు తక్కువ ధరకే బొగ్గును సరఫరా చేస్తున్నాయని, వినియోగదారులు సహజంగానే తక్కువ ధర ఎక్కడ ఉంటే అక్కడ కొనుగోలు చేస్తారని భట్టి వివరించారు. ఈ పరిస్థితి సింగరేణి బొగ్గు అమ్మకాలపై ప్రభావం చూపుతున్నదన్నారు.


### ✻ మీడియా పాయింట్

## సభకు రాని బిఆర్‌ఎస్‌నేతలు సభా హక్కుల గురించి ఎలా మాట్లాడుతారు?



ప్రజాపక్షం/హైదరాబాద్ : సభకు రాని బిఆర్‌ఎస్ నేతలు సభా హక్కుల గురించి ఎలా మాట్లాడతారని కాంగ్రెస్ ఎంఎల్‌ఎ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంగళవారం ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలపై తమ తప్పులు కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసే అవకాశం లేకపోవడంతోనే బిఆర్‌ఎస్ నేతలు సభ నుంచి వెళ్లిపోయారని, ఇప్పుడు ఎక్కడో దాక్కొని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలను పరిష్కారం చేసే తపన బిఆర్‌ఎస్ పార్టీ నేతల్లో కనబడడం లేదని ఆరోపించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి అమరవీరుల స్మారక జ్యోతి నిర్మాణం వరకు అంతటా అవినీతి జరిగిందని, వారి కుటుంబ సభ్యురాలు ఎంఎల్‌సి కవిత బిఆర్‌ఎస్ పార్టీపై చేసిన అవినీతి ఆరోపణలకు సమాధానం ఇవ్వలేక పోతున్నారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి వల్ల కృష్ణా జలాల దోపిడి కాకుండా ఆగిపోయిందని ఆది శ్రీనివాస్ తెలిపారు.

## ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే నిరాహార దీక్ష



ప్రజాపక్షం/హైదరాబాద్ : మార్చి 1వ తేదీ లోపు ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే మార్చి 02 వ తేదీ నుండి తాను నిరాహార దీక్షలో కూర్చుంటానని బిజెపి ఎంఎల్‌ఎ కాటిపల్లి వెంకటరమణరెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తుల సహకారం లేకుండా ఏ ప్రభుత్వం ముందుకు సాగదని, ఉద్యోగస్తులు పెన్ డౌన్ చేసే పరిస్థితి వస్తే పరిపాలనా వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటవ తేదీన జీతాలు ఇవ్వడం తప్ప ఏమీ ఇవ్వడంలేదని ఆరోపించారు. టిఎ, డిఎ మాట లేదని, పిఆర్‌సి ఊసే లేదని, ఉద్యోగులు చనిపోతే కనీసం అంత్యక్రియలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. ఉద్యోగస్తులకు చెల్లించాల్సిన బిల్లులు ఇప్పటికీ సుమారు రూ.14 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చెల్లించే వరకు తాను శాసనసభకు రానని, నిరాహార దీక్షతో కూడా ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్షలో కూర్చుంటానని వెంకటరమణ స్పష్టం చేశారు.

## రాజ్యాంగేతర శక్తిగా పనిచేస్తున్న విడిసిని రద్దు చేయాలి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఉత్తర తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రాజ్యాంగేతర శక్తిగా మారి దౌర్జన్యాలు చేస్తున్న గ్రామ అభివృద్ధి కమిటీల (విడిసి)ని వెంటనే రద్దు చేయాలని, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని సిపిఐ ఎంఎల్‌సి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై మంగళవారం శాసనమండలిలో నెల్లికంటి సత్యం ప్రత్యేక ప్రస్తావన చేశారు. ఆర్మూర్ కేంద్రంగా పనిచేస్తున్న విడిసి అరాచకాలు, దౌర్జన్యాలు, అక్రమాలు నిత్యం పెరుగుతున్నాయన్నారు. ఈ విషయాన్ని సంబంధిత కలెక్టర్, ఎస్‌పిల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేకుండా పోయిందన్నారు. నిజామాబాద్‌లో ఎవరు వ్యాపారం చేయాలన్నా విడిసిలకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలు కట్టాల్సిందేనని, కట్టనట్లయితే వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారన్నారు. విడిసి అక్రమాలపై పోరాడుతున్న బట్టు శ్రీధర్‌పై విడిసి నేతలు దాడి చేయడమే కాకుండా అతనిపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విడిసి ప్రభుత్వానికి సమాంతరంగా పనిచేస్తూ బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలను వేదిస్తున్నదన్నారు. తాడిచెట్టు ఎక్కే గౌడ కులస్తులను సైతం వేధిస్తున్నారన్నారని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇప్పటికైనా విడిసి దుర్మాగాలను ఆపకపోతే ఆ ప్రాంతంలో సామాన్యులు బతకడం కష్టమన్నారు. ప్రభుత్వం ఈ విషయంపై సీరియస్‌గా ఆలోచించి వారిని కట్టడి చేయాలన్నారు. విడిసిని రద్దు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు రాష్ట్ర మంత్రి మహ్మద్ అజారుద్దీన్ స్పందిస్తూ విడిసి దౌర్జన్యాలపై సంబంధిత అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవి వాహనాల కొనుగోలు


మంత్రి పొన్నం



ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ వాహనాలు, పాఠశాల బస్సులు, ఫార్మా, ఐటి సంస్థల అవసరాల ఆధారంగా 25 నుంచి 50 శాతం వరకు ఈవి వాహనాలను కొనుగోలు చేసే విధానాన్ని తీసుకురాబోతున్నామని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కొనుగోలు చేసే వాహనాలను కూడా ఇవి వాహనాలనే కొనుగోలు చేయాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను ఆయన విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌కు పిఎంఇ ఈ డ్రైవ్ కింద 2800 బస్సులు దశల వారీగా వస్తున్నాయని, వరంగల్ మున్సిపాలిటీ 100, నిజామాబాద్ మున్సిపాలిటీలో 50 ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయని వివరించారు. కాంగ్రెస్ సభ్యులు బీర్ల ఐలయ్య, నాగరాజు, భూపతిరెడ్డి, బిజెపి సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాల్వాయి హరీశ్ బాబు అడిగిన ప్రశ్నకు మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానమిస్తూ రాష్ట్రంలో ఇవి వాహనాలు గణనీయంగా పెరిగాయని, 0.3 శాతం నుండి ఇప్పుడు 2 శాతానికి గణనీయంగా పెరిగిందన్నారు. ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చూస్తే అక్కడ గాలిలో డేంజరస్ బ్యాక్టరీ ఉన్నట్టు తెలుస్తుందని, అక్కడ రాష్ట్రపతి, ప్రధాని, పార్లమెంట్ వ్యవస్థ ఉన్నప్పటికీ కాలుష్యం నుండి కాపాడుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకే ఇవి పాలసీ ద్వారా ఈవి వాహనాలు, సిఎన్‌జి, ఎల్‌పిజి వాహనాల వినియోగం పెంచుతున్నామన్నారు. 15 సంవత్సరాల పైబడిన వాహనాలు స్క్రాప్ పాలసీ తీసుకొచ్చామని, గతంలో స్క్రాప్ పాలసీ లేదని గుర్తు చేశారు. గ్రీన్ ట్యాక్స్‌ను రూ. 30 వేలకు పెంచారన్నారు. ఆర్‌టిసిలో డీజిల్ బస్సుల స్థానంలో రెట్రోఫిట్ చేసి ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామన్నారు. ఆటోలు కూడా డీజిల్ వాహనాలు కనిపించకుండా రెట్రోఫిట్ కి అవకాశం ఇచ్చామని, గేటెడ్ కమ్యూనిటీ లో చార్జింగ్ స్టేషన్‌లు, ప్రైవేట్ ఇనిస్టిట్యూట్‌లో చార్జింగ్ స్టేషన్లు, రెడ్కో ద్వారా చార్జింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రాబోయే తరానికి కాలుష్యరహిత తెలంగాణ అందించాలన్నారు.

### యూనియన్ నాయకులతో సమావేశమై
## సింగరేణి సమస్యలను పరిష్కరించాలి

కూనంనేని సాంబశివరావు



ప్రజాపక్షం/హైదరాబాద్ : సింగరేణి సంస్థ ప్రాంతానికి సంబంధించిన ఎంఎల్‌ఎలు, అధికారులు, యూనియన్ నాయకులతో సమావేశమై సమస్యలను పరిష్కరించాలని సిపిఐ శాసనసభా పక్షనేత కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి ప్రాంతంలో కోల్‌ను కార్మికులు తీయకుండా కాంట్రాక్ట్ వారే తీసే పరిస్థితి రావడం సంస్థ మనుగడకే అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లి ఉత్పత్తి చేస్తారన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్న కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇస్తారని, మెడికల్ ఇన్‌వాలిడేషన్స్ నిర్వహించకపోవడంతో కార్మికుల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోందన్నారు. ఇటీవల రిటైర్డ్ అయిన కార్మికులకు అత్యంత తక్కువగా రూ.200ల నుంచి రూ.500 ల వరకు పెన్షన్ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా లక్ష రూపాయల లోపే బెనిఫిట్స్ పొందిన రిటైర్డ్ అయిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇచ్చే పెన్షన్, రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. మైన్స్ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలాలకు ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం లేదని, ఖాళీగా ఉన్న స్థలాలను కార్మికులకు ఇచ్చే అవకాశాలను కూడా ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. సింగరేణి సంస్థ కోసం కష్టపడి క్వార్టర్స్‌లో ఉంటున్న రిటైర్డ్ అయిన వారిని తొలగించకుండా వారికి ప్రత్యామ్నాయాన్ని చూపాలని, రిటైర్డ్ కాగానే వారిని తొలగించడకుండా వారి సంక్షేమాన్ని కూడా చూడాలని కూనంనేని సూచించారు.


ఎగరాలి ఎగరాలి మన ఎర్రజెండా – ఎదురుబెదురూ లేక..

చలో ఖమ్మం

2026 జనవరి 18
సిపిఐ శతవార్షికోత్సవ సభకు

వేలాదిగా తరలి రండి!

## విప్లవ పోరాటాల గుమ్మం ఖమ్మం



ప్రజాపక్షం/ఖమ్మం : జనవరి 18న జరగనున్న ఒక మహోజ్వల ఘట్టానికి ఖమ్మం వేదిక కానుంది. వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో సిపిఐ సాధించిన విజయాలు, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ నేటి తరాన్ని కార్యోన్ముఖులను చేసే ప్రక్రియలో భాగంగా జనవరి 18న సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభలను ఖమ్మంలో నిర్వహించనున్నారు. వందేళ్ల ప్రస్థానంలో రైతులు, గ్రామీణ పేదలు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు , విద్యార్థుల ప్రయోజనాల సంరక్షణకు హక్కుల కోసం నిర్విరామంగా పోరాడిన సిపిఐకి ప్రజల పక్షం తప్ప మరో ధ్యాస లేదు. ఈ పోరాట క్రమంలో ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీ అనేక ఉద్యమాలకు పురుడుపోసింది. అందుకే ఖమ్మంను విప్లవాల గుమ్మం అంటారు. ఎందరో యోధుల త్యాగాలతో ఈ నేల పునీతమైంది. స్వాతంత్ర్యానికి ముందే ఇక్కడ కమ్యూనిస్టు ఆలోచనలు కలిగిన అనేక మంది అభ్యుదయవాదులు కలిసి పనిచేశారు. 1953 అక్టోబర్ 19న వరంగల్ జిల్లా నుంచి విడివడిన తర్వాత ఖమ్మం జిల్లా విభిన్న సంస్కృతులకు సమ్మేళనంగా ఉండేది. ఇక్కడ అటవీ ప్రాంతంతో పాటు గిరిజన జనాభా కూడా ఎక్కువే. అదే సమయంలో కొందరు ఖమ్మం జిల్లాను ఆంధ్రా, తెలంగాణల వారధి అంటుంటారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఖమ్మం ప్రాంతం ముందు వరుసలో నిలిచింది. వీరమాచినేని ప్రసాద్, నల్లమల గిరిప్రసాద్, యరమనేని వెంకటనర్సయ్య, పారుపల్లి పుల్లయ్య, చుండూరి నర్సింహారావు, కొణిదెన సీతారామయ్య తదితరులు పాల్వంచ జోనల్ కమిటీ సభ్యులుగా పనిచేశారు. సాయుధ దళాలతో యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా పోరాడారు. అటవీ ప్రాంతాల నుండి సాయుధ దళాలను వేరు చేసేందుకు అడవుల నుండి గిరిజనులను తరిమివేయాలని భావించినప్పుడు కమ్యూనిస్టు పార్టీ అందుకు వ్యతిరేకంగా పోరాడింది. భద్రాచలం అటవీ ప్రాంతంలో విస్తారంగా లభ్యమయ్యే తునికాకు సేకరించే గిరిజనుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాటం చేసి శ్రమకు తగిన కూలీ లభించేటట్లు చేసింది. అంతేకాకుండా ఆ రోజుల్లో అడవిలోకి పశువులు, జీవాలు మేతకు వెళితే పుల్లరి కట్టాల్సి వచ్చేది. ఇందుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పోరాడి పుల్లరి పన్నును రద్దు చేయించింది. పేద గిరిజనులకు 2ఎ కింద ఉన్న భూములకు పట్టాలు ఉండేవి కావు. సిపిఐ పోరాట ఫలితంగానే ప్రభుత్వం 2ఎను రద్దు చేసి గిరిజనులకు హక్కులు కల్పించింది. అయితే 1964 చీలిక తర్వాత ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నామమాత్రంగా మిగిలింది. కా॥ గిరిప్రసాద్, మనుబోతుల కొమరయ్య, టిబి విఠల్‌రావు, రావెళ్ల జానకిరామయ్య, చుండూరి నర్సింహారావు, సర్వదేవభట్ల రామనాథం తదితరులు 1964 ఏప్రిల్ 16, 17 తేదీలలో కొక్కిరేణిలో జరిగిన సమావేశంలో పుచ్చలపల్లి సుందరయ్య రిపోర్టును వ్యతిరేకించి కమ్యూనిస్టు పార్టీలో కొనసాగాలని నిర్ణయించారు. 1972 మేడే ఉత్సవాల సందర్భంగా కా॥ రజబ్‌అలీ సహ ఖమ్మం తాలూకాలో వెయ్యి మంది సిపిఐ(ఎం) సభ్యులు సిపిఐలో చేరారు. 1967 నుండి 1983 వరకు సిపిఐ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన పువ్వాడ నాగేశ్వరరావు, నల్లమల గిరిప్రసాద్ సహకారంతో ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టు పార్టీకి బలమైన పునాదులు వేశారు. 1981లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పువ్వాడ నాగేశ్వరరావు శాసన మండలికి ఎన్నికై కమ్యూనిస్టు పార్టీకి ఒక ఊపును తీసుకు వచ్చారు. అదే సమయంలో కమ్యూనిస్టుల ఐక్యతతో 11 సమితుల్లో విజయం సాధించి వామపక్ష ఉద్యమానికి బలమైన పునాదులు వేశారు. 1975, 1976లో జరిగిన భూ పోరాట ఫలితంగా వేలాది మంది పేదలకు సొంత భూమి దక్కింది. 1976 అత్యవసర పరిస్థితుల్లోనూ వందలాది మందిని జైళ్లలో నిర్బంధించిన భూ పోరాటం ఆగలేదు. ఖమ్మం జిల్లాలో 12 కేంద్రాల్లో జరిగిన భూ పోరాటం కారణంగా 10వేల ఎకరాలు పేదల సొంతమయ్యాయి. 1303 మందిని అరెస్టు చేసి జైళ్లకు తరలించారంటే ఆనాటి ఉద్యమతీరు అవగతమవుతుంది. 1978లో సిపిఐ ఆధ్వర్యంలో జరిగిన సత్యగ్రహం సందర్భంగా 5582 మందిని అరెస్టు చేశారు. ఆనాడు కలెక్టరేట్ వద్ద ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న వారిపై భాష్పవాయువు ప్రయోగించి కాల్పులు జరిపారు. 123 మందిపై అతి కఠినమైన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసి జైళ్లకు పంపించారు. 1979 ఫిబ్రవరి 27 నుంచి మార్చి ఐదు వరకు జరిగిన భూ పోరాటం ఆనాడు రాష్ట్రానికే దిక్సూచిగా నిలిచింది. బయ్యారం గనుల అక్రమ తవ్వకాలకు వ్యతిరేకంగా సిపిఐ ఇచ్చిన పిలుపు ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలిచింది. వేలాది మందిని సమీకరించి ఖమ్మం జిల్లాకు వచ్చే 18 రహదారులను దిగ్బంధనం చేయడం ద్వారా ప్రజా ఉద్యమాలలో సిపిఐ సరికొత్త పంథాను తీసుకువచ్చింది. ఎడతెగని ఆందోళనలతో లక్షల కోట్ల రూపాయల ఐరన్‌వోర్ ఖనిజాన్ని కాపాడి సిపిఐ తనకంటూ ఒక చరిత్రను లిఖించుకుంది. అటువంటి పోరాట పురిటిగడ్డపై జనవరి 18న ఈ చారిత్రక సభ జరగనుంది.

## ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

మంత్రి శ్రీధర్‌బాబుకి ఆర్‌టిసి జెఎసి విజ్ఞప్తి



ప్రజాపక్షం/హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ఆర్‌టిసి కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని, వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం. థామస్ రెడ్డి, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, బి.యాదగిరి, ఎన్.కమలాకర్ గౌడ్ (టిఎంయు), ఎండి అక్తర్ పాషా, కె.రాంరెడ్డి(ఇయు), ఎం.ఎ.మజీద్, వల్లూరి బాబు(ఎన్ఎంయు), బి.శ్రీనివాస్ గౌడ్ (బిడబ్ల్యుయు), తదితరులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటి చైర్మన్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని వారి నివాసంలో కలిసి ఎన్నికల హామీలపై వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత ఆర్‌టిసి జెఎసితో అన్ని విషయాలు చర్చిస్తానని వెల్లడించినట్లు తెలిపారు. అలాగే అసెంబ్లీలో ఆర్‌టిసి కార్మికుల ప్రశ్నించే గొంతుకగా ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ప్రశ్నల వర్షం కురిపించిన ఎర్ర సూర్యుడు సిపిఐ ఎంఎల్‌ఎ కూనంనేనేని సాంబశివరావుకి జెఎసి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సిఎం పెషీలో లేఖ ఇచ్చినట్లు జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న తెలిపారు.

# కమ్యూనిస్టు పార్టీకి గ్రామీణ ప్రజలే బలం

గిరిజనులకు పోడు పట్టాల కోసం కొట్లాడింది, కొట్లాడేది సిపిఐనే

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా




ప్రజాపక్షం/ములకలపల్లి : ప్రజా హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న పార్టీ ఒక్క సిపిఐ మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అన్నారు. మంగళవారం సిపిఐ ప్రచార జాతలో భాగంగా మండల పరిధిలోని మాదారం నుండి ములకలపల్లి ప్రధాన సెంటర్ వరకు సిపిఐ పార్టీ కార్యకర్తలు సుమారు 100 బైకులతో భారీ ర్యాలీతో ప్రచార జాతా ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ఎప్పటికీ ప్రజలతోనే మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఎన్నో పార్టీలు పుట్టాయని అలాగే కాలగర్భంలో కలిసిపోయాయని కానీ ప్రజాదరణతో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు. ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగాన నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే, కార్మిక, విద్యార్థి, రైతు, మహిళా వ్యవసాయ కార్మిక యువజన, అనేక ప్రజా సంఘాల నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న లక్ష్మీ, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క అజిత్, ములకలపల్లి సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్, ములకలపల్లి సిపిఐ ఉపసర్పంచ్ పువ్వాల లలితారావు, మూక మామిడి ఉపసర్పంచ్ కుర్సం సీతమ్మ, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి, మాజీ ఎంపిటిసి కొర్రి భద్రం, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బర్, వార్డు మెంబర్లు వాంకుడోత్ వీరు, గద్దం లలిత, వెంకటమ్మ, నల్లి వీరమ్మ, మంగిని దేవుసింగ్, మిరియాల వెంకన్న, రాచూరి రవీంద్ర, సిపిఐ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

**శ్రీ కోటమైసమ్మ అమ్మవారి దేవస్థానము**
ఇండ్లకోటయ్యగూడెం, నిడమనూరు మండలము, నల్లగొండ జిల్లా.

లేఖ నెం. 01/ఎస్.కె.ఎమ్.టి /2026, టెండర్ - కం - బహిరంగ వేలముల ప్రకటన తేది: 06-01-2026

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ! సదరు దేవస్థానమునకు సంబంధించిన బహిరంగ వేలము ది: 13-01-2026, మంగళవారము, రోజున ఉదయం 10-00 గం.లకు దేవాలయ ప్రాంగణం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో నిర్వహించబడును.

| క్ర.సం. | వేలము వివరము | డిపాజిట్ డి.డి | కాలపరిమితి |
|---|---|---|---|
| 1 | పూజా సామాగ్రి అమ్ముకొను హక్కు | 1,00,000/- | 20-01-2026 నుండి 19-01-2027 వరకు |
| 2 | కొబ్బరిచిప్పలు ప్రోగుచేసుకొను హక్కు | 1,00,000/- | -దూ- |
| 3 | పూలు అమ్ముకొను హక్కు | 20,000/- | -దూ- |
| 4 | లడ్డూ, పులిహోర ప్రసాదములు అమ్ముకొను హక్కు | 1,00,000/- | -దూ- |

కావున పైన తెలిపిన టెండర్ - కం - బహిరంగ వేలం నిర్వహించుటకు ఒక గంట ముందు ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరని కోరనైనది. ఇతర వివరములకు మొబైల్ నెంబర్ 9703662667 సంప్రదించగలరు.

ఇట్లు,
చెవిటి ఆంజనేయులు, ఫౌండర్ ట్రస్టీ
సిరికొండ నవీన్, కార్యనిర్వహణాధికారి

DIPR R.O. No. : 13158-PP/CL/ADVT/1/2025-26, Date: 06-01-2026

**మూడుచింతల్‌పల్లి మునిసిపాలిటీ కార్యాలయం**
మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

Lr.No. E1 /MCPALLY/NGP cc roads/ 615/2025-26
E1/MCPALLY/NGP/drains/615/03/2025-26
E1/MCPALLY/NGP/parks/615/04/2025-26
E1/MCPALLY/NGP/lakes/615/05/2025-26
E1/MCPALLY/NGP/culverts/615/06/2025-26

ఈ క్రింది పనులకు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానించబడ్డాయి.

| క్ర.సం. | పని పేరు | అంచనా వ్యయం (రూ.లక్షల్లో) |
|---|---|---|
| 1 | మూడు చింతల్‌పల్లి మునిసిపాలిటీలో ప్రధాన అంతర్గత రోడ్ల నిర్మాణం | 4.40 |
| 2 | మూడు చింతల్‌పల్లి మునిసిపాలిటీలో మేజర్ మరియు అంతర్గత కాలువల నిర్మాణం | 3.00 |
| 3 | మూడు చింతల్‌పల్లి మునిసిపాలిటీలో పార్కుల అభివృద్ధి | 1.00 |
| 4 | మూడు చింతల్‌పల్లి మునిసిపాలిటీలో చెరువుల్లో కాలుష్యాన్ని నివారణ | 0.50 |
| 5 | మూడు చింతల్‌పల్లి మునిసిపాలిటీలో కల్వర్టుల నిర్మాణం | 0.50 |

రూ.09.40కోట్ల విలువైన (05) టెండర్లను తేదీ: 08.01.2026 నుండి 17.01.2026 మధ్యాహ్నం 03:30 వరకు మూడుచింతల్‌పల్లి మునిసిపాలిటీ కమిషనర్ టెండర్లను స్వీకరిసారు. టెండర్లను మధ్యాహ్నం 03:31గంటలకు టెండరర్ల సమక్షంలో లేదా వారి ప్రతినిధుల సమక్షంలో మూడుచింతల్‌పల్లి మునిసిపాలిటీ కమిషనర్ లేదా మూడు చింతల్‌పల్లి డిప్యూటీ కమిషనర్ తెరుస్తారు.

పిలువబడే టెండర్ల షెడ్యూల్ కింద ఇవ్వబడింది
1. టెండర్ పత్రాల డౌన్‌లోడ్ తేదీ : 08-01-2026
2. ఇ-ప్రొక్యూర్‌మెంట్‌పై టెండర్లు సమర్పణ : 19-01-2026 మధ్యాహ్నం 03 : 30గంటలకు
3. టెండర్ల ఓపెనింగ్ : 19-01-2026 మధ్యాహ్నం 03: 31 గంటలకు

మరిన్ని వివరాల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫారమ్‌ను అంటే https : //tender. telangan.gov.in ను సందర్శించండి లేదా మూడు చింతల్‌పల్లి మునిసిపాలిటీ కార్యాలయం ఫోన్ నెంబర్లు 7287849496/ 9121136758లో సంప్రదించండి.

సం/- మున్సిపల్ కమిషనర్
మూడుచింతల్‌పల్లి మునిసిపాలిటీ.

DIPR R.O. No. : 13145-PP/CL/ADVT/1/2025-26, Date: 06-01-2026

## ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన పారిశ్రామిక భూమి బదిలీ విధానంపైన ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరహితమని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. లీజు హక్కులతో ఉన్న భూములకు భూమి బదిలీ విధానం వర్తించబోదని, పూర్తి స్థాయిలో యాజమాన్యా హక్కులు కలిగిన భూములకు మాత్రమే వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో 'పారిశ్రామిక భూమి బదిలీ విధానం'పైన మంగళవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామిక భూమి బదిలీ విధానం, కాలుష్యాన్ని వేద జల్లుతున్న పరిశ్రమలను ఔటర్ రింగ్ రోడ్ వెలుపలికి తరలించాలా? వద్దా? అనే అంశంపైన బిఆర్ఎస్, బిజెపిలు తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఐదు లక్షల కోట్ల విలువైన తొమ్మిది వేల ఏకరాల భూములను దారి మళ్లీస్తున్నారని, ప్రతిపక్షాల విమర్శల పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. హైదరాబాద్ మహా నగరాన్ని నివాస యోగ్యంగా రూపొందించేందుకు మాత్రమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దశాబ్దాలుగా పాతుకపోయిన పరిశ్రమలతో ప్రజలకు నివాసయోగ్యత లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి దుర్భర పరిస్థితిని సరిదిద్దేందుకే ప్రభుత్వం ఈ విధానాన్ని అమలులోకి తెచ్చిందన్నారు.

## గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా బకాయిలపై చర్చించాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తాటి చెట్టుమీద నుంచి పడి మరణించిన, గాయపడిన గీత కార్మికులకు సంబందించిన సుమారు రూ. 12 కోట్ల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా బకాయిలను తక్షణమే మంజూరు చేసే అంశంపైన చర్చించాలని సిపిఐ శాసనసభాపక్ష నేత కూనంనేనిసాంబశివరావు శాసనసభలో మంగళవారం వాయిదా ప్రతిపాదన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తిరస్కరించారు.

# సమ్మిళిత అభివృద్ధి జరిగినప్పుడే హిల్ట్ పాలసీ విజయవంతం



సిపిఐ శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివ రావు

**ప్రజాపక్షం/హైదరాబా:** ప్రభుత్వం తీసుకొచ్చిన 'తెలంగాణ రైజింగ్ 2047, హైదరాబాద్ పారిశ్రామిక భూముల వినియోగ మార్పిడి (హిల్ట్)' పాలసీల లక్ష్యం సమ్మిళిత అభివృద్ధి జరిగినప్పుడే విజయవంతమవుతాయని సిపిఐ శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివ రావు అన్నారు. హైదారబాద్ నగరం, మూసీ నది కాలుష్యరహితంగా మారాలని, పేదవారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, పరిశ్రమల్లో పని చేసే కార్మికులు సంతోషంగా ఉండేలా, పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్యం, మహిళలకు మంచి ఆరోగ్య అందించే పాలసీలు ఉండాలని, ఆ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. హిల్ట్ నేపథ్యంలో కాలుష్య పరిశ్రమల తరలింపు అంశంపైన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించారు. 'హైదరాబాద్ పారిశ్రామిక భూ వినియోగం మార్పిడి, తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ'లపైన శాసనసభలో మంగళవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ రెండు పాలసీలను సిపిఐ పూర్తిగా మద్దతునిస్తుందన్నారు. కాలుష్యం అనేది అత్యంత ప్రమాదకరమని, ప్రమాదకరమైన 305 పరిశ్రమలను కాలుష్య నియంత్రణ బోర్డు మూసివేసిందని, 2069 పరిశ్రమల్లో సర్వే నిర్వహించి, 1234 మూసివేయాలని చెప్పినప్పటికీ ఇప్పటికీ ఆ కంపెనీలను మూసివేయలేదని వివరించారు. ఢిల్లీలో కాలుష్యం ప్రమాదకరంగా మారిందని, ఆ కాలుష్యంతోనే సిపిఐ అగ్ర నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి, అతుల్‌కుమార్ అంజన్ ఆరోగ్యం క్షిణించి, చనిపోయారని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిని ఏ విధంగా అమలు చేస్తారనే అంశంపై ఫలితం ఆదారపడి ఉందన్నారు.

హైదరాబాద్‌లో పరిశ్రమలకు సంబంధించి మొత్తం ఎన్ని ఎకరాలు ఉన్నాయి?, ఎవరీని ఇక్కడి నుంచి పంపిస్తున్నారు?, మళ్లీ ఆ పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేందుకు స్థలాన్ని కేటాయిస్తున్నారా లేదా పరిశ్రమలు ఏర్పాటు చేసేకుందుకే ప్రభుత్వం ఏమైనా సహాకారం అందిస్తురా అని ప్రశ్నించారు. ఈ పరిశ్రమలలో పనిచేసే కార్మికుల ఉపాధి , వారి సమస్యల పరిస్థితి ఏమిటన్నారు. కాలుష్య రహిత నగరంగా ఉండాల్సిందేనని, అదే సమయంలో కార్మికుల భవిష్యత్‌పైన కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వానికి లక్ష్యం ఉండాల్సిందేనని, లక్ష్యం లేకపోతే ఆనాటి జవరహర్‌లాల్ నెహ్రూ పంచ వర్ష ప్రణాళికలు లేకపోతే భారత దేశం ఈ పరిస్థితి ఉండేదా? ఈ పంచవర్ష ప్రణాళికలతోనే విద్య సంస్థలు, పరిశ్రమలు, సాగు నీటి ప్రాజెక్టులు వచ్చాయని గుర్తు చేశారు. గత సిఎం ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు 2020 విజన్ పెడితే అందులో కొంత విజయం సాధించారని, కానీ ఆయన కేవలం ఐటి రంగంపైనే దృష్టి సారించారని, తద్వారా బాబు అధికారమే కొల్పోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఏ పరిశ్రమ వచ్చినా మనిషి కోసమేనని, ముందు మనిషి బతకాలి కాదా?, అని అన్నారు. కోట్లాది మంది కార్మికులు కష్టపడితే, సంపద మాత్రం కొద్ది మందికి వెళ్లితే ఇక తెలంగాణ రైజింగ్, షైనింగ్ ఇండియా అయినా సాధ్యం కాదని, తద్వారా ఉపయోగం ఉండబోదన్నారు.

### లేబర్ కోడ్‌లతో కార్మికులకు భద్రత లేదు

ఐటి ఉద్యోగులకు కనీసం ఉద్యోగ భద్రత లేదని, వారికి ఏ చట్టాలు లేవని, నాలుగు లేబర్ కోడ్ వచ్చాయని, తద్వారా కార్మికుల భద్రత లేకుండా పోయిందని కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్మికుల లేకుండ పరిశ్రమలు ఏలా వస్తాయన్నారు. విజన్‌లో పని చేసేవారికి భద్రత ఉండాలన్నారు.షిగాచీ కంపెనీల్లో కేవలం సంపాదనే లక్ష్యంగా పెట్టుకుంది తప్ప కార్మికుల సంక్షేమమే పట్టించుకోలేదన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వమే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వేతనాలు చెల్లించాలని, అలాగే గా దాదాపు కోటి మంది అసంఘటిత కార్మికులను సంక్షేమాన్ని పట్టించుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములను విక్రయించొద్దని, విక్రయిస్తే నిందెల పాలు అవుతారని, వాటిని కాలనీలనిర్మాణానికి ఉపయోగించాలని సూచించారు. ట్రంప్ పేరును మాత్రం తీసేయాలని, ఆయన నామకరణం చేస్తున్నట్టు విజన్‌లో పొందుపర్చి ఉన్నదని కూనంనేని సూచించారు.

## తెలంగాణ రైజింగ్ పాలసీలో అన్ని వర్గాలనూ భాగస్వాములను చేయాలి

ఎంఐఎం శాసనభాసక్ష నేత అక్బరుద్దీన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ రైజింగ్ పాలసీలో అన్ని వర్గాలనూ భాగస్వాములను చేయాలని, తద్వారా అభివృద్ధి సాధ్యమని ఎంఐఎం శాసనభాసక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసి సూచించారు. గత పదేళ్ల కాలంలో విద్య,వైద్య రంగాలను నిర్లక్ష్యం చేశారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఈ రంగాలపైన ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. సిబిఐ, ఈడి, ఐటి విచారణల నుంచి తప్పించుకునేందుకు కొందరు బిజెపిలో చేరారని, ఆ పార్టీలో చేరగానే వారంతా వాషింగ్ అయ్యారని ఆరోపించారు. 'హైదరాబాద్ పారిశ్రామిక భూ వినియోగ మార్పిడి (హెచ్ ఐ ఎల్ టి) విధానం , తెలంగాణ రైజింగ్ 2047 పైన శాసనసభలో మంగళవారం జరిగిన స్వల్పకాలిక చర్చలో అక్బరుద్దీన్ ఒవైసి మాట్లాడుతూ రైజింగ్ పాలసీకి తమ మద్దతు ఉంటుందని, రాష్ట్రాన్ని అభివృద్ధికి తాము కలిసి వస్తామని, రియల్ హైదరాబాద్‌ను(హైదరాబాద్ పాతబస్తీ) విస్మరించొద్దని అన్నారు. గతంలో బంగారు తెలంగాణ అని చెప్పారని, ఆ బంగారు తెలంగాణలో విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. పెద్ద కాంట్రాక్టర్ల నుంచి బిజెపి బాండ్స్‌ను స్వీకరించిందని, ఒక జెమ్స్‌బాండ్ నుంచి కూడా బాండ్స్ వచ్చాయని ఆరోపించారు. విద్యా సంస్థలు, ప్రార్థన మందిరాలు, దేవాలయాల వద్ద ఉన్న వైన్స్ షాపుల లైసెన్సులు రద్దు చేయాలని, అలాగే విద్యా సంస్థల వద్ద పాన్‌షాపులకు అనుమతి ఇవ్వకూడదని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. డగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.

## హిల్ట్ పాలసీ ద్వారా ప్రభుత్వానికి రూ.10,776 కోట్ల ఆదాయం

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి


**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హిల్ట్ పాలసీపై జరిగిన చర్చకు మంత్రి శ్రీధర్ బాబు సమాధానం ఇస్తూ పరిశ్రమలు స్థాపన కోసం టిజిఐఐసి భూములు కేటాయించినప్పుడు పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వచ్చి సెల్ డీట్ ఒప్పందం చేసుకున్నవారికి అప్పుడే ఆ భూములపై సర్వ హక్కులు లభించాయన్నారు. ఆలాంటి భూములు 4740 ఎకరాలు ఉండగా భూ వినియోగం మార్పిడికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. ఈ లెక్కల ప్రకారం ఆ భూములకు సంబంధించి ఎస్ఆర్ మార్కెట్ ధర ప్రకారం సగటుగా గజం 12 వేలు కాగా, ఎకర ధర 5.08 కోట్లు కాగా ఉందన్నారు. హిల్ట్ పాలసీ ప్రకారం 300 చదరపు మీటరుకు రూ.300లు కాగా గజం ధర రూ. 250 అని తెలిపారు. ఇందులో 30 శాతం కింద 2560 ఎకరాలు రానుండగా ఎకరం ధర 1.7 కోట్లు కాగా రూ.4454 కోట్లు ఆదాయం ప్రభుత్వానికి సమాకూరనుందని తెలిపారు. అదేవిధంగతా 2180 ఎకరాలు 50 శాతంకు గాను ఎకరాకు రూ.2.09 కోట్లు చోప్పున రూ.6332 కోట్లు మొత్తం రూ. 10,776 కోట్లు అదాయం ప్రభుత్వానికి సమాకూరనుందని మంత్రి శ్రీధర్ బాబు వెల్లండించారు.

### గత ప్రభుత్వ భూముల కేటాయింపు విచారణ

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏలాంటి విధాన పరమైన పాలసీలు లేకుండా కేటాయించిన భూములపై ప్రభుత్వం విచారణ చేపడుతుందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్ పాలసీలో భాగంగా పరిశ్రమల భూముల్లో లాంగ్ పేస్ కోసం గ్రీన్ పేస్ కూడ కేటాయింపు ఉంటుందని తెలిపారు. పరిశ్రమల తరలింపులో కార్మికులకు ఉద్యోగులకు కార్మిక చట్టాలు అమలు అవుతాయని మంత్రి వెల్లడించారు. ..ఐడిఎల్ బొల్లారం కూడ ఈ పాలసీ కిందికే వస్తుందన్నారు.

## టిఎస్‌టి, ఎంఎస్‌టి దరఖాస్తులకు 20వ తేదీ వరకు గడువు పెంపు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (టిజిఎస్‌ఆర్‌టిసి)లో ట్రాఫిక్ సూపర్వైజర్ ట్రైనీ (టిఎస్‌టి), మెకానికల్ సూపర్వైజర్ ట్రైనీ (ఎంఎస్‌టి) పోస్టుల భర్తీకి సంబంధించిన దరఖాస్తుల గడువు జనవరి 20తో ముగియనుంది. ఈ గడువును ఎట్టి పరిస్థితుల్లో పొడిగించబోమని తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టిఎస్‌ఎల్‌పిఆర్‌బి) స్పష్టం చేసింది. మొత్తం 198 పోస్టుల భర్తీకి డిసెంబర్ 25న నోటిఫికేషన్ జారీ కాగా, డిసెంబర్ 31 నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వీరికి రూ.27,080 నుంచి రూ. 81,400 వరకు పే స్కేల్, ఇతర అలవెన్సులు, వైద్య, సెలవుల సౌకర్యాలు, కుటుంబ సభ్యులతో సహా ప్రయాణ రాయితీలు వర్తిస్తాయి.



మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావును ఆహ్వానించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

## నేచురల్, ఆర్గానిక్ వ్యవసాయం బెస్ట్

- డైరీ,గొర్రెలు,పౌల్ట్రీ, కూరగాయలు సాగు లాభదాయకం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** నేచురల్, ఆర్గానిక్ వ్యవసాయం బెస్ట్ అని, దీని వల్ల ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, భూమి సారవంతంగా మారి రైతుకు కూడా మేలు జరుగుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. వ్యవసాయంతో పాటు డైరీ, గొర్రెల పెంపకం, పౌల్ట్రీ పరిశ్రమ, కూరగాయలు సాగు రైతులకు లాభదాయకం అని ఆయన పేర్కొన్నారు. లక్డికాపూల్ లోని ఫ్యాప్సీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం డైరీ, వాల్, టేబుల్ క్యాలెండర్స్, పాకెట్ టెలిఫోన్ డైరీలను వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, టిజిఒ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎలూరి శ్రీనివాస్ రావు, శ్యాం, వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ బొమిరెడ్డి కృపాకర్ రెడ్డిలతో కలిసి చిన్నారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంభించాలని, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులు మారాలన్నారు. వరి సాగులో సేంద్రియ ఎరువులు వాడాలని, కెమికల్ ఎరువులు ఆరోగ్యంతో పాటు భూ సారాన్ని దెబ్బతీస్తాయని వివరించారు. వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక అయితే, ఆ రైతుకు వెన్నెముక వ్యవసాయ శాఖ అధికారులు అని అన్నారు. దేశంలోనే విత్తన భాండాగారం తెలంగాణ రాష్ట్రం అని, ప్రస్తుతం దేశంలో వ్యవసాయం గాడి తప్పిందని, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలని సూచించారు.



## ఐఎస్‌సియుఎఫ్ హైదరాబాద్ అధ్యక్షుడిగా కొండపర్తి శ్రీనివాస్ నియామకం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్, హిమాయత్‌నగర్‌లో మంగళవారం జరిగిన భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఐఎస్‌సియుఎఫ్) హైదరాబాద్ జిల్లా మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. హైదరాబాద్ నగర ఐఎస్‌సియుఎఫ్ గౌరవ అధ్యక్షులుగా ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్‌హాద్రీ, అధ్యక్షులుగా కొండపర్తి శ్రీనివాసు, ఉపాధ్యక్షులుగా ఎఎస్.అర్జున్‌కుమార్, గడ్డం కిరణ్‌కుమార్, ఈదునూరి వెంకటరెడ్డి, సయ్యద్ సలీముద్దీన్, జనరల్ సెక్రటరీగా ఉస్మాన్ హల్ హజారీ, కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐఎస్‌సియుఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కడారు ప్రభాకర్‌రావు మాట్లాడుతూ వెనిజులా అధ్యక్షుడు మదురోపై అమెరికా సైనిక దాడిని ఖండించాలని పేర్కొన్నారు. అమెరికా ప్రపంచ ప్రజాస్వామిక దేశాలపై దుర్మార్గమైన దాడి అనాదిగా కొనసాగిస్తుందని మండిపడ్డారు. చిలీలో అలండిని హత్య చేసి ఆక్రమించుకున్నారని, క్యూబా, వియత్నాం, నికరాగువ్వా, మెక్సికో, కొలంబియా దేశాలపై కూడా ఇలాగే దాడులు కొనసాగించిందన్నారు. ప్రపంచ దేశాల ప్రజలు అమెరికా సామ్రాజ్యవాద విదానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 11న బేగంపేటలోని టూరిజం ప్లాజాలో ఐఎస్‌సియుఎఫ్ రాష్ట్ర మహాసభలు జరపనున్నట్లు వెల్లడించారు. హైకోర్టు న్యాయవాది కొండపర్తి శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో అవ్వ విజయలక్ష్మి తో పాటు న్యాయవాదులు అర్జున్ కుమార్, వెంకటరెడ్డి, సునీల్ తదితరులు ప్రసంగించారు.



## నేటి నుంచి రాజీవ్‌గాంధీ అండర్ –19 లీగ్ క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలు

ప్రారంభించనున్న మంత్రి వాకిటి శ్రీహరి

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్ష దృష్ట్యా, దివంగత రాజీవ్‌గాంధీ జ్ఞాపకార్థం రాజీవ్‌గాంధీ అండర్ –19 – 20 లీగ్ క్రికెట్ చాంపియన్‌షిప్ పోటీలు ఈ నెల 7 నుంచి 10 వరకు నిర్వహించనున్నట్టు క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్, మాజీ ఎంపి హనుమంతరావు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో శ్రీలంక , కర్ణాటక, బీహార్, విదర్భ, చెన్నై, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి క్రికెట్ జట్లు పాల్గొంటాయన్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఫతేమైదాన్‌లో హనుమంతరావు మీడియాతో మాట్లాడారు. ఎల్బీస్టేడియం, విజయానంద్ గ్రౌండ్, అంబర్‌పేటలోని వాటర్ వర్క్స్ గ్రౌండ్‌లో ఈ క్రికెట్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఫైనల్ పోటీలు బషీర్‌బాగ్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరుగుతాయన్నారు. ఈసారి మహిళా జట్టు పాల్గొనడం ప్రత్యేకత అన్నారు. అంబర్‌పేటలో టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి మంత్రి వాకిటి శ్రీహరి హజరవుతారన్నారు. ముగింపు నాడు సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొని, విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తారన్నారు. సమావేశంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు సాదిక్ పాషా, ప్రధానకార్యదర్శి అమర్ జిత్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఆది అవినాశ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శంభుల శ్రీకాంత్‌గౌడ్, రజనీకాంత్, ఆర్.లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ రద్దీపై ప్రత్యేక దృష్టి

రైలు భద్రతపై జిఎం సమీక్ష



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతతో పాటు రాబోయే సంక్రాంతి పండుగ సీజన్‌లో ప్రయాణీకుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సమగ్ర సమీక్ష నిర్వహించారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో మంగళవారంజరిగిన ఈ సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్‌తో పాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెరిగే ప్రయాణీకుల రద్దీని క్రమబద్ధీకరించడంపై జిఎం ప్రధానంగా దృష్టి సారించారు. విభాగాల మధ్య సమన్వయం బలపడాలని, ప్రయాణీకుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ఆర్‌పిఎఫ్, టికెట్ తనిఖీ సిబ్బందితో కూడిన గ్రౌండ్ ఆపరేషన్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాక్ నిర్వహణ, షంటింగ్ కార్యకలాపాల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బంది భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. పనులు పూర్తైన వెంటనే ట్రాక్‌ల సమీపంలో ఎలాంటి నిర్మాణ సామగ్రి మిగలకుండా పర్యవేక్షకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అగ్నిమాపక భద్రతకు సంబంధించిన పరికరాల నిర్వహణ, క్రమం తప్పని తనిఖీలపై సమీక్ష చేసిన జీఎం, స్టేషన్లు, గూడ్స్ షెడ్‌లు, నాన్ ఇంటర్‌లాక్డ్ లెవల్ క్రాసింగ్ గేట్ల వద్ద సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణపై కూడా దృష్టి పెట్టారు. అలాగే జోన్ వ్యాప్తంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన ఆయన, నిర్దేశిత గడువులోపు ప్రాజెక్టులు పూర్తి చేయాలని సంబంధిత డివిజన్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

**ఇ-టెండర్ నోటీసు నెం. C/E.29/ Elec/M/SC/34/PA/OT/2025-26 తేది: 06.01.2026** PUB/1728

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశానుసారం, దిగువ సంతకం చేసిన వారు 27.01.2026వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటల వరకు దిగువ ఇవ్వబడిన పని కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 **ఇ-టెండర్ నెం.:** e-tender No. C/E.29/Elec/M/SC/34/PA/OT/2025-26 etender No. E-M-SC-34-OT-2025-26 **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్ ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ విభాగం: (i) సీనియర్ డిఈఎన్/నార్త్/ఎస్సీ పరిధిలో ఫేజ్-I పూర్తి చేయడానికి ABSS (PDPL, RDM & MCI) వద్ద అదనపు పనులు. (ii) సీనియర్ డిఈఎన్/వెస్ట్/ఎస్సీ పరిధిలో ఫేజ్-I పూర్తి చేయడానికి అమృత్ భారత్ స్టేషన్లలో (VKB & TDU) అదనపు పనులు (iii) BDCR: ABSS ఫేజ్-I కింద భద్రాచలం రోడ్ స్టేషన్‌లో సర్క్యులేటింగ్ ఏరియా & ప్లాట్‌ఫారమ్-1 ఉపరితలం, స్టేషన్ భవనం ముఖభాగం మెరుగుదలలు, డార్మిటరీ & రిటైరింగ్, CCI & HI గదులు, TTE విశ్రాంతి గదుల కోసం కొత్త బ్లాక్ నిర్మాణం (అదనపు పని) - విద్యుత్ ఏర్పాట్లు. **టెండర్ విలువ (రూ.):** 2,47,78,085.10 **EMD (రూ.):** 2,73,900.00 **CTF (రూ.):** 0.00 **పూర్తి చేయు కాలం:** 6 నెలలు

1. టెండర్ షరతులు/ ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్ www.ireps.gov.inలో టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, టెండర్‌లో పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే చూడవచ్చు.
2. ఈ టెండర్ నోటీసు, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్‌లోని సీనియర్ డిఈఈ (మెయింటెనెన్స్) కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడింది, దీనిని అన్ని పని దినాలలో చూడవచ్చు.
3. ఎటువంటి కారణం చెప్పకుండానే టెండర్ను రద్దు చేసే హక్కు రైల్వేకు రిజర్వ్ చేయబడింది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ఎం)/సికింద్రాబాద్

**టెండర్ నోటీసు నెం. SCR-BZA-SNT-E21-OT-25-26, తేది: 05.01.2026** PUB/1729

భారత రాష్ట్రపతి తరపున, దిగువ సంతకం చేసిన వారు ఈ క్రింది పని కోసం తేది: 29.01.2026న 15.30 గంటల వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 **పని పేరు:** టెండర్ నోటీసు నెం & తేదీ: SCR-BZA-SNT-E21-OT-25-26, తేది: 05.01.2026. విజయవాడ డివిజన్: సిగ్నల్ మరియు టెలికాం విభాగం: (1) రాజమండ్రి (RJY): అదనపు లూప్ లైన్ మరియు సిక్ సైడింగ్ ఏర్పాటుకు సంబంధించిన సిగ్నల్ మరియు టెలికాం పనులు. (2) రాజమండ్రి స్టేషన్ యొక్క ప్రధాన పునరాభివృద్ధికి సంబంధించి సిగ్నల్ మరియు టెలికాం యుటిలిటీల మార్పిడి. **టెండర్ విలువ (రూ.):** 7,88,31,767.70 పైసలు **EMD (రూ.):** 5,44,200.00 మాత్రమే **ఆన్‌లైన్ ద్వారా లేదా బిడ్ సెక్యూరిటీ CTB ((రూ.)):** వర్తించదు **పూర్తి చేయు కాలం:** 365 రోజులు, **ముగింపు తేదీ మరియు సమయం:** 29.01.2026, 15.30 గంటలు

1. టెండర్ షరతులు/ పని పేరు యొక్క పూర్తి వివరాలు, పైన పేర్కొన్న పనుల యొక్క సారూప్య స్వభావం, అర్హత ప్రమాణాలు మొదలైన ఇతర వివరాలు www.ireps.gov.in వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి.
2. టెండర్ ముగింపు తేదీకి ముందు ఏవైనా మార్పులు/ సవరణలను గమనించడానికి కాబోయే టెండరర్లు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎస్&టి), విజయవాడ

**టెండర్ నోటీసు నెం: B-E29-TRD-TNDR-33-2025-26 తేది: 05.01.2026** PUB/1730

దిగువ సంతకం చేసిన వారిచే IREPSలో ఈ క్రింది పనుల కోసం టెండర్లు ఆహ్వానించబడ్డాయి.

**టెండర్ నెం.:** B-E29-TRD-TNDR-33- 2025-26 **పని పేరు:** COA, CCT, SLO స్టేషన్లలో COP షెల్టర్ల ఏర్పాటుకు సంబంధించి OHEలో అదనపు పనులు మరియు మార్పులు, అలాగే CCT మరియు SLO స్టేషన్లలో ఇతర ప్రయాణీకుల సంబంధిత సౌకర్యాల మెరుగుదల. **సుమారు విలువ (రూ.):** 3,41,59,561.01 **బిడ్ సెక్యూరిటీ (EMD) (రూ.):** 3,20,800/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు **ముగింపు తేదీ:** 27.01.2026 **టెండర్ ఫారం ధర-** ఏమీ లేదు

పూర్తి వివరాలు మరియు షరతుల కోసం మా సైట్ www.ireps.gov.inను సందర్శించండి.
**గమనిక:** టెండర్లు తెరిచే తేదీ సెలవుదినం అయితే, టెండర్లు తదుపరి పనిదినాన తెరవబడతాయి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ ట్రాక్షన్/ విజయవాడ

**ఇ-టెండర్ ఆహ్వాన నోటీసు (http://ireps.gov.in ద్వారా)** PUB/1731

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్, భారతదేశ రాష్ట్రపతి తరపున, సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఈ క్రింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 01 NIT నెం.: C/E.29/TRD/SC/59/2025-26 **పని పేరు:** టెండర్ నెం. C/E.29/TRD/SC/59/2025-26 తేది: 02.01.2026 SC డివిజన్- TRD ఏర్పాట్లు, కాజీపేట బల్లార్షా సెక్షన్‌లో రాఘవాపురం షంటింగ్ నెక్ పొడిగింపు. **అంచనా వ్యయం (రూ.):** 2,07,30,537.58 **పూర్తి చేయు కాలం:** 120 రోజులు **ముగింపు తేదీ:** 30.01.2026 సాయంత్రం 15:00 గంటలకు

1) బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కోసం, దయచేసి http://ireps.gov.in వెబ్‌సైట్ లాగిన్ అవ్వండి.
2) టెండరర్లు కేవలం ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
3) టెండర్ షరతులు/ ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్ ireps.gov.inలో టెండర్ పత్రాలలో అందుబాటులో ఉన్నాయి, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, టెండర్లో పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే చూడవచ్చు.
4) టెండర్ వేయాలనుకునే వారందరూ టెండర్ ఫారం ధర మరియు EMDని ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించవలసిందిగా అభ్యర్థించబడింది.
5) ఈ టెండర్ నోటీసు సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడింది, దీనిని అన్ని పని దినాలలో చూడవచ్చు. 6) ఎటువంటి కారణం చెప్పకుండా టెండర్ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.
7) టెండర్ వేయాలనుకునే వారందరూ GSTIN గుర్తింపు నంబర్లను పొంది, వాటిని తమ ఆఫర్లతో పాటు సమర్పించాలని సూచించడమైనది. 8) టెండరర్లు టెండర్ సమర్పణ కాలం ప్రారంభమయ్యే తేదీ వరకు జారీ చేయబడిన ఏవైనా సవరణల కోసం (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడతాయి) గమనిస్తూ ఉండాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ టిఆర్‌డి/సికింద్రాబాద్

**టెండర్ నెం. 4B-OEW-25-26-Sr.DEE-M-HYB & 33-HRD-25-26-Sr.DEE-M-HYB** PUB/1732

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశాల మేరకు సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/M/హైదరాబాద్, ఈ క్రింది టెండర్లకు వ్యతిరేకంగా ఈ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండర్లు మూసివేసే తేదీ: 30-01-2026, 15:00 గంటలు. బిడ్డర్లు తమ అసలైన/సవరించిన బిడ్లను మూసివేసే తేదీ మరియు సమయం వరకు మాత్రమే సమర్పించగలరు. ఈ టెండర్కు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు, మరియు అటువంటి ఏవైనా మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడితే వాటిని పరిగణనలోకి తీసుకోబడవు.

క్ర.సం.: 01 **పని వివరణ:** టెండర్ నెం. 4B- OEW-25-26-Sr.DEE- M-HYB: హైదరాబాద్ డివిజన్ - పంపుల ఆటోమేషన్‌తో సహా పంపులు, ప్లాట్‌ఫారమ్‌లపై 30%-70% లైటింగ్, వీధి దీపాల సర్క్యూట్లు, లిఫ్టులు మరియు ఎస్కలేటర్లు, డిజి సెట్లు, సబ్ స్టేషన్ల కోసం వెబ్ ఆధారిత పర్యవేక్షణ (IoT) మరియు నియంత్రణల ఏర్పాటు, వీటిని IR-NIYANTRAC పోర్టల్‌తో అనుసంధానించడం. **సుమారు వ్యయం (రూ.):** 8,69,58,128/- **ఈఎండి (రూ.):** 5,84,800/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు **ముగింపు తేదీ:** 30-01-2026

క్ర.సం.: 02 **పని వివరణ:** టెండర్ నెం. 33-HRD-25-26-Sr.DEE- M-HYB: హైదరాబాద్ డివిజన్: ఐఆర్ఐఎస్ఇటి - టెలికాం ల్యాబ్లైన ట్రాన్స్మిషన్, కంట్రోల్, అవుట్‌డోర్ టెలికాం, ప్యాసింజర్ సౌకర్యాలు, పిఎ ల్యాబ్‌ల పునరుద్ధరణ మరియు మెరుగుదలలు - విద్యుత్ ఏర్పాట్లు. **సుమారు వ్యయం (రూ.):** 30,17,530/- **ఈఎండి (రూ.):** 60,400/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు **ముగింపు తేదీ:** 30-01-2026

వెబ్‌సైట్ వివరాలు: **www.ireps.gov.in** టెండర్ యొక్క పూర్తి వివరాలను చూడగల నోటీస్ బోర్డ్ స్థానం: సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/M/హైదరాబాద్ కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ M/హైదరాబాద్

A2190

మరిన్ని టెండర్ షరతులు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

**ఇ-టెండరింగ్**
**No : C/C Catg./GMUs/ A1, A,B,C/1/2026 Date : 20-01-2026** PUB/1727

భారత రాష్ట్రపతి తరపున దక్షిణ మధ్యరైల్వేలోని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఇ-టెండరింగ్ పోర్టల్ అంటే www.ireps.gov.in ద్వారా కేటరింగ్ స్టాల్స్ అవార్డు కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. దీని ప్రకారం సికింద్రాబాద్ డివిజన్ A1, A, B, C కేటగిరీ స్టేషన్లలో 29 కేటరింగ్ స్టాల్స్ అవార్డు కోసం టెండర్లను ఆహ్వానించింది. ఇవి https://www.ireps.gov.in/website.లో ఇవి తెలియజేయబడ్డాయి.

| కేటగిరీ | టెండర్ నెం. | బిడ్లు సమర్పించడానికి చివరి తేదీ | వివరణ |
|---|---|---|---|
| కేటగిరీ | SCCATG0012026 to SCCATG0292026 | 26-01-2026 15:00 గంటల వరకు | సికింద్రాబాద్ డివిజన్‌లోని A, A,B,C కేటగిరీ రైల్వే స్టేషన్లలో 29 కేటరింగ్ స్టాళ్లు (టీ స్టాళ్లు, పండ్ల జ్యూస్ స్టాళ్లు) అవార్డుకు ఇ-టెండర్లు ఆహ్వానించబడ్డాయి. వివరాల కోసం దయచేసి www.ireps.gov. in వెబ్‌సైట్‌ను చెక్ చేయగలరు. |

ఆసక్తి గల పార్టీలు, కాంట్రాక్టర్లు దీనిని గమనించి, ఇ-టెండర్ నోటీస్ గురించి వివరణాత్మక సమాచారం కోసం పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించండి. విచారణలు/ వివరణల కోసం దయచేసి దిగువ సంతకం చేసినవారి కార్యాలయాన్ని సంప్రదించండి.

A2189 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ , సికింద్రాబాద్ డివిజన్.

# విధుల నిర్వహణలో సిఎక్యూఎం విఫలం

### వాయు కాలుష్యంపై కారణాలు గుర్తించండి..
### ఆ తరువాతే పరిష్కారం కోసం ప్రయత్నించాలన్న సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ :** ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ నివారణ విషయంలో 'వాయు నాణ్యత నిర్వహణ కమిషన్' (సిఎక్యూఎం) పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ సరిహద్దుల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి టోల్ ప్లాజాల తాత్కాలిక మూసివేత లేదా తరలింపుపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా అత్యున్నత ధర్మాసనం సిఎక్యూఎంపై అసహనం వ్యక్తం చేసింది. టోల్ ప్లాజాల తరలింపు లేదా మూసివేత అంశంపై నిర్ణయం తీసుకోవడానికి కమిషన్ రెండు నెలల సమయం కోరగా, కోర్టు దానిని తీవ్రంగా తప్పుబట్టింది. 'సిఎక్యూఎం తన విధులను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమవుతోంది. ముందు కాలుష్యానికి గల కారణాలను గుర్తించాలని, ఆ తర్వాతే పరిష్కారం కోసం ప్రయత్నించాలి. జనవరి 2న సమావేశం నిర్వహించి, మళ్లీ రెండు నెలల సమయం కావాలని అడగడం ఆమోదయోగ్యం కాదు. రెండు వారాల్లో నిపుణుల సమావేశం నిర్వహించాలి. కాలుష్యం తీవ్రత పెరగడానికి గల ప్రధాన కారణాలపై నివేదిక సమర్పించాలి. ఇన్ని రోజులు గడిచినా కాలుష్యానికి గల అసలు కారణాలను గుర్తించారా? పబ్లిక్ డొమైన్‌లో చాలా సమాచారం అందుబాటులో ఉందని నిపుణులు వ్యాసాలు రాస్తున్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను మాకు మెయిల్ చేస్తున్నారు. కమిషన్ ఏం చేస్తోంది? భారీ వాహనాలు కాలుష్యానికి పెద్ద ఎత్తున కారణమవుతున్నాయని అందరికీ తెలుసు. అయితే వాటిని ఎలా నియంత్రించాలి అనేదే మొదటి ప్రశ్న. కాలుష్య సమస్యకు సంబంధించి దశలవారీగా దీర్ఘకాలిక పరిష్కారాలను పరిగణనలోకి తీసుకోవాలి. టోల్ ప్లాజాల అంశాన్ని కూడా సమగ్రంగా పరిశీలించాలి. టోల్ ప్లాజాల సమస్యతో పాటు, కాలుష్య నివారణకు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా దీర్ఘకాలిక పరిష్కారాలను దశలవారీగా అమలు చేయాలి' అని సుప్రీంకోర్టు సూచించింది.

#### రైతులను నిందించడం సరికాదు

బస్సులు, ట్రక్కులు, పంట వ్యర్థాల దహనం తదితర కారణాల వల్ల ఢిల్లీలో కాలుష్య సమస్య తీవ్రమవుతోందని అధికారులు నివేదికలో పేర్కొనడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కాలుష్యానికి బస్సులు, ట్రక్కులే కారణమని చెప్పడం చాలు సులభమని పేర్కొంది. కానీ, వాటిని నిలిపివేస్తే సామాన్య పౌరులు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది. కాలుష్యం ప్రస్తావన వచ్చినప్పుడల్లా రైతులను నిందించడం సరికాదంటూ వ్యాఖ్యానించింది. ఈ సమస్యపై ఊహలకు బదులు శాస్త్రీయ ఆధారాలు సమర్పించాలని సిఎక్యూఎంను ఆదేశించింది. కొవిడ్ సమయంలో రైతులు పెద్ద మొత్తంలో పంట వ్యర్థాలను తగలబెట్టారని, అయినప్పటికీ ఢిల్లీలో కాలుష్య సమస్య రాలేదని సుప్రీం కోర్టు ప్రస్తావించింది. ప్రస్తుత కాలుష్యానికి పంట వ్యర్థాల దహనం, వాహనాలు మాత్రమే కాకుండా ఇంకా సంక్లిష్టమైన కారణం ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సమస్యకు గల ప్రధాన కారణాన్ని గుర్తించగలిగారా? అని అధికారులను ప్రశ్నించింది. కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాల్సిన అవసరముందని సుప్రీంకోర్టు సూచించింది. ముందుగా కాలుష్యానికి గల ప్రధాన కారణాలను గుర్తించాలని, తర్వాత దాన్ని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని ఆదేశించింది. కాలుష్య నివారణ చర్యలపై ప్రజల్లోనూ అవగాహన కల్పించాలని సూచించింది.

# యుపిలో 2.28 కోట్ల ఓటర్ల తొలగింపు

### 'సర్' ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల
### గత జాబితాలో ఉన్న ఓటర్లలో 12.55 కోట్ల మంది కొనసాగింపు





**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లో 2.89 కోట్ల మంది ఓటర్లను తొలగించారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ తర్వాత రాష్ట్రంలో ముసాయిదా ఓటర్ల జాబితాను మంగళవారం ప్రచురించినట్లు ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) నవదీప్ రిన్వా తెలిపారు. గతంలో జాబితాలో ఉన్న 15.44 కోట్ల మంది ఓటర్లలో 12.55 కోట్ల మందిని జాబితాలో కొనసాగించినట్లు ఆయన చెప్పారు. అయితే 18.70 శాతం, అంటే సుమారు 2.89 కోట్ల మంది ఓటర్లను తొలగించామని, మరణాలు, శాశ్వత వలసలు లేదా బహుళ నమోదుల కారణంగా ముసాయిదా జాబితాలో చేర్చలేదని మంగళవారం లక్నోలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం ఇంటింటికీ వెళ్లి ఓటర్ల గణన కార్యక్రమాన్ని చేపట్టిందని, ఓటర్లు లేదా వారి కుటుంబ సభ్యులు గణన ఫారాలను పూరించి సంతకం చేయాల్సి ఉంటుందని రిన్వా చెప్పారు. ఈ ప్రక్రియ వాస్తవానికి డిసెంబర్ 11న ముగియాల్సి ఉండగా, దాదాపు 2.97 కోట్ల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుండి తొలగిపోతున్నట్లు గమనించి రాష్ట్రం అదనంగా 15 రోజుల సమయం కోరిన ఫలితంగా గణన దశను డిసెంబర్ 26 వరకు పొడిగించారు. సిఇఒ వెల్లడించిన వివరాల ప్రకారం... అక్టోబర్ 27, 2025 నాటి ఓటర్ల జాబితాలో ఉన్న 15,44,30,092 మంది ఓటర్లలో 12,55,56,025 మంది ఓటర్ల నుండి గణన ఫారాలు అందాయి. ఇది మొత్తం ఓటర్లలో 81.30 శాతానికి సమానం. ముసాయిదా జాబితా ప్రచురణ తేదీగా మొదట డిసెంబర్ 31ని నిర్ణయించినప్పటికీ, సమాంతరంగా జరిగిన క్షేత్రస్థాయి పనులు, పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించడానికి ఇసిఐ ఇచ్చిన సూచనల కారణంగా జాప్యం జరిగిందని రిన్వా చెప్పారు. గతంలో ఉన్న 1,500 మంది ఓటర్ల నిబంధనకు బదులుగా, కమిషన్ ప్రతి పోలింగ్ కేంద్రానికి ఓటర్ల సంఖ్యను 1,200కి పరిమితం చేసింది. ఈ అవసరాన్ని తీర్చడానికి, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15,030 కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ ప్రక్రియకు డిసెంబర్ 23న ఆమోదం లభించిందని, డేటాను సర్వర్‌లకు బదిలీ చేయడానికి సుమారు వారం రోజులు పట్టిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో మరో ఆరు రోజుల సమయం కోరామని, ముసాయిదా ఓటర్ల జాబితాను మంగళవారం ప్రచురించామన్నారు. ముసాయిదా జాబితా నుండి 2.89 కోట్ల పేర్లను తొలగింపుపై రిన్వా మాట్లాడుతూ 46.23 లక్షల మంది ఓటర్లు (2.99 శాతం) మరణించినట్లు గుర్తించామని, అయితే 2.57 కోట్ల మంది ఓటర్లు (14.06 శాతం) శాశ్వతంగా వలస వెళ్లారని లేదా ధృవీకరణ ప్రక్రియ సమయంలో అందుబాటులో లేరని తెలిపారు. మరో 25.47 లక్షల మంది ఓటర్లు (1.65 శాతం) ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. ప్రస్తుతం ముసాయిదా ఓటర్ల జాబితాలో 12.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు, ఇది రాష్ట్రంలోని మొత్తం 75 జిల్లాలు, 403 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో 1,72,486 పోలింగ్ కేంద్రాలు పాలుపంచుకున్నాయని, బూత్ స్థాయి అధికారులు వలంటీర్లతో కలిసి ఓటర్లను సంప్రదించచారని, గుర్తింపు పొందిన పార్టీలు నియమించిన 5,76,611 మంది బూత్ స్థాయి ఏజెంట్లు ఈ ప్రక్రియలో సహాయపడ్డారని పేర్కొంటూ, రాజకీయ పార్టీల మద్దతును కూడా అంగీకరించినట్లు రిన్వా తెలిపారు. జనవరి 6 నుండి ఫిబ్రవరి 6 వరకు ఒక నెల రోజుల పాటు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కాలం ప్రారంభమవుతుందని, ఈ సమయంలో ఓటర్లు ముసాయిదా జాబితాలో చేర్పులు, సవరణలు కోరవచ్చని లేదా అభ్యంతరాలు లేవనెత్తవచ్చని సిఇఒ తెలిపారు.

# తొక్కిసలాట మరణాలపై విజయ్‌కు సిబిఐ సమన్లు



**న్యూఢిల్లీ :** కరూర్ తొక్కిసలాట కేసులో నటుడు, రాజకీయవేత్త, తమిళగ వెట్రి కళగం (టివికె) చీఫ్ విజయ్‌కు సిబిఐ సమన్లు పంపింది. ఈనెల 12న తమ ముందు హాజరుకావాలని కోరింది. కరూర్ జిల్లా వేలుస్వామిపురంలో 2025 సెప్టెంబర్ 27న టివికె ర్యాలీ నిర్వహించింది. పెద్ద సంఖ్యలో జనం తరలిరావడంతో తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసిన సిబిఐ ఇప్పటికే టివికె కీలక నేతల స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తునకు తొలుత తమిళనాడు ప్రభుత్వం నిరాకరించింది. కేసును ప్రత్యేక విచారణ బృందం (సిట్)కు అప్పగించింది. శాంతి భద్రతలు.. రాష్ట్ర పరిధిలోకి వచ్చే అంశమని, సిట్ సమర్థవంతంగా దర్యాప్తు జరుపుతుందని కోర్టు ముందు తమిళనాడు ప్రభుత్వం వాదించింది. దీనిపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని సుప్రీంకోర్టును టివికె ఆశ్రయించింది. కరూర్ తొక్కిసలాట ఘటన దేశాన్ని కుదిపేసిందని, దీనిపై స్వతంత్ర, నిష్పాక్షిక దర్యాప్తు అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దర్యాప్తును సిట్ నుంచి సిబిఐకి అప్పగించింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన సిబిఐ ఈ ఈవెంట్‌కు పర్మిషన్ ఇవ్వడం దగ్గర నుంచి క్రౌడ్ మేనేజ్‌మెంట్ చర్యలు, పోలీసుల మోహరింపు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వంటి అంశాలపై విచారణ జరిపింది. టివికె నేతలు, అధికారుల స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది.

# కేంద్ర మాజీ మంత్రి సురేశ్ కల్మాడి కన్నుమూత



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి, పుణె మాజీ ఎంపి సురేశ్ కల్మాడి (81) మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పుణెలోని దీననాథ్ మంగేష్కర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉదయం 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. సురేశ్ కల్మాడి రాజకీయాలతో పాటు క్రీడా పరిపాలన రంగంలోనూ కీలక పాత్ర పోషించారు. పుణె నుంచి పలుమార్లు లోక్‌సభకు ఎన్నికైన ఆయన, కేంద్ర రైల్వే శాఖలో సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అంతేకాదు, భారతీయ ఒలింపిక్ అసోసియేషన్ (ఐఒఎ) అధ్యక్షుడిగా కూడా సేవలందించారు. సురేశ్ కల్మాడి కుటుంబ వివరాల ప్రకారం, ఆయనకు భార్య, ఒక వివాహిత కుమారుడు, కోడలు, ఇద్దరు వివాహిత కుమార్తెలు, అల్లుళ్లు, మనవళ్లు ఉన్నారు. ఆయన భౌతికకాయం మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు పుణెలోని ఎరండవణే ప్రాంతంలోని కల్మాడి హౌస్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు నవి పేఠ్‌లోని వైకుంఠ శ్మశానవాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

#### సైనిక సేవ నుంచి రాజకీయాల్లోకి

సురేశ్ కల్మాడి 1944 మే 1న జన్మించారు. పుణెలోని సెయింట్ విన్సెంట్ హైస్కూల్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేసిన ఆయన, ఫెర్గూసన్ కాలేజీలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. 1960లో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరిన కల్మాడి, 1964 నుంచి 1972 వరకు భారత వైమానిక దళంలో పైలట్‌గా సేవలందించారు. 1965, 1971 భారత్– పాకిస్థాన్ యుద్ధాల్లో ఆయన సక్రియంగా పాల్గొన్నారు. వైమానిక దళ సేవ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన సురేశ్ కల్మాడి, పుణె రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు.

# 'సర్' కోసం బిజెపి ఐటి సెల్ యాప్

### తప్పుడు విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం
### అర్హత ఉన్నా చనిపోయిన వారీగా పేర్కొంటూ ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తోంది : ఇసిపై సిఎం మమతా బెనర్జీ ఆగ్రహం



కోల్‌కతా: బెంగాల్‌లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్)ప్రక్రియపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం బిజెపి ఐటి సెల్ అభివృద్ధి చేసిన మొబైల్ అప్లికేషన్స్‌ను ఇసి వినియోగిస్తోందని సిఎం ఆరోపించారు. దక్షిణ 24 పరగణ జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆమె ఓటరు జాబితా సవరణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం తప్పుడు విధానాలను అవలంబిస్తోందని అన్నారు. అర్హత కలిగిన ఓటర్లను చనిపోయిన వారిగా పేర్కొంటూ ఓటరు జాబితా నుంచి వారి పేరును తొలగిస్తోందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఆరోగ్యం క్షీణించిన వారిని బలవంతంగా విచారణకు పిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసి చర్యలు అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధమని మమత తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు ఇసికి వ్యతిరేకంగా టిఎంసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. సర్ ప్రక్రియను చట్ట విరుద్ధ, ఏకపక్ష విధానాలతో ఇసి చేపడుతోందని పిటిషన్‌లో పేర్కొంది. మరోవైపు ఎస్ఐఆర్ ప్రక్రియ రాష్ట్రంలోని ఓటర్లను మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని మమతా బెనర్జీ ఆరోపించారు. 'ఎస్ఐఆర్ నిర్వహణ కోసం ఇసి అన్ని రకాల తప్పుడు విధానాలను అవలంబిస్తోంది. అర్హత కలిగిన ఓటర్లను 'చనిపోయిన' వారిగా గుర్తించి, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిని, వికలాంగులను విచారణలకు హాజరు కావాలని బలవంతం చేస్తోంది. ఈ ప్రక్రియ కోసం ఇసి, బిజెపి అభివృద్ధి చేసిన ఐటి మొబైల్ అప్లికేషన్‌లను ఉపయోగించుకుంటోంది. ఇది చట్టవిరుద్ధం, రాజ్యాంగ విరుద్ధం, అప్రజాస్వామికం. ఇది ఇలా కొనసాగకూడదు' అని మమతా బెనర్జీ అన్నారు. బిజెపి మార్గదర్శకత్వంలోనే ఎన్నికల సంఘం(ఇసి) పనిచేస్తోందని అంతకుముందు కూడా మమతా బెనర్జీ ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. అదే విధంగా బంగాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో చాలా తప్పులున్నాయని పేర్కొన్నారు. చట్టపరంగా ఓటు హక్కు కలిగిన అనేక మంది ఓట్లను తొలగించారని మండిపడ్డారు. కనీసం రెండేళ్లు పట్టే ఓటరు గణన ప్రక్రియ కేవలం రెండు నెలల్లోనే పూర్తిచేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటంటూ ప్రశ్నించారు. ఏకపక్షంగా, లోపభూయిష్టంగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తు (ఎస్ఐఆర్)ను బంగాల్‌లో నిలిపివేయాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ కు మమతా ఇదివరకే విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత రూపంలో సర్‌ను కొనసాగిస్తే చాలా మంది తమ ఓటుహక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ఎస్ఐఆర్ విచారణల కోసం నియమించిన కేంద్ర అధికారులపై కూడా మమత ఇదివరకే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భాషపై అవగాహన లేని వారిని పరిశీలకులుగా నియమించడం సరికాదన్నారు. వారు రెండో దశ ధ్రువీకరణ ప్రక్రియ నిర్వహించడానికి అనర్హులని పేర్కొన్నారు. రాష్ట్రంలోకి బిజెపి బయట రాష్ట్రాల నుంచి ప్రజలను తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తోందని, వీరిని గుర్తించి నిలువరించాలని బిఎల్ఎలకు మమత దిశానిర్దేశం చేశారు.


## ఫారం - సి
## నోటిఫికేషన్

(సెక్షన్ 11(1) ప్రకారం మరియు 10A మినహాయింపు అనసరించి)
(రూల్ 6/12 చూడుము)

**తెలంగాణ ప్రభుత్వము**
**రెవిన్యూ (భూ సేకరణ) శాఖ సూర్యాపేట జిల్లా**

జిల్లా కలెక్టర్, సూర్యాపేట ఫైల్ నెంబర్: G/2281/2025 తేదీ: 31/12/2025
ఆర్.డి.ఓ సూర్యాపేట ఫైల్ నెంబర్: సి/1957/2025 తేదీ: 29/12/2025
గెజిట్ నెంబర్: 69/2025 తేదీ: 13/09/2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, సూర్యాపేట గారు దిగువ నిర్దిష్ట పరచిన సూర్యాపేట జిల్లాలోని రావిపహాడ్ గ్రామము, మోతే మండలములోని లో విస్తీర్ణము **ఎ. 17.37 75 గుం. లు** భూమిని రావిపహాడ్ గ్రామంలో ప్రజల ఉపయోగార్థం అనగా సూర్యాపేట జిల్లా, మోతే మండలం అన్నారిగూడెం గ్రామ సమీపంలో పాలేరు రిజర్వాయర్ పై ఎస్ ఆర్ ఎస్ పి స్టేజ్-ii లోని డిబియం 71 యొక్క 22ఎల్ , 36ఎల్ మైనర్ క్రింద నష్టపోతున్న ఆయకట్టుకు అనుభందంగా లిఫ్ట్ ఇరరిగేషన్ పథకం నిర్మాణం కొరకు ఈ దిగువ చూపిన భూములు/ నిర్మాణములు యుక్తముగా అవసరము అయి ఉన్నందున భూసేకరణ చేయుటకు భావించనైనది.

కావున సూర్యాపేట జిల్లాలోని రావిపహాడ్ గ్రామము, మోతే మండలములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణము **ఎ. 17.37 75 గుం.** గల భూమి యొక్క వివరములు ఈ క్రింద చూపిన వారి నుండి భూ సేకరణ నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేయనైనది.

గ్రామము: రావిపహాడ్ మండలం: మోతే జిల్లా: సూర్యాపేట

| క్ర. సం. | సర్వే నెం. | భూ సేకరణ చేయు విస్తీర్ణం | భూమి రకము ఖుష్కీ/ తరి | యాజమాన్య విధం (పట్టా/ ప్రభుత్వ / ఇనాం) | భూమి పట్టాదారు/ అనుభవదారు / తండ్రి పేరు లేదా భర్త పేరు | హద్దులు ఉ | ద | తూ | ప | ప్రదేశంపై ఉన్న చెట్లు/ కట్టడములు/ ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 3 | 0.04 | మెట్ట | పట్టా | బీరెల్లి సుదర్శనమ్మ, భర్త వెంకట్ రెడ్డి (ప&అ) | 3 | 2 | 6 | 4 | కోర్టు కేస్ / ఫ్యామిలి డిస్ప్యూట్ |
| | | 0.04 | | | కోట మధుసూధన్ రెడ్డి, తండ్రి రెడ్డయ్య (అ) | | | | | |
| 2 | 4 | 0.15 | మెట్ట | పట్టా | కాకి వెంకట్ రెడ్డి, తండ్రి రాంరెడ్డి(అ) కొడకండ్ల రామయ్య తండ్రి రంగయ్య (ప) కాకి సరోజనమ్మ, భర్త బిత్రంరెడ్డి(ప) కాకి మోహన్ రెడ్డి, తండ్రి గోపాల్ రెడ్డి (ప) కాకి రాంరెడ్డి, తండ్రి గోపాల్ రెడ్డి (ప) కాకి వెంకట్ రెడ్డి, తండ్రి గోపాల్‌రెడ్డి (ప) కొడకండ్ల అనసూర్యమ్మ, భర్త రామయ్య(ప) కాకి లక్ష్మా రెడ్డి, తండ్రి గోపాల్ రెడ్డి (ప) | 4 | 4 | 3 | రోడ్డు | |
| 3 | 5 | 0.0425 | మెట్ట | పట్టా | కోట మధుసూధన్ రెడ్డి, తండ్రి రెడ్డయ్య (ప&అ) | 5 | 2 | 6 | 3 | |
| 4 | 6 | 0.14 | మెట్ట | పట్టా | కోట మధుసూధన్ రెడ్డి, తండ్రి రెడ్డయ్య (ప&అ) | 6 | 6 | 7 | 2 | |
| | | 0.0425 | | | కోట మధుసూధన్ రెడ్డి, తండ్రి ఉపేందర్ రెడ్డి (అ) కాకి రాంరెడ్డి, తండ్రి గోపాల్ రెడ్డి (ప) కాకి వెంకట రెడ్డి, తండ్రి గోపాల్ రెడ్డి (ప) కాకి లక్మ రెడ్డి, తండ్రి గోపాల్ రెడ్డి (ప) కోటా మణిదర్ రెడ్డి, తండ్రి. మధుసూదన్ రెడ్డి (ప) కోటా రాములమ్మ, భర్త రాంరెడ్డి (ప) | | | | | బావి-1 |
| 5 | 7 | 0.015 | మెట్ట | పట్టా | కోట ఉపేందర్ రెడ్డి, తండ్రి. ఎల్లయ్య (అ) | 7 | 7 | 8 | 6 | |
| | | 0.025 | | | కోట రాంరెడ్డి, తండ్రి ఎల్లయ్య(అ) కోట వేణుగోపాల్ రెడ్డి, తండ్రి ఉపేందర్ రెడ్డి (ప) కోట రాములమ్మ, భర్త రాంరెడ్డి (ప) | | | | | |
| 6 | 8 | 0.0625 | మెట్ట | పట్టా | కోట రాంరెడ్డి, తండ్రి ఎల్లయ్య (అ) | 8 | 8 | 9 | 7 | |
| 7 | 9 | 0.055 | మెట్ట | పట్టా | కోట ఉపేందర్ రెడ్డి, తండ్రి ఎల్లయ్య (అ) కోట హైమావతి, భర్త ఉపేందర్ రెడ్డి (ప) | 9 | 213 | 213 | 8 | |
| 8 | 16 | 0.0025 | మెట్ట | పట్టా | కోట రాంరెడ్డి, తండ్రి. ఎల్లయ్య (అ)బైసా చంద్ర శేఖర్, తండ్రి. చిన్న కృష్ణయ్య (ప) | 16 | 8 | 8 | 7 | |
| 9 | 25 | 0.02 | మెట్ట | శిఖం | శిఖం ల్యాండ్ | 25 | రోడ్డు | 4 | 51 | |
| 10 | 51 | 0.01 | మెట్ట | ప్రభుత్వ భూమి | రోడ్డు | 51 | 62 | 52 | 64 | |
| | | 0.02 | | | కాకి రాం రెడ్డి, తండ్రి గోపాల్ రెడ్డి (అ) కాసబోయిన శంకర్ తండ్రి వీరయ్య (ప) వాస లాలు, తండ్రి. బుచ్చిరాములు (ప) గంగరబోయిన బుచ్చయ్య, తండ్రి వీరయ్య (ప) వెలుగు ఉప్పలయ్య, తండ్రి ఎల్లయ్య (ప) G. శంకర్, తండ్రి. వెంకటయ్య(ప) G. శ్రీను, తండ్రి. వెంకటయ్య(ప) | | | | | |
| 11 | 52 | 1.075 | మెట్ట | పట్టా | కోట సంజీవ రెడ్డి, తండ్రి రంగారెడ్డి (ప&అ) కోట వెంకట్ రెడ్డి, తండ్రి రంగారెడ్డి (ప&అ) | 52 | 52 | 53 | 62 | |
| 12 | 53 | 0.05 | మెట్ట | పట్టా | రోడ్డు | 53 | 53 | 51 | 52 | |
| | | 0.145 | | | కాకి బిక్షం రెడ్డి, తండ్రి గోపాల్ రెడ్డి (అ) కాకి సరోజనమ్మ, భర్త బిక్షం రెడ్డి (ప) | | | | | |
| 13 | 62 | 0.01 | మెట్ట | పట్టా | కోట సంజీవ రెడ్డి, తండ్రి రంగారెడ్డి (అ) కోట వెంకట్ రెడ్డి, తండ్రి రంగారెడ్డి (అ) ఆలకుంట్ల మల్లయ్య, తండ్రి శివయ్య (ప) ఆలకుంట్ల లింగయ్య, తండ్రి మల్లయ్య (ప) ఆలకుంట్ల మధు, తండ్రి మల్లయ్య (ప) గుమ్మడపు రవితేజ, తండ్రి సత్యనారాయణ (ప) కోదాటి జగన్, తండ్రి రామయ్య (ప) | 62 | 62 | 52 | 64 | |
| 14 | 64 | 0.135 | మెట్ట | పట్టా | వాసా ఎల్లయ్య,తండ్రి యలమంచి (ప&అ) | 64 | 64 | 52 | 51 | |
| | | 0.17 | | | కుంచం సుగుణమ్మ. భర్త మల్లయ్య (ప&అ) | | | | | |
| | | 0.135 | | | వాస పద్మ, భర్త. యలమంచి (ప&అ) | | | | | |
| | | 0.135 | | | అలకుంట్ల లక్ష్మ మ్మ. భర్త మీనయ్య (ప&అ) | | | | | |
| 15 | 65 | 0.27 | మెట్ట | పట్టా | కోట శ్యాంసుందర్ రెడ్డి, తండ్రి వీరారెడ్డి (ప&అ) | 65 | 65 | 64 | 68 | |
| | | 0.02 | | | కోట రంగనాయకమ్మ. భర్త. పాపి రెడ్డి (ప&అ) | | | | | |
| | | 0.01 | | | రోడ్డు | | | | | |
| 16 | 68 | 0.37 | మెట్ట | పట్టా | కోట రాంరెడ్డి, తండ్రి. లచ్మా రెడ్డి (అ)దేవరం శ్రీనివాస్ రెడ్డి, తండ్రి సత్తి రెడ్డి (ప) | 68 | 68 | 65 | 69 | |
| 17 | 69 | 0.08 | మెట్ట | పట్టా | కోట నర్సి రెడ్డి, తండ్రి లక్ష్మా రెడ్డి (అ) కోట నర్సిరెడ్డి, తండ్రి. వెంకటయ్య(ప) కోట ఉదయశ్రీ, భర్త. నర్సి రెడ్డి (ప) | 69 | 69 | 68 | కెనాల్ | |
| | | 0.245 | | | కోట రాం రెడ్డి, తండ్రి లక్ష్మ రెడ్డి (ప&అ) | | | | | |
| 18 | 213 | 0.04 | మెట్ట | పట్టా | అక్కినేపల్లి బ్రహ్మచారి, తండ్రి రాజయ్య (ప&అ) | 213 | 213 | 220 | 8 | |
| | | 0.04 | | | గంగరబోయిన ఉపేంద్ర, భర్త లింగయ్య (ప&అ) | | | | | |
| | | 0.02 | | | కోట జయమ్మ, భర్త. నారాయణరెడ్డి (ప&అ) | | | | | |
| 19 | 217 | 0.075 | మెట్ట | పట్టా | దుబ్బా ఉపేందర్ రెడ్డి, తండ్రి చిత్రం రెడ్డి (ప&అ) | 217 | 217 | 596 | 218 | |
| 20 | 218 | 0.115 | మెట్ట | పట్టా | అన్నం మోహన్ రెడ్డి, తండ్రి. వెంకట్ రెడ్డి (ప&అ) | 218 | 218 | 217 | 220 | |
| 21 | 221 | 0.07 | మెట్ట | పట్టా | కోట జయమ్మ, భర్త. నారాయణరెడ్డి(ప&అ) | 221 | 221 | 218 | 213 | |
| 22 | 222 | 0.005 / 0.01 | మెట్ట | పట్టా | అన్నం మోహన్ రెడ్డి, తండ్రి వెంకట్ రెడ్డి (అ) అన్నం మోహన్ రెడ్డి, తండ్రి వెంకట్ రెడ్డి (అ) దుబ్బాక ఉపేందర్, తండ్రి బిక్షం రెడ్డి (ప) కోడి సైదులు, తండ్రి. కొమురయ్య(ప) | 222 | 217 | 596 | 218 | |
| 23 | 342 | 0.005 | మెట్ట | పట్టా | షేక్ కరీం, బెండి. కమల్ సాల్(ప&అ) | 342 | 342 | విలేజ్ బౌండరీ | 341 | |
| | | 0.065 | | | షేక్ సైదాబీ, భర్త. సుభాని (అ) | | | | | |
| | | 0.045 | | | షేక్ ముక్తం, తండ్రి. కమల్ సాబ్(అ) | | | | | |
| | | 0.055 | | | షేక్ సైదా, తండ్రి. కమల్ సాబ్(అ) బత్తిని పద్మ, భర్త. వెంకన్న (ప) షేక్ జానిమియా, తండ్రి బిక్షం(ప) బత్తిని సైదులు, తండ్రి వెంకన్న(ప) బత్తిని జాని, తండ్రి. వెంకన్న(ప) షేక్ జానీబాబు, తండ్రి కమలసాబ్ (ప) షేక్ మదార్, తండ్రి. లాల్మహ్మద్ (ప) షేక్ కరీముస్, తండ్రి బాజీ సైదా (ప) | | | | | |
| 24 | 343 | 0.06 | మెట్ట | పట్టా | షేక్ జానీబాబు, తండి కమలసాల్ (ప&అ) | 343 | 343 | 342 | 344 | |
| | | 0.01 | | | షేక్ సుబానీ తండ్రి. కమాల్ సాల్ (ప&అ) | | | | | |
| | | 0.06 | | | షేక్ కరీం, తండ్రి. కమల్ సాబ్ (అ)షేక్ ఇమామ్, తండ్రి. బిక్సన్ (ప)షేక్ అజరతాలి, తండ్రి బిక్సన్ సాబ్ (ప)షేక్ నన్నే సబ్, తండ్రి. సుభాన్ సబ్ (ప)షేక్ నన్నే సబ్, తండ్రి. కరీం సాబ్ (ప)షేక్ నాగుల్ మీరా, తండ్రి. కరీం సాబ్ (ప)ముదిరెడ్డి త్రివేణి, భర్త. బిక్షం రెడ్డి (ప) మునికంటి శ్రీవాణి, భర్త. గోపి (ప) | | | | | |
| 25 | 344 | 0.04 | మెట్ట | పట్టా | SRSP కాలువ | 344 | 344 | 343 | 382 | |
| | | 0.16 | | | కోట ప్రభాకర్ రెడ్డి, తండ్రి వెంకట్ రెడ్డి (ప&అ) | | | | | |
| | | 0.24 | | | కోట శేఖర్ రెడ్డి, తండ్రి వెంకట్ రెడ్డి (ప&అ) | | | | | |
| 26 | 345 | 0.005 | మెట్ట | పట్టా | యెల్లబోయిన లింగయ్య, తండ్రి మల్లయ్య (అ) | 345 | 345 | 344 | 382 | |
| | | 0.075 | | | బండి శ్రీను, తండ్రి. సత్తయ్య (అ) బత్తిని సైదులు, తండ్రి వెంకన్న (ప) గునిగంటి చంద్ర శేఖర్, తండ్రి వెంకన్న (ప) పొడవంటి ఉప్పలయ్య, తండ్రి గురువయ్య (ప) దామలెటి కోటిస్, తండ్రి వెంకయ్య(ప) పొడపంగి మంగతాయమ్మ, భర్త శ్రీను (ప) Sk మున్నీ, భర్త చౌహాన్ లక్ష్మ బీ (ప) | | | | | |
| 27 | 380 | 0.10 | మెట్ట | పట్టా | కరింగుల శ్రీను, తండ్రి కోటయ్య(అ) కరింగుల ప్రవళిక, భర్త. కరింగుల శ్రీనివాస్ (ప) | 380 | 380 | 382 | 381 | |
| 28 | 381 | 0.0575 | మెట్ట | పట్టా | కాకి వెంకట్ రెడ్డి, తండ్రి. గోపాల్ రెడ్డి (ప&అ) | 381 | 381 | 380 | వాగు | |
| | | 0.0025 | | | యర్రబోయిన సైదులు, తండ్రి బసవయ్య (అ) కుంచం వెంకన్న, తండ్రి సాయిలు (ప) కుంచం మధుసూధన్ తండ్రి సాయిలు (ప) | | | | | |
| 29 | 382 | 0.09 | మెట్ట | పట్టా | కోట శివ రెడ్డి, తండ్రి ప్రభాకర్ రెడ్డి (ప&అ) | 382 | 382 | 345 | 380 | |
| | | 0.18 | | | కరింగుల శ్రీను, తండ్రి. కోటయ్య (అ) కరింగుల ప్రవళిక, భర్త. కారింగుల శ్రీనివాస్ (ప) | | | | | |
| 30 | 450 | 0.16 | మెట్ట | పట్టా | కాకి శ్రీనివాస్ రెడ్డి, తండ్రి రాంరెడ్డి (ప&అ) | 450 | 450 | 451 | 467 | |
| | | 0.01 | | | కాకి విజయ భర్త. లింగా రెడ్డి (ప&అ) | | | | | |
| 31 | 451 | 0.05 | మెట్ట | పట్టా | కాకి శ్రీనివాస్ రెడ్డి, తండ్రి. రాంరెడ్డి (అ) | 451 | 451 | 452 | 450 | |
| | | 0.11 | | | కాకి సంధ్య, భర్త. శ్రీనివాస్ రెడ్డి (ప&అ) | | | | | |
| | | 0.10 | | | కోట ఉపేంద్ర, శ్రీనివాస్ రెడ్డి (అ) | | | | | |
| 32 | 452 | 0.04 | మెట్ట | పట్టా | కాకి శ్రీనివాస్ రెడ్డి, తండ్రి రాం రెడ్డి (ప&అ) | 452 | 452 | 453 | 451 | |
| 33 | 453 | 0.17 | మెట్ట | పట్టా | సంకటండి ఎలమంచి, తండ్రి రాములు (ప&అ) | 453 | 453 | వాగు | 452 | |
| | | 0.03 | | | కొడివెళ్ల నాగమ్మ, భర్త మైసయ్య(ప&అ) | | | | | |
| | | 0.01 | | | కాకి శ్రీనివాస్ రెడ్డి, తండ్రి రాంరెడ్డి (అ) మోత్కూరి వీరన్న, తండ్రి. విశ్వనాదం (ప) | | | | | |
| 34 | 454 | 0.005 | మెట్ట | పట్టా | కాకి శ్రీనివాస్ రెడ్డి. తండ్రి. రాం రెడ్డి (అ) సంకబుడ్డి ఎలమంచి, తండ్రి. రామయ్య (ప) | 454 | 453 | వాగు | 452 | |
| 35 | 455 | 0.005 | మెట్ట | పట్టా | కాకి శ్రీనివాస్ రెడ్డి. తండ్రిరాం రెడ్డి (అ) | 455 | 452 | 453 | 451 | |
| 36 | 464 | 0.02 | మెట్ట | పట్టా | రోడ్డు | 464 | 464 | 467 | 465 | |
| | | 0.065 | | | తెల్ల వీరయ్య, తండ్రి వెంకయ్య (ప&అ) | | | | | |
| | | 0.02 | | | మేడిపల్లి మల్లయ్య, తండ్రి వీరయ్య (ప&అ) | | | | | (కొబ్బరి చెట్టు-1, బావి-1, తాటి చెట్టు-1, వేప చెట్టు-1) |
| | | 0.085 | | | కాకి లింగారెడ్డి, తండ్రి చంద్రారెడ్డి (అ) లింగాల చంద్రకళ, భర్త. దయాకర్ (ప) | | | | | |
| 37 | 465 | 0.0425 | మెట్ట | పట్టా | మేడిపల్లి మల్లయ్య తండ్రి వెంకయ్య (అ) | 465 | 465 | 464 | 550 | |
| | | 0.07 | | | కొడపంగి వెంకన్న, తండ్రి వీరయ్య (అ) | | | | | |
| | | 0.07 | | | కొడపంగి సోమయ్య, తండ్రి వీరయ్య (అ) | | | | | |
| | | 0.0525 | | | బాలగాని మహేందర్, తండ్రి. వెంకటేష్ (అ) | | | | | |
| | | 0.055 | | | బాలగాని లింగయ్య, తండ్రి. వెంకటేష్ (అ) | | | | | |
| 38 | 467 | 0.04 | మెట్ట | పట్టా | కాకి రాం రెడ్డి, తండ్రి. వెంకట్ రెడ్డి (ప&అ) | 467 | 467 | 450 | 464 | పామ్ ఆయిల్ చెట్లు-10 |
| | | 0.22 | | | కాకి లింగారెడ్డి, తండ్రి చంద్రారెడ్డి (ప&అ) | | | | | |
| 39 | 550 | 0.07 | మెట్ట | పట్టా | బాలగాని లింగయ్య, తండ్రి వెంకటేష్ (ప&అ) | 550 | 550 | 464 | 576 | పైపులు -20 |
| | | 0.01 | | | పొడపంగి గురువయ్య, తండ్రి పెద మైసయ్య (అ) పొడపంగి నాగమ్మ, భర్త గురువయ్య (ప) | | | | | |
| | | 0.0525 | | | పొడపంగి వెంకన్న తండ్రి పెద మైసయ్య (అ) పొడపంగి నాగమ్మ, భర్త వెంకన్న (ప) | | | | | |
| | | 0.04 | | | బాలగాని లింగయ్య, తండ్రి వెంకటేష్(ప&అ) | | | | | పైపులు -6 |
| | | 0.04 | | | బాలగాని మహేందర్, తండ్రి వెంకటేష్ (ప&అ) | | | | | |
| | | 0.08 | | | దామలేటి వెంకన్న, తండ్రి వెంకయ్య (ప&అ) | | | | | |
| | | 0.03 | | | చెరువు కాలువ | | | | | |
| 40 | 576 | 0.045 | మెట్ట | పట్టా | పొడపంగి గురువయ్య, తండ్రి పెద మైసయ్య (అ) | 576 | 576 | 550 | 577 | పైపులు -7 |
| | | 0.01 | | | శాయమిలేటి వెంకన్న, తండ్రి. వెంకయ్య (అ) | | | | | |
| | | 0.05 | | | పొడపంగి గురువయ్య, తండ్రి పెద మైసయ్య (అ) బొల్లా పెదరాం రెడ్డి, తండ్రి నర్సయ్య (ప) బొల్ల చిన రాం రెడ్డి, తండ్రి. వీరయ్య (ప) మోత్కూరి సత్యం, తండ్రి. వీరయ్య (ప) పొడపంగి గురువయ్య, తండ్రి పెద మైసయ్య (అ) | | | | | |
| 41 | 577 | 0.0575 | మెట్ట | పట్టా | కోటనారాయణ రెడ్డి, తండ్రి వేల్పద్రయ్య (ప) ఏద వెల్లి కళ్యాణి, భర్త. మహేష్(ప) బొల్లా చినరాంరెడ్డి, తండ్రి ఎల్లయ్య (ప) | 574 | 577 | 576 | 586 | |
| 42 | 585 | 0.0375 | మెట్ట | పట్టా | పెంటి రాములు, తండ్రి నారాయణ (అ) | 585 | 585 | 577 | 591 | |
| 43 | 586 | 0.0525 | మెట్ట | పట్టా | కాసర్ల పాండా రెడ్డి, తండ్రి పెద్ద రామయ్య (ప&అ) | 586 | 586 | 577 | 585 | |
| | | 0.035 | | | కాసర్ల లక్ష్మా రెడ్డి, తండ్రి. పెద రామయ్య (అ) కాసర్ల హేమలత, భర్త. పాండ రెడ్డి (ప) | | | | | |
| | | 0.0425 | | | కాసర్ల పాండా రెడ్డి, తండ్రి. పెద్ద రాం రెడ్డి (ప&అ) | | | | | |
| | | 0.025 | | | పెంటి రాములు, తండ్రి నారాయణ (ప&అ) | | | | | |
| 44 | 591 | 0.01 | మెట్ట | పట్టా | పెంటి రాములు, తండ్రి నారాయణ (అ) | 591 | 585 | 586 | 592 | |
| | | 0.035 | | | కాసర్ల లక్ష్మా రెడ్డి తండ్రి పెద రామయ్య (అ) కాసర్ల పొండారెడ్డి, తండ్రి పెదరామయ్య (ప) నాగిరెడ్డి శైలజ, భర్త. రంగారెడ్డి (ప) | | | | | |
| 45 | 592 | 0.05 | మెట్ట | పట్టా | ఏనుగు సుధారాణి, భర్త సత్యనారాయణ రెడ్డి (ప&అ) | 592 | 592 | 591 | 594 | |
| | | 0.03 | | | కాసర్ల లక్ష్మా రెడ్డి, తండ్రి రామయ్య (అ) | | | | | |
| | | 0.04 | | | ఏనుగు పద్మ, భర్త వెంకట్ రెడ్డి (అ) పొడపంగి శ్రీను, తండ్రి. వెంకటయ్య (ప) పెంటి రాములు, తండ్రి. నారాయణ (ప) | | | | | |
| 46 | 593 | 0.025 | మెట్ట | పట్టా | ఏనుగు పద్మ, భర్త. వెంకట్ రెడ్డి (అ) పెంటి రాములు, తండ్రి. నారాయణ (ప) ఏనుగు సుధారాణి, భర్త సత్యనారాయణ రెడ్డి (ప) | 593 | 595 | 592 | 594 | |
| 47 | 594 | 0.0525 | మెట్ట | పట్టా | పెరుగు మల్లయ్య తండ్రి. పుల్లయ్య (అ) పెరుగు పుల్లయ్య తండ్రి గురుమల్లు (ప) | 594 | 594 | 592 | 596 | |
| | | 0.0025 | | | కాలువ | | | | | |
| | | 0.095 | | | పెరుగు లింగయ్య తండ్రి రామయ్య (ప&అ) | | | | | |
| 48 | 596 | 0.05 | మెట్ట | పట్టా | దుబ్బా ఉపేందర్ రెడ్డి, తండ్రి బిక్షం రెడ్డి (ప&అ) | 222 | 596 | 594 | 217 | |
| 49 | vagu | 0.09 | మెట్ట | ప్రభుత్వ | ప్రభుత్వం | - | - | - | - | వాగు |
| | | 17.32 75 | | | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని దాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) సవరించబడిన భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 ( కేంద్ర చట్టం 30/2013) సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూ యజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, సూర్యాపేట మరియు భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, సూర్యాపేట వారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదేన పని దినములలో కార్యాలయ పని వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, సూర్యాపేట వారు భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, సూర్యాపేట వారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ -12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టటానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, సూర్యాపేట గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేది నుండి ఆ ప్రకటన ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు / అమ్మకాలు /తాకట్లకు మొదలగు లావాదేవీల చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన భూ యజమానులు ఏద్దైనా అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ - 15 ప్రకారంజిల్లా కలెక్టర్, సూర్యాపేట / భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, సూర్యాపేట గార్లకు ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినములలోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకముగా తెలియజేయవలసి యున్నది.

సం/-
భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, సూర్యాపేట

సం/-
అదనపు కలెక్టర్, సూర్యాపేట

సం/-
జిల్లా కలెక్టర్, సూర్యాపేట.

DIPR RO NO. 988/LA/PP/Advt/Pub/2025-26

# భారత్‌పై మళ్లీ సుంకాల కత్తి

భారత్ నుంచి దిగుమతులపై ఇప్పటికే 50 శాతం సుంకాలు విధిస్తున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాను ఆశించిన వాణిజ్య ఒప్పందాన్ని సాధించలేకపోయారు. ఆ తదుపరి కూడా తెరవెనుక, బాహాటంగా పలు దఫాలు చర్చలు జరిగాయి. ఒప్పందం దాదాపు తుది రూపానికి వచ్చినట్లు ఇరుపక్షాలు ఉన్నతాధికారులు చెప్పినప్పటికీ అది సంతకాల బల్లవద్దకు రాలేదు. అంటే అమెరికా వ్యవసాయోత్పత్తులకు భారత్ మార్కెట్‌ను మరింత బార్లా తెరిచే అంశంపై అమెరికా కోరుతున్నంతగా భారత ప్రభుత్వం లొంగుబాటు ప్రదర్శించలేదని విదితమవుతున్నది. అంతర్జాతీయ న్యాయసూత్రాలకు బదులు ఇతర దేశాలను బెదిరించి లొంగదీసుకునే విధానాన్ని తన విదేశాంగవిధాన సూత్రంగా మార్చిన అధ్యక్షుడు ట్రంప్ గత సంవత్సరకాలమంతా దిగుమతి సుంకాలను ఆయుధంగా ఉపయోగించి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను కుదిపివేశారు. నూతన సంవత్సరం ఆరంభంలో ఇతర దేశాల్లోని వనరులను కొల్లగొట్టేందుకై ప్రత్యక్ష సైనిక దురాక్రమణకు పాల్పడే విధానానికి తెరలేపి వెనిజులా అధ్యక్షుడు మదురో దంపతులను బందీలుగా అమెరికా తీసుకువచ్చి 'నార్కో టెర్రరిజం' ఆరోపణతో కేసుమోపి న్యూయార్క్ కోర్టుముందు హాజరు పరిచారు. మదురో ఆ ఆరోపణను తిరస్కరించారు. వెనిజులా సుప్రీంకోర్టు ఆదేశంపై అధ్యక్ష బాధ్యతలు చేబట్టిన ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ తాము చెప్పినట్లు నడుచుకోకపోతే మరోసారి దాడి చేయాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరిక జారీ చేశారు. అంతేనా? సామ్రాజ్యవాద దురహంకారంతో 'ప్రపంచ పోలీసు', 'ప్రపంచ న్యాయాధిపతి' పాత్రలను తనకుతాను ప్రదర్శిస్తున్న ట్రంప్ క్యూబా, కొలంబియా, డెన్మార్క్‌లకు హెచ్చరిక జారీ చేశాడు. డెన్మార్క్ భూభాగమైన గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామన్న ఉద్దేశాన్ని పునరుద్ఘాటించాడు. మత్తు పదార్థం కొకైన్ ఎగుమతి చేస్తున్నట్లు ఆరోపిస్తూ, కొలంబియాపై సైనిక చర్య తప్పదన్నారు. ఇతర దేశాల ఖనిజ సంపదను కొల్లగొట్టే ఉద్దేశ్యంతో తప్పుడు ఆరోపణలతో కయ్యానికి కాలుదువ్వుతున్న డోనాల్డ్ ట్రంప్ దురహంకారం పేట్రేగిపోతున్నది. ఒకవైపు శాంతి ప్రవక్తలా ఫోజు పెడుతూ గాజా, లెబనాన్, ఇరాన్‌లపై ఇజ్రాయెల్ సాగిస్తున్న విధ్వంస బాంబుదాడులను సమర్థిస్తున్న ఈ పెద్ద మనిషి నిజ స్వరూపం నగ్నంగా బయటపడింది. ఇరాన్ అణుశక్తి స్థావరాలపై ఇజ్రాయెల్‌తోపాటు అమెరికా విమానాలు కూడా బాంబులు వేశాయి. అంతర్జాతీయ అభిప్రాయం మాత్రమే అతని అహంకారం దించగలుగుతుంది. ప్రపంచంపై పెత్తనం కోసం దురాక్రమణ యుద్ధాలకు దిగిన అమెరికన్ అధ్యక్షులందరూ ఘోరంగా ఓటమి పొందిన చరిత్రను ట్రంప్ మరిచిపోయినట్లున్నారు.

రెండోవైపున, రష్యా–ఉక్రేన్ యుద్ధాన్ని ముగింపుజేస్తున్నట్లు ప్రకటిస్తూ, ట్రంప్ రష్యాకు వ్యతిరేకంగా యూరప్ మిత్రుల ఒత్తిళ్లకు తలొగ్గటంవల్ల జెలెన్స్కీ తోక జాడిస్తున్నాడు. రష్యాను దెబ్బతీసే లక్ష్యంలో వారందరూ ఒకటే. రష్యా యుద్ధ కృషిని దెబ్బతీసే పేరుతో ఇ.యు. అనేక ఆర్థిక ఆంక్షలు విధించగా, రష్యా ఆయిలు దిగుమతి చేసుకుంటున్న భారత్, చైనాలపై ట్రంప్ సుంకాల యుద్ధానికి దిగారు. ఆశించిన ఫలితం రాలేదు.

భారత్‌ను ఆసియాలో చైనాకు వ్యతిరేకంగా వ్యూహాత్మక భాగస్వామిగా పరిగణిస్తున్న ట్రంప్ తమ షరతులపై వాణిజ్య ఒప్పందంకోసం భారత్‌నుంచి దిగుమతులపై 25 శాతం, తమ ఆదేశం పాటించకుండా రష్యానుంచి క్రూడ్ కొనుగోలు చేస్తున్నందుకు మరో 25శాతం సుంకాలు విధించారు. 50 శాతం సుంకాలు విధించబడిన దేశాలు బ్రెజిల్, భారత్ మాత్రమే. ఈ రెండు పెద్ద దేశాలు – రష్యా, చైనాలతో పాటు బ్రిక్స్ సభ్యదేశాలు. కాబట్టి ట్రంప్ కోపకారణాన్ని ఊహించుకోవచ్చు.


తమ ఆయిలు అవసరాల్లో 75 శాతం వరకు దిగుమతులపై ఆధారపడిన భారతదేశం ఏ ఒక్క దేశంపైనా ఆధారపడకుండా 'వ్యూహాత్మక స్వాతంత్ర్యం' పాటిస్తూ అమెరికా సహా పలుదేశాలనుంచి దిగుమతులు చేసుకుంటున్నది. రష్యా నుండి కొనుగోలుపై అమెరికా హెచ్చరిక తదుపరి దిగుమతి క్రమంగా తగ్గించింది. అయితే రష్యా–ఉక్రేన్ మధ్య ట్రంప్ శాంతి ఒప్పందం కుదుర్చుతారని, 25శాతం సుంకం ఎత్తివేస్తారని భారత ప్రజలు ఆశిస్తున్న తరుణంలో, శాంతి ఒప్పందం సాధించలేని తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవటానికన్నట్లు, రష్యా నుంచి గత నెలలో దిగుమతి సాకుగా చూపి త్వరలోనే భారత్ సరకులపై సుంకం మరికొంత పెంచుతానని చెప్పటం ట్రంప్ దుర్నీతికి నిదర్శనం. 'ప్రధాని మోదీ మంచి మిత్రుడే – అయితే మాట వినటం లేదన్న' దుగ్ధతో ట్రంప్ బ్లాక్ మెయిల్‌కు ఒడిగడుతున్నారు. ఇది గర్హనీయం.



## సిఎం సిద్ధకు డికె శుభాకాంక్షలు

**కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధ రామయ్య ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేసినందుకు ఆయనకు నా శుభాకాంక్షలు. మా మధ్య ఎలాంటి గందరగోళం లేదు . మీడియానే గందరగోళం సృష్టిస్తోంది. కర్ణాటకలో అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా దేవరాజ్ అర్స్ రికార్డును సమంచేసిన సిద్ధ రామయ్యకు అభినందనలు. ఆయనకు విజయం కలగాలని కోరుకుంటున్నా.**

- కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్



## భౌతిక, ఖగోళ శాస్త్రాలకు పునాదులు వేసిన గెలీలియో

*1610 జనవరి 07న, గెలీలియో బృహస్పతి లేదా జుపిటర్ గ్రహం యొక్క నాలుగు అతిపెద్ద చంద్రులను తన తొలి సారి గుర్తించాడు. ఈ ఆవిష్కరణ సౌర వ్యవస్థపై మన అవగాహనను విప్లవాత్మకంగా మార్చి వేసింది. 1785లో ఇదే రోజున ఫ్రాన్స్ గ్యాస్ బెలూన్ని ఉపయోగించి మొట్టమొదటి మానవ సహిత విమానయానం చేయడం కూడా జరిగింది, ఇది విమానయాన చరిత్రలో ఒక మైలురాయిని సృష్టించింది.*

*ఆధునిక విజ్ఞాన శాస్త్ర పితామహుడు: గెలీలియో గెలీలీ యొక్క ప్రధాన ఆవిష్కరణలు శాస్త్రీయ పద్ధతికి మార్గదర్శకత్వం వహించడమే కాకుండా ఆధునిక భౌతిక శాస్త్ర నియమాలను (పడిపోయే వస్తువుల ధర్మాలు, భ్రమణాలు, జడత్వం, లోలకం సూత్రాలు వంటివి), భూమి యొక్క కక్ష్య, సూపర్ నోవా, చంద్రుని ఉపరితల పరిశీలనలు, శని గ్రహ వలయాలు, బృహస్పతికి సంబంధించిన చంద్రులు, శుక్రుని పదబంధాలు, సూర్యుడి మచ్చలు వంటి టెలిస్కోపిక్ ఆవిష్కరణలతో విప్లవాత్మకమైన ఖగోళ శాస్త్రాన్ని స్థాపించడం, అదే సమయంలో సూర్య కేంద్రిత సౌరమండల నమూనాను సమర్థించడం, అప్పటికి ఉన్న భూమి కేంద్రీకృత దృక్పథానికి బదులుగా పాలపుంతలో సూర్య కేంద్రీకృత సౌర వ్యవస్థను నిరూపించడం జరిగింది. సాంప్రదాయ తత్వ శాస్త్రంపై ప్రయోగాలు, ఆధారాలను నొక్కి చెప్పడం, జ్ఞానాన్ని ఎలా అనుసరించాలో ప్రయోగాత్మకంగా రుజువు చేసి తెలిపినందున గెలీలియోను 'ఆధునిక విజ్ఞాన శాస్త్ర పితామహుడు (ఫాదర్ ఆఫ్ మాడ్రన్ సైన్స్)' అని సగర్వంగా పిలుస్తారు.*

*గెలీలియో లేకుండా సైన్స్ ప్రస్తావన ఊహించడం కష్టం. తన శాస్త్రీయ నియమాలను ప్రయోగాత్మకంగా నిరూపించిన మొదటి వ్యక్తి ఆయన. భౌతిక శాస్త్రంతో పాటు ఖగోళ శాస్త్ర రంగాలను స్థాపించడంలో ఆయన గొప్పగా దోహదపడ్డారు. ఇటలీలోని పిసాలో ఫిబ్రవరి 15, 1564న జన్మించి 1842 వరకు దాదాపు 78 ఏండ్ల పాటు జీవించారు. ఆయన పునరుజ్జీవనోద్యమ కాలంలో పలు పరిశోధనలు చేశారు. సూర్యకేంద్ర నమూనాను ప్రతిపాదించినందుకు కాథలిక్ చర్చి నుండి ప్రతికూలతను ఎదుర్కొన్నప్పటికీ, గెలీలియో కృషి భవిష్యత్ శాస్త్రవేత్తలను ప్రభావితం చేస్తూనే ఉంది, కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం కూడా చేస్తున్నది.*

***(07 జనవరి జూపిటర్ గ్రహం చుట్టూ ఉపగ్రహాలను కనుగొన్న రోజు సందర్భంగా)***

# ఐక్య కార్మికోద్యమం నేటి అవసరం



**చలసాని వెంకట రామారావు**
9490952093
ఎఐటియుసి ఎపి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు

1970 సంవత్సరం భారతదేశ తొలి కేంద్ర కార్మిక సంఘం ఎ.ఇ.టి.యు.సి. చీలికకు గురై సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సి.ఇ.టి.యు.) స్థాపన జరిగింది. 1960 దశకంలో భారత కార్మిక వర్గం అనేక చీలికలకు గురైంది. సోషలిష్టు యూనిటీ సెంటర్ (ఎస్.యు.సి) అస్థిత్వంలోకి వచ్చాక ఒక చీలిక ఏర్పడి యు.టి.యు.సి. (లెనిన్ సారణి) అనే సంస్థ ఏర్పడింది. సోషలిస్టు పార్టీలో వచ్చిన చీలిక వలన హెచ్ . ఎం . ఎస్. నుండి చీలిన గ్రూప్ హెచ్.ఎం.కె.పి. ఏర్పాటు చేసింది. 1964లో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన విభేదాల కారణంగా భారత కమ్యూనిస్టు పార్టీ రెండుగా చీలి సి.పి.ఐ.(ఎం) ఏర్పడింది. 1967లోసి.పి.ఐ.(ఎం) సైతం మరోసారి చీలికకు గురై సి.పి.ఐ.(ఎం.ఎల్) పార్టీల ఆవిర్భావం మొదలైంది. సిపిఐ.లో 1964 చీలిక వల్ల ఉభయ పార్టీలు తొలిరోజుల్లో శత్రు వైఖరితో వ్యవహరించాయి. వారిమధ్య స్నేహపూరిత వాతావరణం కు బదులు పరస్పర దాడులతో రాజకీయ సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ స్థితిలో సైతం 1967 నుండి 1970 వరకు సి.పి.ఐ., సి.పి.ఐ.(ఎం) పార్టీలు తమ కార్మిక సంఘం ఎ.ఐ.టి.యు.సి. లో ఐక్యంగా కలిసి పనిచేశారు. ఈ నేపథ్యంలో ఇతర కార్మిక సంఘాలు చీలికకు గురికావటం, ఎ.ఇ.టి.యు.సి.లో తమ రాజకీయ ఆధిపత్యం నెలకొల్పుకోవటంలో విఫలమైన సి.పి.ఐ.(ఎం) తమ స్వీయ రాజకీయ అనుబంధానికి అనుగుణమైన మరో కేంద్ర కార్మిక సంఘాన్ని నిర్మించాలని భావించింది. సి.పి.ఐ. (ఎం) రాజకీయ పరమైన నిర్ణయం మేరకు 1970 ఏప్రియల్ 9,10 తేదీలలో గోవాలో ఒక సదస్సును నిర్వహించి ఒక పోటీ నూతన కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక ఆహ్వాన సంఘాన్ని జ్యోతిబసు, మనోరంజన్ రాయ్ లు అధ్యక్ష, కార్యదర్శులుగా ఏర్పాటు చేశారు. ఆ మేరకు 1970 మే 28–30 తేదీలలో కలకత్తాలో మహాసభ నిర్వహించారు. ఈ మహాసభ ద్వారా సి.ఐ.టి.యు. స్థాపన జరిగింది.

1964 భారత కమ్యూనిస్టు పార్టీలో చీలిక అనంతరం ఎ.ఐ.టి.యు.సి.లో పట్టు సాధించాలని సి.పి.ఐ(ఎం) విశ్వప్రయత్నం చేసింది. 1964 చీలికకు ముందు – తర్వాత అంటే 1957 నుండి 1973 వరకు ఎ.ఐ.టి.యు.సి.కి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కామ్రేడ్ ఎస్.ఎస్. మిరాజ్ కర్, కామ్రేడ్ ఎస్.ఎ. డాంగే వ్యవహరించారు. చీలిక సమయంలో ఎస్.ఎస్. మిరాజ్ కర్ సి.పి.ఐ.(ఎం)లోకి వెళ్ళారు. డాంగే మాత్రు సంస్థ సి.పి.ఐ.లోనే ఉన్నారు. వీరిరువురు బొంబాయి కార్మిక ఉద్యమ నిర్మాణంలో కాకలు తీరిన యోధులు. మిరాజ్ కర్ బొంబాయి నగర మేయర్‌గా పనిచేస్తే, డాంగే పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు. వీరిరువురి నాయకత్వంలో దేశ కార్మిక వర్గం ఎన్నో సమరశీల పోరాటాలను నిర్వహించింది. ఎన్నో త్యాగాలు చేసింది. వీరి కాలంలో భారత కార్మికవర్గం దేశ పెట్టుబడిదారీ బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా కార్మిక హక్కులకోసం అలు పెరగని పోరాటాలు చేసింది. 1968 సెప్టెంబరు 19 నుండి 25 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సమ్మె చేశారు. ఈ సమ్మెలో ఎ.ఐ.టి.యు.సి. సంపూర్ణంగా పాల్గొని మద్దతు ఇచ్చింది. ఈ సందర్భంగా జరిగిన పోలీసు కాల్పులలో 15 మంది చనిపోయారు. వందల మంది గాయపడ్డారు. 48 వేలమంది తాత్కాలిక ఉద్యోగులను తొలగించారు. పదివేల నుండి కోర్టు విచారణ ఎదుర్కొన్నారు. 1969 ఆగష్టు 19న ప్రభుత్వ 'కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకంగా' 60 లక్షలమంది ఉద్యమంలో పాల్గొన్నారు. దీని ప్రభావంతో ప్రభుత్వం లొంగివచ్చి 1970 ఏప్రిల్‌లో మూడవ వేతన సంఘాన్ని నియమించింది. సి.పి.ఐ.లో చీలిక తరువాత 1966లో 14 లక్షల మంది కార్మికులు సమ్మెలు చేశారు. 1 కోటీ 38 లక్షల 50 వేల పని దినాల నష్టం జరిగింది. 1967లో 15 లక్షల కార్మికులు సమ్మెలు చేస్తే 1 కోటీ 72 లక్షల పని దినాల నష్టం జరిగింది. 1968లో 17 లక్షల మంది సమ్మెలు చేస్తే 1కోటీ 72 లక్షల 50 వేల పని దినాల నష్టం జరిగింది. ఈ సమ్మెలలో ఇంజనీరింగ్, నూలు, బట్టల పరిశ్రమ, బొగ్గు గనులు, జనపనార, రసాయన, విద్యుత్‌శక్తి, రోడ్డు రవాణా, నౌకా రవాణా, ఓడరేవులు, నౌకా నిర్మాణ పరిశ్రమలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు. కార్మికులలో ఐక్యత, పోరాట పటిమ నానాటికి పెరిగింది. వివిధ వర్గాల కార్మికుల మధ్య అపూర్వ సంఘీభావం వెల్లివిరిసింది. దీనికి పూర్వమే కాంగ్రెసు పార్టీ రెండుగా చీలిపోయింది. మితవాదులకు, కాంగ్రెసులోని అభ్యుదయ వాదులకు మధ్య పోరుసాగింది. దీని ప్రభావం కూడా భారత కార్మిక వర్గంపై పడింది. ఈ నేపథ్యంలో ఎ.ఐ.టి.యు.సి.ని చీల్చి తమ స్వీయ రాజకీయ సంస్థను స్థాపించాలని సి.పి.ఐ.(ఎం) భావించింది. ఇది భారత కార్మిక వర్గానికి తీరని నష్టాన్ని కలిగించింది.




ఈ స్థితిలో ఎ.ఐ.టి.యు.సి. 28 వ జాతీయ మహాసభ 1970 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు గుంటూరులో జరిగింది. ఈ మహాసభలో తమ వారెవరూ పాల్గొన వద్దని సి.పి.ఎ.(ఎం) పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. కానీ సి.పి.ఐ.(ఎం), కేంద్ర నాయకత్వ స్థానంలో ఉండి, ఎ.ఐ.టి.యు.సి అధ్యక్షులుగా ఉన్న ఎస్.ఎస్.మిరాజ్‌కర్ తను పార్టీ ఆదేశాలను ధిక్కరించి మహాసభకు హాజరయ్యారు. తిరిగి ఎ.ఐ.టి.యు.సి జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైనారు. కామ్రేడ్ మిరాజ్‌కర్ ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో చీలికను తీవ్రంగా వ్యతిరేకించారు. మాతృసంస్థను వదిలేది లేదని కరాఖండిగా ప్రకటించి మహాసభలో పాల్గొన్నారు. దీనితో మిరాజ్‌కర్‌ను సి.పి.ఐ(ఎం)నుండి బహిష్కరించారు. ఎ.ఐ.టి.యు.సి తొలి నుండి ట్రేడ్ యూనియన్లు రాజకీయపక్షాల నుండి స్వతంత్రంగా వ్యవహరించాలని, ఏ రాజకీయ పార్టీ ఆదేశాలకు లోబడి ఉండరాదని భావించింది. రాజకీయాలు ఉన్నా ప్రజాస్వామ్యయుతంగా ఉండాలని భావించారు.

ఎ.ఐ.టి.యు.సి చీలినప్పటికీ 1974 ఏప్రిల్ 9న జరిగిన 20లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె, 1974 మే 8 నుంచి 20రోజులపాటు సాగిన 20లక్షల మంది రైల్వే ఉద్యోగుల సమ్మెలోను ఎ.ఐ.టి.యు.సి కీలక భూమిక నిర్వహించింది. అనేకమంది అరెస్టు చేయబడ్డారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోయారు. దీనికి నిరసనగా ఎ.ఐ.టి.యు.సి 1974 నవంబరు 20న పార్లమెంటు ముందు రోజంతా ధర్నా నిర్వహించింది. 1970 చీలిక తరువాత సైతం దేశవ్యాపితంగా అసంఖ్యాక సమ్మె పోరాటాలలో ఎ.ఐ.టి.యు.సి ప్రముఖ పాత్ర వహించింది. కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సి.అచ్యుత మీనన్ 1970 గ్రాట్యుటీ చట్టాన్ని తీసుకువచ్చారు. కేరళ తరహా గ్రాట్యుటీ చట్టం డిమాండ్ వల్ల 1972లో కేంద్ర ప్రభుత్వం గ్రాట్యుటీ చట్టం తీసుకువచ్చింది. 1969లో బ్యాంకుల జాతీయకరణకు ఎ.ఐ.టి.యు.సి, ఎఐబిఇఎల నాయకత్వం ఎంతో పోరాట స్ఫూర్తిని ప్రదర్శించి విజయం సాధించింది. గుత్త పెట్టుబడిదారుల ఎదురుదాడిని ఎదుర్కొని ఎ.ఐ.టి.యు.సి పెద్ద ఎత్తున సమ్మెలు, లాకౌట్లు జరిగాయి. రెండు కోట్ల పనిదినాల నష్టం జరిగింది. 1971లో ఇందిరాగాంధీ ఘనవిజయం తర్వాత సైతం కార్మిక పోరాటాలను కొనసాగించింది.

వాస్తవాలు ఇలా ఉంటే సి.ఐ.టి.యు జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా 'ప్రజాశక్తి' పత్రిక 'సి.ఐ.టి.యు. ఆవిర్భావం' అంటూ రచయిత పేరు లేకుండా ఒక వ్యాసం ప్రచురించింది. అందు లో ఎ.ఐ.టి.యు.సిపై విషం కక్కింది. ఒక ప్రక్కన తమ మహాసభలకు ఎ.ఐ.టి.యు.సి ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్‌కౌర్ సౌహార్ద సందేశం ఇవ్వటానికి వస్తున్న నేపథ్యంలో ఆ రకమైన వ్యాసం ప్రచురించటం సంస్కారయుతం కాదు. ప్రస్తుతం దేశంలో కార్మికవర్గం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నది. పోరాడి సాధించిన హక్కులను కోల్పోతున్నది. ఐక్య కార్మికోద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళే క్రమంలో వారి మహాసభ ఐక్య కార్మికోద్యమానికి పిలుపు ఇవ్వవలసిన సందర్భంలో ఈ రకమైన వ్యాసం ప్రచురించటం ఆక్షేపణీయం. ఇది కార్మికవర్గ ఐక్యతకు ఏ రకంగానూ దోహదం చెయ్యకపోగా విచ్ఛిన్నం చేస్తుంది. దురదపుడితే మీరు గోక్కోండి. ఇతరులను గోకకండి.

ఇక విషయానికి వస్తే ''తాటి చెట్టు ఎందుకు ఎక్కావురా అంటే దూడ మేత కోసం'' అన్నట్లు కార్మికవర్గ ఐక్యత కోసం చీలిక అవసరమైందట...రివిజనిజం ప్రబలిపోయి, ఎ.ఐ.టి.యు.సి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందట... వీరు అర్జంటుగా మిలిటెంట్ పోరాటాలు చేసి కార్మికరాజ్యం స్థాపించటానికి ఎ.ఐ.టి.యు.సి.ని చీల్చామని ప్రగల్భాలు పలికారు. చీలిక ద్వారా వీరు సాధించిన శ్రామిక రాజ్యం ఎక్కడ ఉందో చెబితే బాగుండేది. ఎ.ఐ.టి.యు.సి. యొక్క పెట్టుబడిదారీ అనుకూల విధానాలను ఇంకేమాత్రం భరించలేక చీలికకు వెళ్ళామంటున్నారు. ఎప్పుడైనా ఎ.ఐ.టి. యు.సి వేదికలపై ఈ అంశాలను చర్చించారా? ఐక్య కార్మికోద్యమాన్ని నిట్టనిలువునా చీల్చి, చీల్చిన పాపాన్ని మూటగట్టుకుని ఏమి సాధించారో చెప్పాలిగదా? చీలిక వల్ల కార్మికవర్గం ఇప్పటికే చాలా నష్టపోయింది. దాని నుంచి ఎలా బయటపడాలి, ఐక్య ఉద్యమాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్ళాలి అనే విషయం ఇప్పుడు చర్చనీయాంశమైతే దానికి ప్రాసంగికత ఉంటుంది. ఐక్య పోరాటాలు నిర్వహిస్తున్న ప్రస్తుత తరుణంలో సోదర సంఘాల పట్ల అసమంజసమైన, కాలం చెల్లిన విమర్శలు చేయటం మంచిది కాదు. ప్రస్తుతం రాజకీయ నేపథ్యంలో ఐక్య కార్మికోద్యమమే మనకు శరణ్యం. అందుకు అరమరికలు లేకుండా కృషి చేద్దాం.

# ప్రపంచ పోటీని ఎదుర్కొనేందుకు డ్యూయల్ డిగ్రీ కోర్సులు

నిన్నటి కంప్యూటర్‌నానో యుగం దాటుతూ నేడు డిజిటల్ ఎఐ యుగంలోకి వేగంగా అడుగులు వేస్తూ ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చాం. అంతర్జాల సంకేతాలు అందని ప్రపంచ నరుడు కనిపించడం లేదు. వసుదైక కుటుంబ భావనలు విస్తరిస్తున్నాయి. యువత నైపుణ్య రెక్కలతో ప్రపంచమంతటా ఎగురుతున్నారు. ఒకే సబ్జెక్ట్‌ను ఎంచుకొని చదవడానికి బదులుగా ఏకకాలంలో సమాంతరంగా రెండు లేదా అంతకన్న ఎక్కువ కోర్సులు చేయడం సర్వసాధారణం అయ్యింది. విద్యా సంస్థల్లో సాంప్రదాయ కోర్సులు చేయడంతో పాటు ఆన్లైన్ కోర్సులు, ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రాల్లో కోర్సులు చేస్తూన్న నవ యువత తక్కువ సమయంలో ఎక్కువ కోర్సులు చేయడానికి యుజిసి కూడా వెసులుబాటు కల్పించడం హర్షదాయకం. ఒకనాడు ప్రతి విద్యార్థి సీనియర్ సెకండరీ దశ తర్వాత తను ఎంచుకున్న సబ్జెక్టో డిగ్రీ, పిజి, పిహెచ్‌డి వరకు పూర్తి చేసి ఉద్యోగ ఉపాధులు పొందారు. నేటి పోటీ ప్రపంచంలో అదనపు అర్హతలు, అవసర నైపుణ్యాలు, విభిన్న అంశాల్లో పరిజ్ఞానాలు పొందడం లాంటి అవకాశాలకు రెక్కలు తొడుక్కుంటూ ఆకర్షణీయ ఉద్యోగ అవకాశాలను చేజిక్కించుకుంటున్నారు. కామర్స్ విద్యార్థి డాటా అనాలిసిస్, ఆర్ట్స్ విద్యార్థి డిజిటల్ నైపుణ్యాలు, ఇంజనీరింగ్ విద్యార్థి ఫైనాన్స్‌మెనేజ్‌మెంట్ కోర్సులను ఏకకాలంలో చేయడం సర్వసాధారణం అయ్యింది.

**డ్యూయల్ డిగ్రీ కోర్సులకు పెరుగుతున్న ఆదరణ:**

ఏకకాలంలో రెండు లేదా అంతకన్న ఎక్కువ కోర్సులను చేయడాన్ని డ్యుయల్ డిగ్రీ పద్ధతిగా యుజిసి అనుమతించడం జరిగింది. యుజిసి నియమనిబంధనల ప్రకారం ఏకకాలంలో రెండు ఫుల్‌టైమ్ కోర్సులు(వేరు వేరు టైం టేబుల్‌తో) లేదా ఒక ఫుల్‌టైం కోర్సులతో పాటు మరో ఆన్లైన్/దూరవిద్య కోర్సు లేదా రెండు ఆన్లైన్/దూరవిద్య కోర్సులను చేయడానికి వెసులుబాటు కలిగింది. యుజిసి అనుమతించడంతో నేడు డ్యూయల్ డిగ్రీ కోర్సులు చేయడం సర్వసాధారణం అయ్యింది. డ్యూయల్ డిగ్రీ కోర్సులు చేయడం వల్ల తక్కువ కాలంలో ఎక్కువ జ్ఞానాన్ని లేదా అవసర నైపుణ్యాలను పొందడంతో యువత విజ్ఞాన సముపార్జనకు వైవిధ్యభరిత దారులు తెరుచుకున్నాయి.

**డ్యూయల్ డిగ్రీ కోర్సులకు రెక్కలు:** డ్యూయల్ డిగ్రీ పద్ధతిలో మనం చేయవలసిన డిగ్రీ కోర్సులను ఎంపిక చేసుకోవడం అత్యంత ప్రధానమని తెలుసుకోవాలి. సైన్స్ విద్యార్థి తను చేస్తున్న డిగ్రీతో పాటు డాటా సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్, స్టాటిస్టిక్స్, పర్యావరణ విజ్ఞానం, అదనపు స్కిల్స్ పొందడం లాంటివి చేయవలసి వస్తున్నది. కామర్స్ విద్యార్థి ఎకనమిక్స్, ఫైనాన్స్, బిజినెస్ అనాలిసిస్, ఎంబిఏ, కార్పొరేట్, బ్యాంకింగ్ లాంటి కోర్సులు చేయడం కనీస అర్హత అవుతున్నాయి. హుమానిటీస్ విద్యార్థి ఏకకాలంలో జర్నలిజం, పబ్లిక్ పాలసీ, సైకాలజీ, డాటా అనాలిసిస్, డిజిటల్ మీడియా లాంటి డ్యూయల్ డిగ్రీ కోర్సులు చేస్తున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు మేనేజమెంట్, ఎకనమిక్స్, ఎంబిఏ, ఎంటర్‌ప్రైనర్‌షిప్, ఐపి కోర్సులు, హెచ్‌ఆర్/లీడర్‌షిప్ కోర్సులు చేయడం సాధారణం అయ్యింది. మనం చేస్తున్న ప్రధాన కోర్సుతో పాటు తత్సమాన స్కిల్ ఆధార కోర్సులు, టెక్నికల్ కోర్సుతో మేనేజ్‌మెంట్ కోర్సులు, థియరీ కోర్సులతో అప్లికేషన్ ఆధార కోర్సులు చేయడం నేడు పెరిగిపోయింది.

**ప్రాధాన్యం కలిగిన డ్యూయల్ డిగ్రీ కోర్సులు:** నేడు వివిధ యూనివర్సిటీలు, సంస్థలు ఆఫ్లైన్, ఆన్లైన్, ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ పద్ధతులు నవ యువతకు వరంగా మారాయి. తక్కువ ఖర్చు, తక్కువ సమయంలో పలు డ్యుయల్ డిగ్రీ కోర్సులను చేస్తున్న యువత తమ ఉద్యోగ అవకాశాలను పలు రెట్లు పెంచుకుంటున్నారు. నేడు అత్యున్నత ఐఐటిల నుంచి సాధారణ యూనివర్సిటీలు లేదా ఓపెన్ యూనివర్సిటీల వరకు అన్ని సంస్థలు డ్యూయల్ డిగ్రీ కోర్సులను యువతకు అందుబాటులో ఉంచాయి. నేడు డ్యూయల్ డిగ్రీ వేదికగా లీడర్షిప్, కన్సల్టేషన్, ఫైనాన్స్, టెక్నాలజీ, పబ్లిక్ పాలసీ లాంటి రంగాలతో ఆకర్షణీయ ఉద్యోగ అవకాశాలు పెరిగాయని గమనించాలి. మనంచేస్తున్న కోర్ సబ్జెక్ట్ కోర్సులతో పాటు సమాంతరంగా మనకు అవసరమైన మరో కోర్టును ఎంపిక చేసుకొని పూర్తి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. బిటెక్‌తో బిబిఏ/బిఏ, బికాం తో సిఏ, బిఏతో సైన్స్ లేదా కామర్స్ కోర్సులు, ఎల్ఎల్‌బితో బిబిఏ/బికామ్, కోర్ డిగ్రీతో పాటు ఎంబిఏ చేయడానికి యువత ముందుకు రావాలి. మన కెరీర్ ముందుకు సాగడానికి, మన ప్రతిభను సానబెట్టుకోవడానికి, ఉద్యోగాలు చేస్తూనే అదనపు అర్హతలు పొందడానికి, నూతన టెక్నాలజీ లేదా నైపుణ్యాలను పొందడానికి, ప్రపంచ పోటీని తట్టుకొని సగర్వంగా నిలవడానికి డ్యూయల్ డిగ్రీ కోర్సులు ఉపయోగపడతున్నాయని గమనించి, ఆ దిశగా వడివడిగా అడుగులు వేయాలని కోరుకుందాం. ఒక వ్యక్తి విజ్ఞాన నైపుణ్య శక్తి కలిగిన వ్యవస్థగా రూపాంతరం చెందడానికి డ్యూయల్ డిగ్రీ పద్ధతులను సద్వినియోగం చేసుకుంటూ యువభారతం నైపుణ్యభారతంగా మారాలి.

**మధుసూదన్‌రెడ్డి బుర్ర,**
9949700037

# చదువే కాదు...ఆటలూ ముఖ్యమే

భాషలు, ఆటలు, పండుగలు ఇలా ప్రతి విషయంలో తెలంగాణ రాష్ట్రానికి వైవిధ్యమైన గుభాళింపు కనిపిస్తుంది. మన సంస్కృతి సంప్రదాయాలపరంగా తెలంగాణ గొప్పగా ఉండడానికి ప్రాచీన ఆటలు ఎంతగానో దోహదం చేశాయి. కాలం అనేక మార్పులను తీసుకువస్తుంది. ఆ మార్పులకు అనుగుణంగా మన జీవన విధానాల్లో కూడా మార్పులు వస్తుంటాయి. ఆధునిక ధోరణులకు అలవాటుపడుతున్న నేటి సమాజం అనాదిగా వస్తున్న ప్రాచీన ఆటలను మరచి పోతున్నారు. ఆట అంటే క్రికెట్ మాత్రమే అన్నట్లుగా తయారవుతున్నారు. మన ఆటలు పిల్లల్లో శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయి. ఒకరికొకరు సహకరించుకొని ఐక్యతను పెంచేవిగా ఉంటాయి. స్నేహాలను పెంచి, మరచిపోలేని బాల్యపు జ్ఞాపకలను మిగిలిస్తాయి. ఆటలు శారీరక దృఢత్వంతోపాటు, సామాజిక నైపుణ్యాలను పెంపొందిస్తాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి, ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి మరియు జట్టుగా పనిచేయడాన్ని నేర్పుతాయి. ఇది మొత్తం వికాసానికి చాలా ముఖ్యమైనది. అలాగే మెదడులో డోపమైన్ వంటి మంచి అనుభూతి కలిగించే రసాయనాలను విడుదల చేస్తాయి, ఇది ఆనందాన్ని కలిగిస్తాయి.



టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత పిల్లలు స్మార్ట్ ఫోన్ లోని గేమ్స్ కే పరిమితమవ్వడం మనందరం చూస్తూనే ఉన్నాం. ఇలా స్మార్ట్ ఫోన్‌కు బానిసలైన పిల్లలు అనేక శారీరక రుగ్మతలతో సతమతమవుతున్నారనేది వాస్తవం. ఐదు సంవత్సరాల క్రితం ప్రజల జీవితాలను అతలాకుతలం చేసిన మహమ్మారి కొవిడ్ ఈ వాడకాన్ని మరింత పెంచింది అనడం అంగీకరించాల్సిన సత్యం. మా చిన్నతనంలో పాఠశాల నుండి వచ్చిన తరువాత వెంటనే సమవయస్సుల పిల్లలతో కలిసి సరదాగా ఆడుకుని ఇంటికి వచ్చేవారం. శారీరక శ్రమ వల్ల రాత్రి ఒళ్లు తెలియకుండా నిద్రపోయేవాళ్ళము. కానీ నేటి ఆధునిక జీవన శైలిలో పిల్లలు స్మార్ట్ ఫోన్ లకు బందీలుగా మారడం ఆందోళన కలిగిస్తున్న అంశం. ఎంతసేపు చదువులు, ర్యాంకుల కోసం పరుగులు తీయడమే తప్ప వాళ్ల యొక్క శారీరక, మానసిక ఎదుగుదలను పట్టించుకోకపోవడం దురదృష్టకరం. శారీరక దృఢత్వాన్ని పెంచేందుకు ఆటలు ఎంతగానో దోహదపడతాయి. అలాంటి ఆటలను పిల్లలకు దూరం చేయడం ఎంతవరకు సమంజసమో తల్లిదండ్రులు ఒకసారి ఆలోచించుకోవాలి. చదువు ద్వారా నే భవిష్యత్తులో స్థిరపడతారు అనే భ్రమలోంచి తల్లిదండ్రులు బయట కు రావాలి. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ఉన్నత చదువులు చదవకపోయినా క్రికెట్ ఆటలో మేటిగా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న ఉదంతాలు కోకొల్లలు. పిల్లలకు ఆసక్తి ఉన్న క్రీడలలో వారిని ప్రోత్సహించాలి. వారికి సరైన మార్గదర్శకత్వం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన, ఉపాధ్యాయులపైన ఉన్నది. ప్రభుత్వాలు కూడా క్రీడల పట్ల శ్రద్ధ వహించాలి.

ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలి. నూతన పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సందర్భంలో పాఠశాలకు ఆటస్థలం ఉందా, లేదా అన్న అంశాన్ని పరిశీలించాలి. తెలంగాణాలో మరుగున పడుతున్న చిన్ననాటి ఆటలైన చిర్రగోనె, కోతి కొమ్మచ్చి, గోలీలాట, చెడుగుడు తదితర ఆటలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిది.

**సుధాకర్.ఎ.వి** 9000674747



## గురుకుల విద్యార్థినిలకు ఫుడ్ పాయిజన్‌కి కారకులైన
# వైస్ ప్రిన్సిపల్ అరుణనీ సస్పెండ్ చేయాలి

విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలి

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు

**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ :** మహ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అరుణ నిర్ల క్ష్యంతో పాఠశాల విద్యార్థినులు దాదాపు 20మందికి పైగా తీవ్రమైన అస్వ స్థతకు, వాంతులు, విరోచనాలకు గురయినారని, నిర్లక్ష్యంతో గురుకుల విద్యార్థినిల జీవితాలతో చెలగాటమాడుతున్న వైస్‌ప్రిన్సిపల్ అరుణను తక్ష ణమే సస్పెండ్ చేయాలని, విద్యార్థినిలకు ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు డిమాండ్ చేశారు. నంచర్ల సాంఘిక సంక్షేమ గురుకులంలో ఫుడ్ పాయిజన్ సంఘ టన నేపథ్యంలో మంగళవారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ ఎఫ్) ప్రతినిధి బృందం నంచర్ల గురుకుల పాఠశాలను సందర్శించి విద్యా ర్థులను పరామర్శించారు. అనంతరం ఫుట్ పాయిజన్ సంఘటన నేప థ్యంలో విచారణ నిమిత్తం గురుకుల స్కూలుకు వెళ్ళన డిసిఒ వాణికి సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని బాధ్యత రహితంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థినీల జీవితాలతో చెలగాటమాడుతున్న వైస్ ప్రిన్సిపల్ అరుణని తక్షణమే సస్పెండ్ చేయాలని ఎఐఎస్ఎఫ్ నేతలు వినతిపత్రాన్ని అందజేశారు. నంచర్ల గురుకుల సంఘటనలపై తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, చర్యలు తీసుకోకుంటే ఈ సమస్యపై ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా ప్రత్యేక కార్యచరణకు దిగుతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి లక్ష్మణ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శేఖర్, నరేష్, ధర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** మండలంలోని కల్వ కోల్ గ్రామానికి చెందిన జింకలి ఆంజనేయులు జీవనోపాధికోసం హైదరబాద్‌కు వెళ్లి అనారోగ్య కారణాలతో ఆంజనేయులు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కల్వకోల్ గ్రామ సర్పంచ్ బంత్రోతు శ్రీనివాసులు మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేసి కుటుంబా నికి భరోసానిచ్చారు. ఆర్థికసాయం అందజేసినవారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి తలారి వెంకటస్వామి, చటమోని వెంకట స్వామి, పుట్ట ఈశ్వరయ్య, సోమిశెట్టి ప్రదీప్‌శెట్టి, వెంకటేష్, నూనె వెంక టేష్, బిజెపి నాయకులు అమ్మపల్లి మల్లేష్, చాకలి మద్దిలేటి, బినమోని శ్రీరాములు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కల్వకుర్తి పట్టణపరిధి లోని విద్యానగర్‌కాలనీలో ఇళ్లపైనున్న హైటెన్ష న్‌వైర్ల సమస్య గురించి శాసనసభలో ప్రస్తావిం చిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీని వాస్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మె ల్యేగా కసిరెడ్డినారాయణరెడ్డి ఎన్నికైన తర్వాత విద్యానగర్‌లో ఇళ్లపైనున్న హైటెన్సన్ విద్యుత్‌వైర్ల సమస్యగురించి గతంలో కల్వకుర్తి పర్యటనకు విచ్చేసిన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు కాలనీ వాసుల సమస్యను వివరించి వినతిపత్రం అందించగా త్వరితగతిన సమ స్యను పరిష్కరించేలా చూడాలని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సంబం ధితశాఖకు పంపించినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. 20సంవత్సరాలుగా కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను సభ దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషిచేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## గుట్టను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ :** కల్వకుర్తి మండలం పంజుగుల రెవెన్యూ గ్రామపరిధిలోని తుర్కలపల్లి గ్రామపంచాయతీకి చెందిన సర్వేనెంబర్ 522లో 50 ఎకరాలలో ఉన్న గుట్టను అన్యాక్రాంతం కాకుండా కాపాడా లని కోరుతూ తుర్కలపల్లి గ్రామసర్పంచ్ వంగూరు లతాశేఖర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో వార్డుసభ్యులు గ్రామస్తులతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. 60 సంవత్సరాలనుండి రైతులు కూలీలు గొర్రెల కాపరులకు ఈగుట్ట ఎంతో జీవనాధారంగా ఉందని అన్యాక్రాంతమవుతున్న గుట్టను కాపాడాలంటూ వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నో ఏళ్లుగా జీవనాధారంగా ఉన్న గుట్టను ఇతరులకు కేటాయించడం సరైందికాదని వారు అసహనం వ్యక్తంచేశారు. మాగ్రామ పంచాయతీ గ్రామ కంఠంభూమిని ఇతరులకు కేటాయిస్తే ఊరు కునే ప్రసక్తిలేదని, గుట్ట అన్యాక్రాంతంకాకుండా అడ్డుకునేందుకు అమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామచంద్రమ్మ, వార్డుసభ్యులు, గ్రామస్తులు వెంకటయ్య, రమేష్ పాల్గొన్నారు.

## ఏజేన్సీ పేరుతో వంచనకు గురవుతున్న నల్లమల ప్రజలు

దశాబ్దం నుంచి సర్పంచ్‌లు లేని ఐదు గ్రామాలు

**ప్రజాపక్షం/అచ్చంపేట :** నల్లమలలోని అమ్రాబాద్ మండలంలో ట్రైబల్ ఏజేన్సీపేర వంచనకు గురవుతున్నామని అమ్రాబాద్ మండల ప్రజలు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. గత 50 సంవత్సరాలక్రితం అమ్రాబాద్ మండలం అడవిప్రాంతంలో ఉండటంతో కేవలం చెంచులుమాత్రమే ఎస్‌టిలుగా పరి గణించేవారు. వారు అడవులలో ఉండి అడవిని రక్షిస్తూ అడవి ఫలాలతోనే బ్రతుకుదెరువు సాగిస్తున్నందున అడవి ప్రాంతవాసులుగా గిరిజనులుగా పేరు వచ్చింది. ప్రస్తుతం అమ్రాబాద్ మండలంలో రెసిడెన్షియల్, ఐటిఐ, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు ఉండి మరో కులుమనాలిలా చక్కటి వాతావరణం ఉంటుందన్నారు. అయితే ఏజేన్సీ అనేపేరుతో ఇక్కడి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలులేవని, భూములుకూడా రిజిస్ట్రేషన్‌కాకుండా నిషేదిత ప్రాంతంగా ఉందన్నారు. అమ్రాబాద్ మండ లంలో కొన్ని గ్రామాలలో ఒకటిరెండు కుటుంబాలు ఉంటే వారికి సర్పంచు పదవులు లభిస్తున్నాయని , మిగతావారికి పదవులు లభించడం లేదన్నారు. 10 సంవత్సరాలనుండి తెలుగుపల్లి, కుమ్మరోనిపల్లి, తుర్కపల్లి గ్రామాలలో ఎస్‌టిలులేక సర్పంచులు లేరని ఆ ఐదు గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అమ్రాబాద్ మండలాన్ని ఏజేన్సీ పరిధినుంచి ఎత్తివేసి అందరికి అభివృద్ధి ఫలాలు అందేవిధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## తుది ఓటర్ జాబితా రూపకల్పనలో..
# రాజకీయ పార్టీల సహకారం అవసరం

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను



**ప్రజాపక్షం/నారాయణపేట :** ఎలాంటి తప్పి దాలు లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. మంగ ళవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పన పై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధు లతో అదనపు కలెక్టర్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్టుకు సంబంధించి అభ్యంతరాల పై చర్చిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత, ఖచ్చితత్వం ప్రజాస్వామ్యా నికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొల గించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణా త్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల పై అభ్యంత రాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని నాలుగు (నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూరు) మున్సిపాలిటీలలో అన్ని వార్డులకు సంబంధించిన వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు లిస్టును ప్రచురించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని, ఏ చిన్న పొరపాటు లేని తుది ఓటరు జాబితాను రూపొందించడంలో అన్ని పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నారాయణపేట మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, మక్తల్ కమిషనర్ శ్రీ రాములు, కోస్గి కమిషనర్ నాగరాజు, మద్దూరు కమిషనర్ శ్రీకాంత్, కలెక్ట రేట్ సీ సెక్షన్ అధికారినిలు జయసుధ, రాణి దేవి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిని ధులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మహబూబ్ నగర్‌లో మెగా జాబ్ మేళా

**ప్రజాపక్షం/మహబూబ్ నగర్ :** హెచ్‌సిఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మన మహబూబ్ నగర్ జిల్లాలో హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్ రంగంలో నిర్వహి సుస్తున్న కార్యక్రమం కోసం 2025–2026 విద్యా సంవత్సరంలో ఎంపిసి ,బైపిసి, సిఈసి, హెచ్ఈసి అండ్ ఓకేషనల్ లో పూర్తి చేసి, 75 శాతం మొత్తం మార్కులు సాధించిన విద్యార్థులకు ఈనెల జనవరి 7 న ఫాతిమా విద్యాలయం పాఠశాల, క్రిస్టియన్‌పల్లి మహబూబ్ నగర్‌లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి కౌసర్ జహాన్ తెలిపారు. అర్హులైన విద్యార్థులు పదో తరగతి మెమో, ఇంటర్ మార్క్ షీట్, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోటో, ఆండ్రాయిడ్ ఫోన్ తో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్ 8317638406,7981834205 లో సంప్రదించాలని ఆమె ఈ ప్రకట నలో సూచించారు.



## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేత

**ప్రజాపక్షం/మాగనూర్ :** మండల పరిధిలోని నేరడగం గ్రామ హైస్కూల్లో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్టు నేరాడగం సర్పంచ్ దాసరి వెంకటమ్మ అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల చదువుల్లో రాణించాలి, అలాగే క్రీడాలో కూడా రాణించాలని అన్నారు. పిల్లలకు శారీరక వ్యాయమం మానసిన ఉల్లాసానికి దారితీస్తుందన్నారు. విద్యార్థులందరూ క్రీడల్లో రానించి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయి కు ఎంపిక కావాలని ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడారు. తదనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం గురించి వివరాలు తెలుసుకొని మధ్యాహ్నం భోజనం గురించి వివరాలు తెలుసుకొని మధ్యాహ్నం భోజనం వర్కర్స్ తో మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎం. రవి రాజా, వార్డు సభ్యులు డి. ప్రకాష్, వెంకటేష్, హై స్కూల్ హెచ్ఎం రాజేష్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## ఈద్గా మంజూరుకు ఎమ్మెల్యే మెఘారెడ్డి హామీ

**ప్రజాపక్షం/పెబ్బేరు :** ఈద్గా మంజూరు చేయాలని కోరిన పెబ్బేరు మండల అయ్యవారిపల్లి గ్రామ మైనార్టీ సోదరులు. పెబ్బేర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ముస్లిం మైనార్టీలకు ఈద్గాహ్ లేదు. గత కొన్నేళ్లుగా మసీదులోనే ప్రార్థనలు చేసుకోవడం జరుగుతుంది. కావున అందుకుగాని మన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఈద్గా మరియు ఐమాక్స్ లైట్లు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించడం జరిగింది. ఎమ్మెల్యే స్పందిస్తు తక్షణమే మంజూరు చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. మైనార్టీ పెద్దలు మరియు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మేఘారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అయ్యవారిపల్లి గ్రామ సర్పంచు అస్కాని కురుమూర్తి, మరియు ముస్లిం మైనార్టీ సోదరులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలో హౌసింగ్ బోర్డు ద్వారా
# 111 ఎల్‌ఐజి ఫ్లాట్ల కేటాయింపు

పూర్తి పారదర్శకతతో లాటరీ నిర్వహణ

హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నగరంలో అత్యంత డిమాండ్, ఖరీదైన ప్రాంతంగా పేరుగాంచిన గచ్చిబౌలిలో, హౌసింగ్ బోర్డు 12 ఏళ్ల అనంతరం 111 ఎల్‌ఐజి ఫ్లాట్లను కేటాయించి అల్పాదాయ వర్గాల సొంతింటి కలను నిజం చేసింది. ఈ ఫ్లాట్లకు సంబంధించి లాటరీ ప్రక్రియను మంగళవారం నిర్వ హించింది. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతం మాట్లాడుతూ అర్హులైన వారికి మాత్రమే ఫ్లాట్లు కేటా యించేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ ఫ్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయిస్తే ప్రభుత్వానికి భారీ ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, అల్పాదాయ వర్గాలకు లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో మార్కెట్ ధరల కంటే తక్కువ ధరకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సుదీర్ఘ కాలం తర్వాత అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి పెద్ద సంఖ్యలో దరఖా స్తులు అందాయని తెలిపారు. ఒక్కో ఫ్లాట్‌కు సగటున 25 దర ఖాస్తుల చొప్పున మొత్తం 2,685 దరఖాస్తులు రావడం, నగ రంలో అఫర్డబుల్ హౌసింగ్‌కు ఉన్న డిమాండ్‌ను ప్రతిబింబి స్తోందన్నారు. దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం లాటరీ నిర్వహించామని, అందువల్ల ప్రక్రియ కొంత ఆలస్యమైనప్పటికీ పూర్తి పారదర్శకతను పాటించామని చెప్పారు. నెలకు రూ.50 వేల లోపు ఆదాయం, సొంత ఇల్లు లేకపోవడం, నగరంలో నివాసం ఉండటం వంటి ప్రమాణాల ఆధారంగా అర్హులను ఎంపిక చేసి లాటరీ నిర్వహించామని వివరించారు. మధ్యాహ్నం 4 గంటలకు ప్రారంభమైన లాటరీ ప్రక్రియను రాత్రి 8 గంటలలోపు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి బ్లాక్‌కు సంబంధించి అర్హుల వివరాలు, కేటాయించిన ఫ్లాట్ నంబర్లను బహిరంగంగా ప్రకటిస్తూ లాటరీ ద్వారా ఎంపిక చేశామన్నారు. లాటరీ నిర్వహణ కేంద్రంలో సాధారణ ప్రజల సమక్షంలో ప్రక్రియ సాగింది. ఈ కార్యక్రమాన్ని యూట్యూబ్ సహా ఇతర సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయడంతో పాటు, ఎల్‌ఈడి స్క్రీన్‌ల ద్వారా ప్రత్య క్షంగా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. లాటరీ నిర్వహణ తీరుపై దరఖాస్తుదారులు సంతృప్తి వ్యక్తం చేయగా, ఫ్లాట్లు పొందిన వారు తమ ఆనందాన్ని అధికారులతో పంచుకున్నారు. లాట రీలో ఫ్లాట్లు రాని దరఖాస్తుదారులు చెల్లించిన లక్ష రూపా యల ఈఎండి మొత్తాన్ని జనవరి 10 తర్వాత తిరిగి చెల్లించ నున్నట్లు చెప్పారు. జనవరి 8న వరంగల్‌లో, జనవరి 10న ఖమ్మంలో ఎల్‌ఐజి ఫ్లాట్లకు లాటరీ ప్రక్రియ పూర్తయ్యాక ఈఎండి రిఫండ్ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఉన్నతాధికారులు సి.వి. రమణారెడ్డి, ఎస్. విమల, అంకం రావు, వి. వాసు పాల్గొన్నారు.

## 42 మంది నైజీరియన్ల డీపోర్టేషన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** డ్రగ్స్ కేసులతో సంబంధం ఉన్న 42 మంది నైజీరియన్లను మంగ ళవారం ప్రభుత్వం డీపోర్టేషన్ చేసింది. డ్రగ్స్ అమ్ముతూ పట్టుబడ్డ 42 మంది నైజీరియన్లును 4 నెలల పాటు డిప్యూటేషన్ సెంటర్‌లో పెట్టారు. వీరందరిని ఈగల్ టీం అధికారులు నైజీరియా పంపించారు. తెలంగాణలో డ్రగ్స్, మానవ అక్రమ రవాణాపై ఈగల్ ఫోర్స్ కఠిన చర్యలు తీసుకుంటుందని అధికారులు పేర్కొన్నారు.




వాహనాల తనిఖీ సమయంలో మరణించిన హోంగార్డు కుటుంబానికి రూ.38 లక్షల చెక్కును తన కార్యాలయంలో అదనపు డిజిపి స్వాతిలక్రా అందజేశారు. ఈ మొత్తాన్ని యాక్సిస్ బ్యాంక్ తన పాలసీ ప్రకారం అందజేసింది.

## 'భవిష్యత్ కార్యాచరణ' ఖరారుకు
# జాగృతి స్టీరింగ్ కమిటీ

తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి కార్యవర్గంలో తీర్మానం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలైన నీళ్లు,నిధులు, నియామకాలు, 12 ఏళ్లలో ఏ మేరకు సాకార మయ్యాయి.?,ఇంకా చేయాల్సిన పనులను నిర్ధా రించేందుకు వేర్వేరు కమి టీలు వేయాలని తెలం గాణ జాగృతి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. రాష్ట్ర బడ్జెట్,ఉపాధి, నీటిపారుదల ఆరోగ్యం, న్యాయ, మహిళా సాధికారిత, కార్మిక సంక్షేమం, ఎస్‌సి, ఎస్‌టి, బిసి,ఎంబిసి, మైనార్టీ,ఎక్స్ సర్వీస్ మెన్ సంక్షేమం సహా వివిధ రంగాల్లో అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ లను ఏర్పాటు చేశారు. భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేసేందుఉ జాగృతి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత అధ్యక్షతన మంగళ వారం జాగృతి విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గం, అనుబంధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు. ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలు అంశాలపైన చర్చించారు. 19 ఏళ్లుగా తెలంగాణ సాంస్కృతిక వికాసం, పునరుజ్జీవం,చారిత్రక వైభ వాన్ని కాపాడేందుకు, కార్మికులు, కర్షకులు, వివిధ ప్రజల సంక్షేమం కోసం సేవలందించిన తెలంగాణ జాగృతి భవిష్యత్ లో ఎలాంటి రూపంలో సేవలం దించాలనే అంశంపైనా సమావేశంలో చర్చించారు. తెలంగాణ జాగృతి రానున్న రోజుల్లో ప్రజలకు ఎలాంటి సేవలందించాలి?, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భించిన తర్వాత ప్రస్తుత రోజు వరకు ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పులు వచ్చాయి?, ప్రజలు ఏం కోరుకుంటు న్నారు.. ఏ రూపంలో జాగృతి సేవలు అవసరం అని భావిస్తున్నారో ప్రజాస్వామిక పద్ధతిలో అభిప్రా యాలు సేకరించాలని సమావేశంలో తీర్మానం చేశారు. అన్ని పరిణామాలను పరిగణలోకి తీసు కొని సంపూర్ణంగా అధ్యయనం చేసి ఈ నెల 17 స్టీరింగ్ కమిటీకి నివేదిక ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. కాగా జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీరింగ్ కమిటీలో సీనియర్ జర్నలిస్టులు సయ్యద్ ఇస్మాయిల్, లోక రవిచంద్ర, జాగృతి సీనియర్ నాయకురాలు మంచాల వరలక్ష్మి ని సభ్యులుగా నియమించారు.

## తిరుప్పరన్‌కుండ్రం దీపంపై
# కింది కోర్టును సమర్థించిన మదురై ధర్మాసనం

డిఎంకె ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళేఅవకాశం

**మదురై :** తిరుప్పరన్‌కుండ్రం కొండపై దర్గా సమీ పంలో దీపం వెలిగించేందుకు అనుమతి ఇస్తూ ఏకసభ్య న్యాయమూర్తి ఇచ్చిన వివాదాస్ప ఉత్త ర్వులను మదురైలోని మద్రాసు హైకోర్టు ధర్మా సనం సమర్థించింది. దీంతో డిఎంకె ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళతామన్న సంకేతాలు ఇచ్చింది. ఈ కొండపై ఉన్న శిలాస్తంభం హిందువుల శిలా స్తంభమని, ఆ స్తంభం శ్రీసుబ్రమణ్యస్వామి ఆల యానికి చెందినదేనని ధర్మాసనం స్పష్టం చేసింది. సుబ్రమణ్యస్వామి ఆలయ గర్భగుడిలోని విగ్రహ మూర్తికి ఈ దీపస్తంభం ఎదురుగా లేదని, అక్కడి నుండి చూస్తే దీపం కనిపించడంలేదు గనుక ఈ దీపాన్ని వెలిగించవద్దని ఆగమశాస్త్రం చెబుతోం దని ప్రభుత్వం వాదించిందని, కానీ ఈ వాదనను ప్రభుత్వం స్పష్టమైన ఆధారాలతో రుజువు చేయలే కపోయిందని ధర్మాసనం తప్పుపట్టింది. తిరుప్పర న్‌కుండ్రం కొండపై దీపం వెలిగించే సంప్ర దాయం దేవస్థానం యాజమాన్యానికో, ప్రభుత్వా నికో పరిమితమైన విషయం కాదని, ఇది ప్రజలకు సంబంధించిన విషయమని పేర్కొంది.

దేశస్థానం పరిధిలో ఉన్న ప్రాంతంలో నిర్మితమై ఉన్న దీపశిలాస్తంభం దగ్గరకు వెళ్ళి దీపం వెలిగిం చేందుకు దేవస్థానం ప్రతినిధులను అనుమతించ డానికి ఒక శక్తిమంతమైన ప్రభుత్వం భయప డటం నమ్మశక్యంగా లేదని పేర్కొంది. ఏడాదిలో ఏదో ఒక్కరోజున దీపం వెలిగించినంత మాత్రాన శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని తమిళ నాడు డిఎంకె ప్రభుత్వం, దర్గా ప్రతినిధులు చేసిన వాదనలు హాస్యాస్పదమైనవని జస్టిస్ జి.జయచం ద్రన్, జస్టిస్ కె.కె.రామకృష్ణన్‌లతో కూడిన డివిజ నల్ బెంచ్ కొట్టిపారేసింది. దర్గా సమీపంలో ఉన్న దీపస్తంభం వద్ద దీపం వెలిగిస్తే ప్రజాశాంతికి విఘాతం కలుగుతుందని తమిళనాడు ప్రభుత్వం వాదించింది. బహుశా ఒకవేళ అలా జరిగితే జరగ వచ్చు, కానీ అలాంటి ఆందోళనకు ప్రభుత్వం అస్కారం కలిగిస్తేనే ఆందోళన ఏర్పడుతుంది, ఏ రాష్ట్రం కూడా తన రాజకీయ అజెండాను, ప్రయో జనాలను సాధించుకోవడంకోసం ఆ స్థాయికి వెళ్ళి అడ్డుపడవద్దని మేం ప్రార్థిస్తున్నాం అని ధర్మాసనం పేర్కొంది. మదురైలో ఈ తిరుప్పరన్ కుండ్రం కొండ ఉంది. ఏటా కార్తీకమాసంలో ఈ కొండపై దీపం వెలిగిస్తారు. కానీ అక్కడ కొండపై దర్గాకు 15 మీటర్ల సమీపంలో ఉన్న దీపస్తంభంపై కూడా దీపం వెలిగించేందుకు అనుమతి ఇవ్వా లని కోరుతూ గత ఏడాది పిటిషనర్ రామ రవికు మార్ కోర్టు ఆశ్రయించారు.

కాగా మదురై ధర్మాసనం ఇచ్చిన తీర్పును తమిళ నాడు సహజవనరుల మంత్రి ఎస్.రేగుపథి తప్పు పట్టారు. ఈ విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్ళే హక్కు ప్రభుత్వానికి ఉందని అన్నారు. దీపస్తం భంపై ఇప్పటివరకూ ఎప్పుడూ దీపం వెలిగించిన సాక్ష్యాధారాలు లేనప్పుడు కొత్త సంప్రదాయాన్ని ఎందుకు ప్రవేశపెట్టాలని ఆయన ప్రశ్నించారు. దేవస్థానం ప్రతినిధులు దీపస్తంభంపై తప్పకుండా దీపాన్ని వెలిగించాలని హైకోర్టు తన ఉత్తర్వులో స్పష్టం చేసింది. ''దీనికి అదనంగా పురాతన వస్తు వులు, పురాతత్వ ప్రదేశాలు, శిథిలాల చట్టం, నిబంధనల ప్రకారం ఈ కొండపై ఉన్న పురాతన ప్రాంతాన్ని కాపాడేందుకు పురావస్తుశాఖ తగిన జాగ్రత్తలు కూడా తీసుకోవాలని ధర్మాసనం ఆదే శించింది.

కార్తీకదీపోత్సవంనాడు (నవంబరు,డిసెంబరు) దేవస్థానం ప్రతినిధుల బృందం ఈ దీపస్తంభంపై దీపం వెలిగించింది. ఐతే దేవస్థానం ప్రతినిధుల వెంట సాధారణ ప్రజలు వెళ్ళకూడదని కూడా ధర్మాసనం తెలియజేసింది. జిల్లా కలెక్టరు, పురావ స్తుశాఖాధికారులు, పోలీసులు సమన్వయంతో ఈ విషయాన్ని పర్యవేక్షించాలని కోరింది. పిటిషనర్ రామ రవికుమార్ ఈ తీర్పుపట్ల హర్షం ప్రకటిం చారు. సాక్షాత్తూ ఆ మురుగన్ (దేవుడు) భక్తులు సాధించిన విజయమని అన్నారు. బిజెపి కూడా ఈ తీర్పును స్వాగతించింది.

## గ్రీన్‌లాండ్ ఆక్రమణపై యూరప్ నేతల వెనుకంజ

డేనిష్ ప్రధానమంత్రి వాదనకే మద్దతు

బెర్లిన్: వ్యూహాత్మకంగా గ్రీన్‌లాండ్ తమకే కావాలని, దానిని ఆక్రమించుకుంటామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను సమర్థించేందుకు యూరప్‌లో చాలామంది నాయకులు వెనుకంజ వేశారు. ఫ్రాన్స్,జర్మనీ, టలీ,పోలెండ్, స్పెయిన్, యునైటెడ్ కింగ్డమ్ దేశాల నాయకులు అందరూ గ్రీన్‌లాండ్ సార్వభౌమాధికారాన్ని కాపాడేవిషయంలో డేనిష్ ప్రధానమంత్రి మెట్టే ఫ్రెడరిక్సన్ వాదనతో గొంతు కలిపారు. డెన్మార్క్ రాజ్యాంలో గ్రీన్‌లాండ్ ఒక స్వయంపాలిత ప్రాంతంగా ఉంది. గ్రీన్‌లాండ్ అక్కడి ప్రజలదేనని, ఈ ప్రాంతంపై అక్కడి ప్రజలకే పూర్తి హక్కులు ఉంటాయని పలువురు యూరోపియన్ నాయకులు పునరుద్ఘాటిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఫ్రెడరిక్సన్ చేసిన హెచ్చరికను పట్టించుకోకుండా వైట్‌హౌస్‌లో ఉన్న డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టీఫెన్ మిల్లెర్ తాజాగా మరో ప్రకటన చేస్తూ, గ్రీన్‌లాండ్ అమెరికాలో ఒక భాగంగా ఉండాల్సిందేనన్నారు. గ్రీన్‌లాండ్‌ను గనుక అమెరికా తన అధీనంలోకి తీసుకుంటే నాటో సైనిక కూటమికి ఇక కాలం చెల్లినట్లే అవుతుందని మెట్టే ఫ్రెడరిక్సన్ తీవ్ర హెచ్చరిక చేశారు. ఈ హెచ్చరికను స్టీఫెన్ మిల్లెర్ పట్టించుకోలేదు. గ్రీన్‌లాండ్ ప్రధానమంత్రి జెన్స ఫ్రెడరిక్ నీల్సన్, ఇతర యూరప్ నాయకులతో డేనిష్ ప్రధానమంత్రి ఫ్రెడరిక్సన్ ఉమ్మడిగా ట్రంప్ డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ చేసిన ప్రకటనను మిల్లెర్ సిఎన్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తిరస్కరించారు.

''మా అధ్యక్షుడు చాలా నెలలుగా ఈ విషయంలో స్పష్టమైన అభిప్రాయంతో ఉన్నారు. అమెరికా సంపూర్ణ భద్రతలో గ్రీన్‌లాండ్ ఒక భాగంగా ఉండాల్సిందే'' అని మిల్లెర్ ప్రకటించారు. గ్రీన్‌లాండ్ ప్రాంతం వనరుల పరంగా ఎంతో సంపద్వంతమైనది, అక్కడ అపారమైన ప్రకృతి సంపద ఉంది. చైనా,రష్యా, ఉత్తర కొరియాలను ఎదుర్కోవడానికి అత్యంత వినాశకరమైన భారీ ఆయుధాలను మోహరించి ఉంచడానికి వ్యూహాత్మకంగా ఆ ప్రాంతం తమ అధీనంలోనే ఉండాలని ట్రంప్ వాదిస్తున్నారు. భౌగోళికంగా ప్రపంచంలోని అతిపెద్ద ఆర్కిటిక్ దీవి గ్రీన్‌లాండ్ ప్రాంతం ఉత్తర అమెరికాలో ఉన్నప్పటికీ, సాంస్కృతికంగా, చారిత్రకంగా, సాంఘికంగా యూరప్ దేశాలతోనే ఆ ప్రాంతానికి అనుబంధం పెనవేసుకుపోయింది. అందువల్ల ఈ విషయంలో యూరప్ దేశాల నాయకుల అనుమతి, అంగీకారం కూడా చాలా ముఖ్యమైన విషయం. గ్రీన్‌లాండ్‌లో 57,000 మంది ప్రజలు నివసిస్తున్నారు. గ్రీన్‌లాండ్ రక్షణ, విదేశీవిధాన నిర్ణయమంతా డెన్మార్ రాజ్య అధీనంలో ఉన్నప్పటికీ 1979 నుండీ గ్రీన్‌లాండ్ స్వయం పాలిత ప్రాంతంగా కొనసాగుతోంది.

## అమరచింత పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

**ప్రజాపక్షం/వనపర్తి :** వనపర్తి జిల్లాలో పోలీస్ మౌలిక వస తుల బలోపేతానికి కీలక అడుగు వేస్తూ, మంగళవారం రోజు జిల్లా ఎస్పీ సునీతరెడ్డి అమరచింత పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణం కొరకు పోలీస్ స్టేషన్ కు అనువైన, విస్తార మైన ప్రభుత్వ భూమిని గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారిం చారు. అమరచింత పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం కోసం సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయాలని, సంబంధిత ఎమ్మార్వో ద్వారా వెంటనే సర్వే నిర్వహించాలని జిల్లా ఎస్పీ సూచించారు. స్థల విస్తీర్ణం, రహదారి అనుసంధానం, ప్రజలకు సులభంగా చేరుకునే విధానం, భవిష్యత్తులో భవన విస్తరణకు అవకాశం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని సర్వే నివేదిక సిద్ధం చేయా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటే శ్వరరావు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, స్వాతి, పోలిసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం
Telugu National Daily
హైదరాబాద్
బుధవారం
07-01-2026
www.prajapaksham.in





## పెంటయ్య మృతికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి సంతాపం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు గోద పెంటయ్య గుండెపోటుతో మృతి చెందగా వారి పార్థివదేహాన్ని సిపిఐ జాతీయ సమితి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి సందర్శించి అరుణ పతాకాన్ని కప్పి పూలమాలవేసి నివాళుల ర్పించారు. పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పెంటయ్య తన తండ్రి వారస త్వాన్ని నమ్ముకొని సిపిఐ పార్టీలో అనేక సంవత్సరాలు క్రియాశీల కార్యక ర్తగా పనిచేసి మరణించడం అనేది బాధాకరమని అన్నారు. అదేవిధంగా ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత, గోద పెంటయ్య మృతదే హంపై పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఐ నాయకులు కురిమిద శ్రీనివాస్ కళ్లెం కృష్ణ, ఏశాల అశోక్ పేరబో యిన మహేందర్, చెక్క వెంకటేష్, ఎండి ఇమ్రాన్, కల్లేపల్లి మహేందర్, బబ్బూరి శ్రీధర్, పేరబోయిన పెంటయ్య, గాదగాని మాణిక్యం, పేరబోయి న బంగారు, గోరేటి రాములు, కొల్లూరు రాజయ్య, మర్రిగూడెం సర్పంచ్ బోదాసు స్వప్న జగన్ పూలమాలలు వేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన సిపిఐ రాజీలేని పోరాటాలు



**ప్రజాపక్షం/నల్లగొండ :** ఖమ్మం జిల్లాలో ఈనెల 18నజరిగే సిపిఐ శతజ యంతి ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బబ్బు వీరస్వామి,పట్టణ కార్య దర్శి కర్ర సైదిరెడ్డిలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యా లయం మగ్ధూమ్ భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం బహిరంగ సభ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ కాన్పూర్ లో డిసెంబర్ 25, 1925సంవత్సరంలో ఆవిర్భావించి పేద ప్రజల పక్షాన రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వి. లెనిన్, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యా దయ్య, ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం నందం, మదార్, బొగరి రాంకోటి, యూసుఫ్, యాదగిరి, అక్కలయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం తగదు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్మికుల త్యాగాలతో నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడం తగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 18న ఖమ్మంలో జరిగే భారీ బహి రంగ సభ గోడపత్రికను మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడారు. లక్షలాది మందితో జరిగే బహిరంగ సభకు 40 ప్రపంచ దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, మండల సమితి సభ్యులు ఎండి.సయీద్, వలపట్ల వెంకన్న, దాసర్ల దుర్గమ్మ, ఎస్‌కె.షమీం, బంటు రాజేశ్వరి, బుచ్చయ్యలు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలతోనే బలోపేతం

### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**ప్రజాపక్షం/నల్లగొండ:** ప్రజా పోరాటాతోనే పార్టీ బలోపేతం అవుతుందని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు.మంగ ళవారం స్థానిక ఏంఎస్ గార్డె న్‌లో సిపిఎం పార్టీ జిల్లా విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేయా లని, ముఖ్యంగా ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించాలని కోరారు.గత సర్పంచ్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ఏకమై కమ్యూనిస్టు నాయకులను ఓడిం చారని చూసిన ప్రజల అండతో అనేకచోట్ల గెలిచారని గుర్తు చేశారు. డబ్బు, మద్యంతో మభ్యపెట్టిన నిజమైన ప్రజా నాయకులకు గెలిపించారని చెప్పారు.పదవులు ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేం దుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో,దేశంలో పేదవారికి అన్యాయం చేసే విధంగా విధానాలు తీసుకొస్తున్నారని వీటిని తిప్పుకొట్టేం దుకు ప్రజా ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈఈమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,ష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం,పాలడుగు నాగార్జున,కందాల ప్రమీల పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌తో మరింత అభివృద్ధి



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** రానున్న నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ని కలలో కాంగ్రెస్ జెండా ఎగ రాలని పట్టణ కాంగ్రెస్ అధ్య క్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా చేయడంతో మంగళవారం పట్ట ణంలోని గడియారం సెంటర్లో పార్టీ శ్రేణులు మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఫోటో ఫ్లక్సీ కి పాలాభిషేకం చేసి బాణసంచి కాల్చి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పట్టణాన్ని కార్పొరేషన్ గా చేయడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేషన్ కావడంతో పట్టణ అభి వృద్ధికి ఎక్కువ నిధులు వస్తాయని దీంతో అన్ని వ్యాపార వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# మహానగరంగా నల్లగొండ

### కార్పొరేషన్‌తో పెరగనున్న డివిజన్లు.. మారనున్న హద్దులు..

### మహానగరంగా అప్‌గ్రేడ్ చేస్తూ తెలంగాణ శాసనసభబిల్లు ఆమోదం

### పంతం నెగ్గించుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ:** నల్లగొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ (మహానగరం)గా అప్‌గ్రేడ్ చేస్తూ తెలంగాణ శాసనసభ మంగళవారం బిల్లును ఆమోదించింది.జిల్లా కేంద్రమైన నల్ల గొండ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేప థ్యంలో ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసు కుంది.దాదాపు 75 ఏండ్ల క్రితం 12 వార్డులతో గ్రేడ్3 మున్సిపాలిటీగా ప్రస్థానం మొదలుపెట్టిన నల్లగొండ ఎట్టకేలకు కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ అయ్యింది. 1961లో కేవలం 12 వార్డులతో మొదలై గ్రేడ్3 ము న్సిపాలిటీగా ఏర్పాటు చేశారు.ఆ తర్వాత జనాభా పెరగడం, పట్టణం క్రమంగా విస్తరించడంతో 1987లో 24 వార్డు లతో గ్రేడ్2 మున్సిపాలిటీగా,2006లో 36 వార్డులతో గ్రేడ్1మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయింది. 2011లో నల్లగొండ మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలైన అర్థాలబానీ మర్రి గూడ, చర్లపల్లి,శేషమ్మగూడెం,అక్కలాయి గూడెం, మామిళ్లగూడెం, తిప్పర్తి మండలంలోని కేశ రాజుపల్లి గ్రామ పంచాయతీలు, వీటి పరిధి లోని మరో పది అవాస గ్రామాలను విలీనం చేసి 48 వార్డులుగా విస్తరించారు.2018 ఫిబ్ర వరి 9న గ్రేడ్1 మున్ని పోలిటీగా ఉన్న నల్ల గొండ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయింది. ప్రస్తుతం నల్లగొండ మున్సిపాలిటీలో 2.50లక్షల మేర జనాభ ఉంది. 2018లో బిఆ ర్ఎస్ సర్కారు హయాంలో నల్లగొండ పట్టణం స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా రూపుదిద్దుకుంది. తాజాగా నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేష న్‌గా అప్‌గ్రేడ్ అయ్యింది. నల్లగొండ మున్సిపా లిటీని కార్పొరేషన్‌గా మార్చేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చాలెంజిగా తీసుకు న్నారు.నిజానికి యావత్ తెలంగాణలో కార్పొరే షన్ లేని జిల్లా ఏదైనా ఉందంటే అది ఒక్క ఉమ్మడి నల్లగొండ జిల్లాననే చెప్పా లి. గత సర్కా రు హయాంలో 2018లోనే నల్లగొండను కార్పొ రేషన్‌గా చేయాలని అప్పటి ప్రభుత్వం భావిం చింది.కానీ సరిపడా జనాభా లేకపోవడంతో కాలేదు.నల్లగొండను కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే తాజాగా అసెంబ్లీలో నల్ల గొండ కార్పొరేషన్ అప్‌గ్రేడ్ బిల్లును ఆమోదిం చారు.దీంతో నల్లగొండ మున్సిపాలిటీ వాసు లతో పాటు రాజకీయ నేతల్లోనూ సరికొత్త జోష్ కన్పిస్తోంది. కౌన్సిలర్ల స్థాయి నుంచి కార్పొరేట ర్లుగా మారడంతో పాటు మున్సిపల్ చైర్మన్ నుంచి మేయర్ పదవికి అప్‌గ్రేడ్ కానుండడంతో రాజకీయ నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కారు నిర్ణయం వరంగా మారనుందనే చెప్పాలి.

**పెరగనున్న డివిజన్లు.. మారనున్న హద్దులు..** నల్లగొండ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీలో ప్రస్తుతం 48 వార్డులు ఉన్నాయి. అయితే ఈ48 వార్డులను 50 డివిజన్లుగా విభజించే అవకాశం ఉంది. మొదటి 24 వార్డుల నుంచి అదనంగా ఒక డివిజన్,24 వార్డుల నుంచి48 వార్డుల వరకు మరో డివిజన్ పెంచనున్నారు. దీంతో నల్లగొండ కార్పొరేషన్‌లో మొత్తం 50 డివిజన్లు ఏర్పాటు కానున్నారు. అందుకోసం 5 నుంచి7 కిలోమీటర్ల దూరంలో ఉన్న పరిధిని మహానగ రంగా మార్చనున్నారు. దీంతో ప్రస్తుతం నల్ల గొండ మున్సిపాలిటీలో ఉన్న వార్డుల రూపురే ఖలు మారనున్నాయి.కొత్త హద్దులతో డివిజన్లు ఏర్పాటు అవ్వనున్నాయి.ఒక్కో డివిజన్‌లో 3 వేల నుంచి 3500 మంది వరకు ఓటర్లు ఉండ నున్నారు.ఏదీఏమైనప్పటికీ నల్లగొండ మున్సిపా లిటీని కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ చేయించడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంతం నెగ్గించు కున్నారనే చెప్పాలి.

## యూరియా సరఫరాలో రైతులకు ఇబ్బందులు రావొద్దు



నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** యూరియా సరఫరా, పంటల సాగులో రైతు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన మిర్యాలగూడ మండలం సమీపంలోని తుంగపాడు మార్క్‌ఫెడ్ వేర్ హౌసింగ్ గోదామ్‌ను ఆకస్మి కంగా తనిఖీ చేసి యూరియా నిల్వలను, సరఫరా, రవాణా, లారీల ఏర్పాటు, సమస్యలను మార్క్‌ఫెడ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకు న్నారు. అంనతరం శ్రీనివాస్‌నగర్‌లో ఉన్న ఎరువుల దుకాణంలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల సరఫరా ప్రక్రియను పరిశీలించిచారు. ఎరు వుల విక్రయాలు ఆన్‌లైన్‌లో ఏ విధంగా చేస్తున్నారో డీలర్, రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు జిల్లా కలెక్టర్‌తో మాట్లా డుతూ ఏ మండలంలోని రైతులకు ఆ మండలంలోనే ఎరువులు సరఫరా చేయాలని, ఆన్‌లైన్‌లో స్టాక్ చూపించిన 10, 20 నిమిషాల్లోనే యూరియా స్టాక్ అయిపోతుందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్‌తో రబీ వ్యవసాయ ప్రణాళి కపై సమీక్షించారు. కాగా ఈ రబీకి సంబంధించి జిల్లాలో 6.57లక్షల ఎక రాలు సాగు విస్తీర్ణం కానుందని, ప్రత్యేకించి రబీలో 74వేల మెట్రిక్ టన్ను ల యూరియా అవసరం కాగా ఇప్పటివరకు 35వేల మెట్రిక్ టన్నులు విక్ర యించడం జరిగిందని, గోదాంలో 10వేల మెట్రిక్ టన్నులు నిల్వ ఉండగా డీలర్ల వద్ద మరో 3వేల టన్నుల యూరియా ఉందన్నారు. ఎరువులకు సంబంధించి జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న ఎరువుల యాప్‌పై కలెక్టర్ ఆరా తీశారు. సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్, జిల్లా వ్యవ సాయశాఖ అధికారి శ్రవణ్, మార్క్‌ఫెడ్ అధికారి వీరస్వామి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సైదానాయక్ పాల్గొన్నారు.

## భగీరథ నీటి లీకేజీని అరికట్టాలి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో వేంకటగిరి లక్ష్మీ నరసింహ స్వామి కమాన్ దగ్గర చాలా రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు లీకేజీ అవుతున్నదని, మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది ఇట్టి నీటిని వృథాను అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు సిలివేరు దుర్గయ్య, దేవరుప్పుల ఐలయ్య, ఎరుకల వెంకటేష్ గౌడ్ కోరారు. ఈ వాటర్ లీకేజీ వల్ల దత్తాయపల్లి పరిధిలో గల వేల్పుపల్లి, గుజ్జవాణి కుంట తండా, ఇబ్రహీంపూర్ గ్రామాలకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని, వెంటనే మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించి ఆయా గ్రామాలకు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వాటర్ లీకేజీల వద్ద పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి ప్రమాదాల బారిన పడి తీవ్ర గాయాల భారిన పడుతు న్నారని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు రోడ్డు సమస్యలు పరిష్కరించాలని, ప్రయాణికులు, ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.






## భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు

### సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ మండల కమిటీ సమావేశం రచ్చ యాదగిరి అధ్యక్షతన మంగళవారం జరి గింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న భారత కమ్యూ నిస్టు పార్టీ ఆవిర్భవించిందని, భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత కోరిన పార్టీ సిపిఐ అని, 2025 డిసెంబర్ 26తో సిపిఐ 100 సంవత్స రాలు పూర్తి చేసుకున్నదన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభ ఒక మార్పుకు సూచనగా మార బోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామచంద్రం, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంత, వార్డు సభ్యు రాలు భారతమ్మ, గంగాపురం వెంకటయ్య, యాదయ్య పాల్గొన్నారు.

## చైనా మాంజా అమ్మితే జైలుకే

**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రజల భద్రత, ఇతర ప్రాణుల రక్షణ దృష్ట్యా చైనా మాంజాపై నిషేధం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలకు చైనా మంజా కొనిపించ వద్దని సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె నరసింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. సంక్రాంతి పండుగ వేళ సూర్యాపేట జిల్లాలో చైనా మాంజాపై పోలీ సులు కఠినంగా వ్యవహరించనున్నట్లు స్పష్టం చేశారు. నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. చైనా మాంజా వల్ల పక్షులు, వాహనదారులు తీవ్రంగా గాయపడుతూ ప్రాణాలు కూడా కోల్పోతున్న ఘట నలు జరుగుతున్నాయని వివరించారు. చైనా మాంజా విక్రయం, వినియోగంపై జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రత పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు ప్రత్యేక నిఘా ఉంచి రౌండ్స్ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిం చాలి, ఉత్సవం విషాదం కావద్దని కోరారు. ఎవరైనా చైనా మాంజా అమ్ముతు న్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్‌రూమ్ 87126 86057, 8712686026కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

## ప్రైవేట్ కంపెనీల ఆదేశాలు రద్దు చేయాలి

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పుతూ జారీ చేసిన జీవో నెంబర్ 12ను సవ రించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు అందించాలని, సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, సిఎస్‌సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం అడ్డగూడూరు మండలం కంచనపల్లి గ్రామం లో భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో 50 మంది ఎఐటియుసిలో చేరారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ వారికి ఎఐటియుసి కండువాను కప్పి యూనియన్ లోకి సాధారణంగా ఆహ్వానిం చిన అనంతరం మాట్లాడుతూ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలే దని విమర్శిం చారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిర్మాణరంగ కార్మికులంద రికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, గడువు దాటిన 13 లక్షల కార్డులను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిర్వీర్యం చేసే ప్రయత్నాలు విరమించుకోవాలని కోరారు. భవని ర్మాణ కార్మికులు సహజమరణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, 50 ఏళ్లు దాటిన కార్మికులకు రూ.5 వేలు కనీస పెన్షన్ ఇవ్వాలని, వివాహ, కానుపు స్కీం కింద రూ.లక్ష ఇవ్వాలని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక...** భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుంకరబోయిన కొముర య్యా, ఉ పాధ్యక్షులు భాషబోయిన కనకయ్య, షేక్ జహంగీర్, ప్రధాన కార్యదర్శి, కం దుకూరి పరశురాములు, సహాయ కార్యదర్శులు కొండాపురం నర్సయ్య, కె. అంజయ్య, కోశాధికారి చేడే సుందరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# వచ్చే పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనే

### రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట :** వచ్చే పది సంవ త్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ పాలన నడుస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభి వృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జె ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ ఎవరి సొత్తు కాదని ఎవరి జాగిరు కాదన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజక వర్గంలో 117 గ్రామ పంచాయితీలకు 73కి పైగా సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందన్నారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే పరిస్థితి లేదని సర్పంచ్, కౌన్సిలర్ల ఎన్నికలు జరిగితే అభ్యర్థులు దొరికే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. మున్సిపా లిటి ఎన్నికల్లో 48 వార్డులు మొత్తం గెలుచుకొని మున్సిపాలిటి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమం త్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మహిళలకు ఉచిత బస్సును, ఆరోగ్యశ్రీ, రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశారన్నారు. 70వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భయపడా ల్సిన అవసరం లేదని రెండు వర్గాలు ఉన్నాయి మాకు టిక్కెట్ రాదనే సందేహం అసలేవద్దని పార్టీలో పని చేసిన ప్రతి ఒక్క రికి టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోవడం జరిగిందని అయినా సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అన్నారు. ఒక్కరిద్దరు బ్రోకర్ల వల్ల కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే ఎవరి అబ్బ సొత్తు కాదని అందరూ త్యాగాల తోటి కాంగ్రెస్ పార్టీ నిర్మాణం జరిగిందన్నారు. గెలిచే నాయకులకే టిక్కెట్ ఇచ్చి రాబోయే రోజుల్లో మున్సిపాలిటిని గెలుచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్ర టరీ రవిబాబు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ఓబిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తండు శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న, యాట వెంకన్న, ఉపేందర్, దేవేందర్, నాయకులు, మాజీ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మున్సిపాలి టీలలో ముసాయిదా ఓటర్ జాబితాపై స్వీకరిం చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పరి ష్కరించి ఓటర్ జాబితా రూపొందించాలని అధి కారులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో, మున్సి పల్ కమీషనర్లు, సిబ్బందితో ఓటర్ జాబితా తయారిపై ఆయ న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యా పేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరు మలగిరి మున్సిపాలిటీలలోని 141 వార్డులలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసా యిదా ఓటర్ జాబితాను రూపొందించి జనవరి 1న వార్డుల వారీగా ప్రకటించడం జరిగింద న్నారు. ఈ ముసాయిదా జాబితాపై ఇప్పటికే సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమా వేశం నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించా మని, వచ్చినవి వచ్చినట్లుగా పరిష్కరించి ఈనెల 10వ తేదీన మున్సిపాలిటీలలో వార్డుల వారీగా తుది ఓటర్ జాబితా ప్రకటించినట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో నమోదై నివసిస్తున్న చిరు నామా ప్రకారం ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు అన్ని ఒకే వార్డులో వచ్చే విధంగా, ఓటర్ జాబితాలో వార్డుల విభజన, మ్యాపింగ్ లాంటివి వార్డ్‌స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సజావుగా రూపొందిస్తే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అస్కా రం ఉంటుందని అన్నారు. అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూ 1 అక్టోబర్ 2025 నాటి ఓటర్ జాబితాను ఆధారంగా చేసుకొని ముసాయిదా ఓటర్ జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించడం జరిగిందని వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి సక్రమంగా ఓటర్ జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ఏఎస్‌డి (ఆబ్సెంట్, షిఫ్టింగ్, డెత్) జాబితాను తర్వాత అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బిజెపి ప్రతినిధి చల్లమల్ల నరసింహ, హబీద్, బిఆ ర్ఎస్ ప్రతినిధి లవకుశ, సత్యనారాయణ, సిపిఐ(ఎం) ప్రతినిధి గోపి, సూర్యాపేట మున్సి పాలిటి జాబితాపై అలాగే సైదా నాయక్ హుజూ ర్‌నగర్ మున్సిపాలిటీ ముసాయిదా ఓటర్ జాబి తాపై పలు అభ్యంతరాలను కలెక్టర్ దృష్టికి తీసు కొని రాగా వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరి ష్కరించాలని కమిషనర్లను ఆదేశించారు. ఈ సమావేశానికి బిజెపి నుండి హబీద్, సిపిఐ నుండి బూర వెంకటేశ్వర్లు, బిఎస్‌పి నుండి రాంబాబు, వైఎస్ఆర్‌సిపి నుండి రమేష్, హుజూర్‌నగర్ నుండి గెల్లి రవి, మున్సిపల్ కమీషనర్లు హనుమం తరెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్‌రెడ్డి, ము న్వర్అలీ, సి సెక్షన్ సూపరిండెంట్ సంతోష్ కుమార్, డిటి వేణు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## రబీ సాగులో మారిన రైతు ఆలోచన...

### మొలక చల్లేందుకే మొగ్గు...

### ఖర్చుల కట్టడికే మారిన సాగు

**ప్రజాపక్షం/గుండాల:** వ్యవసాయ సాగులో పెరిగిన ఖర్చు లను కట్టడి చేసేందుకు రైతులు సాగు విధానాన్ని పూర్తిగా మార్చుకున్నారు. ఒక ఎకరం వరి సాగు చేసే రైతులకు కేవలం నాటు ఖర్చే రూ. 6500 అవుతుండటం భారంగా మారింది. ఒక కౌలు రైతు ఒక ఎకరం పంట చేతికి వచ్చేవరకు దానిపై అయ్యే ఖర్చు రూ. 55వేలు దాటి పోవడంతో వారికి నష్టాలే మిగుతున్నాయి. గత రెండు సీజన్లుగా వరి సాగుచేసిన రైతులు తీవ్ర నష్టాలను చవిచూసిన పరిస్థితిలో వ్యవసాయంలో ఖర్చులు తగ్గించడం ఎలా అనే ఆలోచనకు వచ్చిన రైతులు డ్రంసీడర్ మొలకలు చల్లే విధానాలు శాస్త్రీయంగా పరిశీలించి వాటి సాగు విధానంపై అవగాహన పెంచుకొని ఎక్కువ మంది రైతులు రబీ సీజన్‌లో మొలకలు చల్లె విధానంపై ఆసక్తి చూ పారు. ఈ విధానం వలన ఒక ఎకరాకు సుమారు రూ.3వేల వరకు ఆదా అవుతుందని దీంతో పాటు ఇతర ఖర్చులు కూడా తగ్గుతుండడం రైతులకు వెసులుబాటు అవుతుంది. వరి నాటు వేయడానికి మొలక చల్లడానికి వ్యత్యాసం చాలా ఉండడంతో రైతులు ప్రత్యామ్నాయ సాగు విధానంపై అవగాహన కల్పించు కుంటున్నారు. మొకల చల్లే విధానంతో ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడిలో కూడాపెద్దగా తేడా లేకపోవడంతో రైతులు మొలక చల్లే విధానం వైపే ఆసక్తి చూపుతున్నారు.

# శతక్కొట్టిన స్మిత్..

## భారీ ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా!




యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ 166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163), కెప్టెన్ స్టీవ్ స్మిత్(205 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 129 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 124 ఓవర్లలో 7 వికెట్లకు 518 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ (3/108) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/87) రెండు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ తీశారు. 166/2 ఓవర్ నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఓవర్‌నైట్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ నైట్ వాచ్‌మన్ మైకేల్ నేసర్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ట్రావిస్ హెడ్. నేసర్‌తో కలిసి మూడో వికెట్‌కు 72 పరుగులు జోడించాడు. నేసర్‌ను కార్స్ ఔట్ చేయగా.. కెరీర్‌లో లాస్ట్ టెస్ట్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(17) ఫుల్‌టాస్ బాల్‌కు వెనుదిరిగాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన ట్రావిస్ హెడ్‌ను బెతెల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. స్టీవ్ స్మిత్ 166 బంతు ల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా(17), అలెక్స్ క్యారీ(16), కామెరూన్ గ్రీన్(37) విఫలమవ్వగా.. బ్యూ వెబ్‌స్టర్(58 బంతుల్లో 4 ఫోర్లతో 42)తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ మూడో రోజు ఆటను ముగించాడు. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(242 బంతుల్లో 15 ఫోర్లతో 160) భారీ శతకంతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(97 బంతు ల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైకేల్ నేజర్(4/60) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ చెరో వికెట్ తీసారు. నాలుగో రోజు ఆట మ్యా చ్ గమనాన్ని నిర్దేశించనుంది. ఇంగ్లండ కూడా ధీటుగా బదులిస్తే ఈ మ్యాచ్ డ్రా అవుతుంది. లేదంటే ఆసీస్‌కు విజయవకాశాలు మెరుగవుతాయి.

# దేశవాళీ టోర్నీలోనూ గిల్ వైఫల్యం..

## అర్ధశతకంతో మెరిసిన అయ్యర్..!



ఇటీవల ఫామ్ లేమితో బాధపడుతున్న శుభ్‌మన్ గిల్ మళ్లీ నిరాశపరిచాడు. న్యూజిలాండ్ సిరీస్‌కు ముందు టచ్‌లోకి రావాలని దేశవాళీ క్రికెట్ ఆడుతున్న గిల్.. అక్కడా స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగాడు. వన్డే ఫార్మాట్‌లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో భారత కెప్టెన్ 11 పరుగులకే ఔటయ్యాడు. గోవా బౌలర్ల వ్యూహాలకు గిల్ చేతులెత్తేయగా.. పునరాగమనంలో అదరగొడుతూ ముంబైకి సారథి శ్రేయాస్ అయ్యర్‌అర్ధ శతకంతో రాణించాడు.



నిరుడు టెస్టులు, వన్డే, టీ20ల్లో శతకాలతో హోరెత్తించిన శుభ్‌మన్ గిల్ ఇప్పుడు ఫామ్ కోసం తంటాలు పడుతున్నాడు. మెడ గాయం నుంచి కోలుకొని దక్షిణాఫ్రికాతో టీ20లు ఆడిన అతడు పెద్ద స్కోర్ చేయలేకపోయాడు. దాంతో.. స్వదేశంలో ఫిబ్రవరిలో జరుగబోయే పొట్టి ప్రపంచకప్ స్క్వాడ్‌లోకి అతడని సెలెక్టర్లు తీసుకోలేదు. దాంతో.. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌లోపు ఎలాగైనా లయ అందుకోవాలనుకున్న గిల్ విజయ్ హజారే ట్రోఫీలోనూ ఉసూరుమనిపించాడు. గోవా నిర్దేశించిన 211 పరుగుల ఛేదనలో చెలరేగిపోతాడనుకుంటే.. ఫస్ట్ స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి 11 పరుగులకే పెవిలియన్ చేరాడు. దాంతో.. 'ఏం గిల్. ఫ్లాట్ పిచ్‌లంటే భయమా?' అంటూ నెటిజన్లు భారత సారథిని తెగ విమర్శిస్తున్నారు. అయితే.. ప్లీహం గాయం నుంచి కోలుకున్న శ్రేయాస్ అయ్యర్ పునరాగమనం మ్యాచ్‌లో అర్ధ శతకం బాదేశాడు. విజయ్ హాజరే ట్రోఫీలో మంగళవారం హిమాచల్ ప్రదేశ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న అయ్యర్.. 82 పరుగులతో సత్తా చాటాడు. జనవరి 11 నుంచి సొంతగడ్డపై కివీస్‌తో మూడు వన్డేల సిరీస్‌లో గిల్‌కు డిప్యూటీగా ఆడనున్నాడీ ముంబై స్టార్.

## గుజరాత్ ఫీల్డింగ్ కోచ్‌గా సారా టేలర్




మహిళల ప్రీమియర్ లీగ్‌లో టైటిల్ కోసం నిరీక్షిస్తున్న గుజరాత్ జెయింట్స్ కోచింగ్ యూనిట్‌ను బలోపేతం చేసుకుంటోంది. ఈసారి కప్పు కొట్టమే లక్ష్యంగా పెట్టుకున్న గుజరాత్ కొత్త ఫీల్డింగ్ కోచ్‌ను నియమించుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవమున్న ఇంగ్లాండ్ వెటరన్ సారా టేలర్‌కు ఫీల్డింగ్ ప్రమాణాలు మెరుగుపరిచే బాధ్యత అప్పగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఎక్స్ వేదికగా ఫ్రాంచైజీ ప్రకటించింది. ఒకప్పుడు వికెట్‌కీపింగ్‌లో అదరగొట్టి మహిళా క్రికెట్‌లో ఎంఎస్ ధోనీగా కితాబులందుకుంది సారా టేలర్. ఆమె తన13 ఏళ్ల కెరీర్‌కు 2019లో వీడ్కోలు పలికింది. అనంతరం కోచ్‌గా అవతారమెత్తిన తను కౌంటీల్లో ఇంగాండ్ సీనియర్ జట్టుకు సేవలందించింది. జూనియర్ టీమ్ ఇంగ్లాండ్ లయన్స్‌కు కోచింగ్ ఇచ్చిన సారా ఫీల్డింగ్ ప్రమాణాలు నెలకొల్పింది. దాంతో.. డబ్ల్యూపిఎల్ నాలుగో సీజన్ కోసం ఆమెను గుజరాత్ జెయింట్స్ యాజమాన్యం సంప్రదించింది.

మహిళ

# ఆందోళన రేపుతున్న బాల్య వివాహాలు

భారతదేశంలో బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలు తాజాగా మరో దశకు చేరుకున్నాయి. 'బాల్ వివాహ్ ముక్త్ భారత్ అభియాన్'కు ఏడాది పూర్తయిన సందర్భంగా, బాల్యవివాహాలపై అవగాహన పెంపొందించేందుకు 100 రోజుల ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2030 నాటికి బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించాలన్న ఐక్యరాజ్యసమితి లక్ష్యానికి భారతదేశం కట్టుబడి ఉందని ఈ చర్య మరోసారి స్పష్టం చేస్తోంది. గత పదేళ్లలో బాల్యవివాహాల శాతం గణనీయంగా తగ్గినప్పటికీ, రాష్ట్రాల మధ్య, సామాజిక–ఆర్థిక వర్గాల మధ్య అసమాన పురోగతి కొనసాగుతుండటం ఇప్పటికీ ప్రధాన సవాలుగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా బాల్యవివాహాల నిర్మూలన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల్లో (ఎస్‌డిజి) ముఖ్యమైన అంశం. ముఖ్యంగా లింగ సమానత్వానికి సంబంధించిన ఎస్‌డిజి–5లోని లక్ష్యం 5.3 బాల్యవివాహాలు, బలవంతపు వివాహాలు వంటి హానికర ఆచారాలను పూర్తిగా తొలగించాలనేది. 20–24 ఏళ్ల వయస్సు గల మహిళల్లో 18 ఏళ్లకు ముందే వివాహం జరిగిన వారి శాతం ఆధారంగా ఈ పురోగతిని కొలుస్తా రు. నిపుణుల అంచనా ప్రకారం, బాల్యవివాహాల ను ఆపడంలో విఫలమైతే పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, విద్య, ఆర్థిక వృద్ధి, వాతావరణ చర్యలు, శాంతి వంటి కనీసం తొమ్మిది ఎస్‌డిజిలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. 2023లో యూనిసెఫ్ అంచనా ల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సుమారు 64 కోట్ల మహిళలు బాల్యవివాహాల బారిన పడ్డారు. ఇందులో మూడో వంతు వాటా భారతదే శానిదే. ప్రస్తుత వేగంతో చూస్తే, 2030 లక్ష్యాన్ని చేరుకోవాలంటే పురోగతి దాదాపు ఇరవై రెట్లు వేగంగా జరగాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో బాల్యవివాహాల పరిస్థితిని పరిశీలిస్తే, గణనీయమైన పురోగతి ఉన్నప్పటికీ ఆ వేగం ఇటీవలి కాలంలో మందగించినట్లు స్పష్టమవుతుంది. 2005–06లో 47.4 శాతంగా ఉన్న బాల్యవివాహాల రేటు 2015–16 నాటికి 26.8 శాతానికి తగ్గింది. అంటే దశాబ్దంలోనే 21 శాతం పాయింట్ల తగ్గుదల నమోదైంది. అయితే ఆ తర్వాత పురోగతి మందగించి 2019–21 నాటికి కేవలం 23.3 శాతానికి మాత్రమే చేరింది. ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. పశ్చిమ బెంగాల్, బిహార్, త్రిపుర వంటి రాష్ట్రాల్లో ఇప్పటికీ 40 శాతానికి పైగా బాల్యవివాహాలు కొనసాగుతున్నాయి. మరోవైపు లక్షద్వీప్, జమ్మూ–కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, గోవా, నాగాలాండ వంటి రాష్ట్రాల్లో ఈ సమస్య తక్కువగా ఉంది.



తక్కువ విద్యా స్థాయి, అత్యల్ప ఆదాయం వంటి అంశాలు బాల్యవివాహాలను ఏ విధంగా ప్రోత్సహిస్తున్నా యో గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. చదువు లేని బాలికల్లో దాదాపు సగం మంది 18 ఏళ్లకు ముందే వివాహం చేసుకుంటుండగా, ఉన్నత విద్య పొందిన బాలికల్లో ఈ శాతం కేవలం నాలుగు మాత్రమే. అలాగే అత్యంత పేద కుటుంబాలకు చెందిన బాలికల్లో 40 శాతం మంది బాల్యవివాహాలకు గురవుతుంటే, అత్యంత సంపన్న వర్గాల్లో ఇది 8 శాతానికి పరిమితం అవుతోంది. దీనివల్ల బాల్యవివాహాలు కేవలం చట్టపరమైన సమస్య మాత్ర మే కాకుండా సామాజిక–ఆర్థిక అసమానతల ప్రతిబింబమని స్పష్టమవుతోంది. ఈ సమస్యను ఎదుర్కొనేందు కు భారతదేశం పలు చట్టాలు, కార్యక్రమాలు అమలు చేసింది. 2006లో అమల్లోకి వచ్చిన బాల్యవివాహాల నివారణ చట్టం తర్వాత బాల్యవివాహాల రేటు సగానికి తగ్గినట్లు అధ్యయనాలు చెబుతు న్నాయి. 2012లో వచ్చిన పోక్సో చట్టం పిల్లల రక్షణను మరింత బలోపేతం చేసింది. అయితే చట్టాలు మాత్రమే సరి పోవని, సమాజంలోని ఆచారాలు, ఆలోచనా విధానాలు మా రాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. 'బాల్ వివాహ్ ముక్త్ భారత్ అభియాన్' ఈ దిశగా భూమి స్థాయిలో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా దాదాపు 55 వేల మంది బాల్యవివాహాల నివారణ అధికారులను నియమించారు. గత ఏడాది లోనే పరిపాలనా చర్యలు, అవగాహన, ఒత్తిడి ద్వారా 1,520 బాల్యవివాహాలను అడ్డుకోగలిగారు. మధ్యప్రదేశ్, హర్యానా వంటి రాష్ట్రాలు ఇందులో ముందున్నాయి. అయితే 198 కేసుల్లో బాల్యవివాహాలను ఆపడం సాధ్యం కాకపోవడంతో పోలీ సులు, శిశు సంక్షేమ సంస్థలు జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. మత నాయకులు, యువజన సంఘాలు, స్థానిక కమ్యూనిటీ నెట్‌వర్క్‌లతో కలిసి పనిచేస్తూ ప్రజల్లో దృక్పథ మార్పు తీసుకు రావడం కూడా ఈ ఉద్యమంలో కీలక భాగంగా మారింది.

బాలికల సాధికారతకు కేంద్రం, రాష్ట్రాలు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి. 'బేటీ బచావో, బేటీ పడావో' పథ కం బాలికల విద్య, లింగ నిష్పత్తి మెరుగుదలపై దృష్టి సారిస్తోంది. అయితే అమలులో ఏకరీతి లేకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. పాఠశాలల్లో మెరుగైన శౌచాలయాలు, సురక్షిత ప్రయాణానికి సైకిళ్లు, ఆర్థిక ప్రోత్సాహకాలు వంటి చర్యలు బాలికలు చదువును కొనసాగించేందుకు తోడ్పడుతున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో అమలవుతున్న 'కన్యాశ్రీ' పథకం 13–18 ఏళ్ల బాలికలకు వార్షిక సహాయం, వివాహాన్ని ఆలస్యం చేసి ఉన్నత విద్య కొనసాగిస్తే ఒకేసారి పెద్ద మొత్తం అందిస్తోంది. అయితే అదే రాష్ట్రంలో అమలవుతున్న 'రూపశ్రీ' పథకం వివాహ సమయంలో డబ్బు ఇవ్వడం వల్ల బాల్యవివాహాలను పరోక్షంగా ప్రోత్సహించే ప్రమాదం ఉందని మహిళా హక్కుల కార్యకర్తలు విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా, మహిళల వివాహ వయస్సును 18 నుంచి 21 సంవత్సరాలకు పెంచాలన్న కేం ద్ర ప్రభుత్వ ప్రతిపాదనపై విస్తృత చర్చ సాగుతోంది. పురుషులతో సమానంగా వివాహ వయస్సు పెంచడం వల్ల మహిళలు ఎక్కువకాలం చదువుకోవడానికి, నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి, ఆర్థికంగా స్వావలంబులు కావడానికి, అలాగే తల్లి–శిశు ఆరోగ్యం మెరుగుపడేందుకు అవకాశం ఉంటుందని ప్రభు త్వం వాదిస్తోంది. మొత్తానికి, భారతదేశం లో బాల్యవివాహాల నిర్మూలన దిశగా స్ప ష్టమైన పురోగతి ఉన్నప్పటికీ, లక్ష్యాన్ని చేరుకోవాలంటే చట్టాలు, సంక్షేమ పథకాలు, విద్యా విస్తరణ, సామాజిక దృక్పథ మార్పు అన్నీ కలిసిన సమగ్ర వ్యూహం అవసరం. 2030 నాటికి బాల్యవివాహ రహిత భారతదేశం సాధించాలంటే ఇప్పటి ప్రయత్నాలు మరింత వేగంగా, సమానంగా కొనసాగాల్సిన అవసరం ఉంది.

# చరిత్రలో నిలిచేలా శతాబ్ది ఉత్సవాల సభ

### ఆహ్వాన సంఘు కార్యదర్శి బాగం

ప్రజాపక్షం/ ఖమ్మం : చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జనవరి 18న నిర్వహిస్తున్నట్లు పార్టీ జాతీయ సమితి సభ్యుడు, శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన సంఘు కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియాతో హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జాతీయ స్థాయి సభ జరగడం ఇదే మొదటిసారి అన్నారు. వందేళ్ల సిపిఐ సమర చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమకాలీన రాజకీయ పరిస్థితులు, మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి, భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు. ఖమ్మం ఎస్ఆర్‌అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి సిపిఐ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్‌హాల్‌లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ విజయవంతం చేయాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. కరపత్రాలు, పోస్టర్లు, జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో గడిచిన నాలుగు రోజులుగా జీపుజాతాలు నిర్వహించామని, ఎనిమిదిన అన్ని మండలాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతాయని, తొమ్మిదిన జిల్లా కేంద్రం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్‌ర్యాలీ ఉంటుందన్నారు. 10 నుంచి 14వరకు కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని ఆయన తెలిపారు.

### 20న జాతీయ స్థాయి సెమినార్

ఖమ్మంలో జనవరి 20న జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం జరుగుతుందని, ఈ సెమినార్‌కు అన్ని వామపక్షాల జాతీయ నాయకులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఎ బేబి, సిపిఐ(ఎంఎల్) లేబరేషన్ జనరల్ సెక్రటరీ దీపాంకర్‌భట్టాచార్య, ఆర్ఎస్‌పి జనరల్ సెక్రటరీ మనోజ్ భట్టాచార్య,




ఎఐఎఫ్‌బి జనరల్ సెక్రటరీ జి.దేవరాజన్‌తో పాటు వామపక్షాల నేతలు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. దేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందన్నారు.

### 12న కవి సమ్మేళనం

సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను పురస్కరించుకుని జనవరి 12న స్థానిక డిపిఆర్‌సి భవనంలో కవిసమ్మేళనం నిర్వహించనున్నట్లు బాగం తెలిపారు. ఈ కవి సమ్మేళనానికి ప్రముఖ కవులు సుద్దాల అశోక్ తేజ, కెవిఎల్‌తో పాటు జిల్లాకు చెందిన కవులందరినీ ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించి రచనలను సేకరించడం జరిగిందని తెలిపారు. జనవరి 17న జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ సబ్ కమిటీ సమావేశం అంతకు ముందు ప్రత్యేక కళారూపాల ప్రదర్శన జరుగుతుందని బాగం తెలిపారు.

### సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు సిఎం రేవంత్

భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. జనవరి 18న ఎస్ఆర్‌అండ్‌బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో సిఎం పాల్గొంటారని ఉత్సవాల ఆహ్వాన సంఘు కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. హైదరాబాద్ నుంచి రెండు గంటలకు ఖమ్మం చేరుకుంటారని ఖమ్మంలో బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం ఖమ్మం నుంచి మేడారం వెళ్లనున్నట్లు హేమంతరావు తెలిపారు. శతాబ్ది ఉత్సావాల ముగింపు సందర్భంగా జరిగే సభకు లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని తెలిపారు. సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు.

## పెట్టుబడీదారుల పొట్ట నింపేందుకు
# పాలకుల విధానాలు




### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మా

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ :** దేశం, రాష్ట్రంలో స్వాతంత్ర్యం నాటినుంచి నేటివరకు పాలించిన పార్టీలన్నీ పెట్టుబడీదారుల పొట్టనింపేందుకు దేశ సంపదనంతా కొంతమందికి కట్టపెట్టేటటువంటి విధానాలను అవలంభిస్తున్నారని, వీటిని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన బాధ్యత దేశప్రజలపై ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మా పేర్కొన్నారు. మంగళవారం సిపిఐ జిల్లా కార్యాలయం లో జరిగిన సమావేశంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా బాల్‌నర్సింహ్మా మాట్లాడుతూ ప్రజలు అవకాశవాద, బూర్జువా పెట్టుబడిదారి విధానాలను అవలంభిస్తు న్న రాజకీయపార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఇది దేశ భవిష్యత్తుకు సమాజానికి ప్రమాదకరమన్నారు. నాటి నుంచి, నేటివరకు ఏస్వార్థం లేకుండా నిత్యం ప్రజల కొరకు పోరాడుతున్న కమ్యూనిస్టులను ఆదరించాలని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ 18న ఖమ్మం జరగబోయే సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు బహిరంగసభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్.ఆనంద్‌జి, నాయకులు వార్ల వెంకటయ్య, తన్నీరు నర్సింహ్మా, ఈర్ల చంద్రమౌళి, బొల్లెద్దుల శ్రీనివాస్, రవీందర్‌కుమార్, శివశంకర్, బండి లక్ష్మి పతి, తుమ్మల శివుడు, తప్పెట కిరణ్‌కుమార్, కుతుబుద్దిన్, గోపాల్, ప్రేమ్‌కుమార్, నరేష్, గడ్డం శ్రీను, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుతున్న హక్కుల వెనుక
# కమ్యూనిస్టుల త్యాగాలు

### ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి విలాస్



**ప్రజాపక్షం/బైంసా :** ప్రజలకు నేడు అందుతున్న హక్కుల వెనుక కమ్యూనిస్టుల త్యాగాలు ఉన్నాయని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ తెలిపారు. మంగళవారం బైంసా పట్టణంలో నిర్వహించిన కార్మిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఖమ్మం శత వసంతాల బహిరంగ సభ పోస్టర్‌లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం కోసం 47 చట్టాల సాధన, బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి చారిత్రాత్మక విజయాలు సిపిఐ పోరాట ఫలితమేనని ఆయన వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ వంద ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 18న ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన శత వసంతాల బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గోపి, సహాయ కార్యదర్శి పి.ముత్యం, సభ్యులు లక్ష్మ ణ్, అనిల్, జావేద్, విఠల్, హాజే, సట్వాజి, శ్రీచరణ్, రాజు బాయి, సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విధానాలపై పోరాటం తప్పదు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్




**ప్రజాపక్షం/మంచిర్యాల :** కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదల హక్కులను హరిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విధానాలపై పోరాటం తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్ తెలిపారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలవేణ శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా సాధించుకున్న హక్కులను, పేదల భూములను ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెడుతోందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు గడుస్తున్నా మారుమూల గ్రామాలకు కరెంట్, రోడ్డు, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ సమయంలో వామపక్ష భావజాల పార్టీల సూచనల మేరకు 20 సూత్రాల సంస్కరణల ద్వారా భూసంస్కరణలు, పేదలకు భూపంపిణీ, నిత్యావసరాల ధరల నియంత్రణ వంటివి అమలు చేశారని తెలిపారు. నాటి సంస్కరణలకు నేటి బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చేందుకు ప్రయత్నించడం దుర్మార్గమని మండిపడ్డారు. దీనిపై కాంగ్రెస్ పోరాడాల్సి ఉన్నప్పటికీ, కమ్యూనిస్టులే బాధ్యత తీసుకున్నారని తెలిపారు. భూర్జువా పార్టీలు గద్దె దిగే వరకు పోరాటాలు ఆగవని స్పష్టం చేశారు. 10న రామకృష్ణాపూర్‌లో జరిగే బహిరంగసభను, 18న ఖమ్మంలో జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు పార్టీ ప్రజాసంఘాల నాయకులు హాజరై విజయవంతం చేయాలని కలవేణ శంకర్ కోరారు. రామకృష్ణాపూర్ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మ ణ్, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు మేకల దాసు, కలిందర్ అలీ ఖాన్, జోగుల మల్లయ్య, లింగం రవి, కొట్టే కిషన్ రావు, చాడ మహేందర్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి ముసుగులో సంపద దోపిడీ

### సిపిఐ నిజమాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్

**ప్రజాపక్షం/బోధన్ :** దేశభక్తి ముసుగులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలకు దేశ సంపదను దోచి పెడుతుందని సిపిఐ నిజమాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ ఆరోపించారు. ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ సహజ వనరులను కార్పొరేట్‌వర్గాలకు దోచి పెడుతున్న బిజెపి ప్రభుత్వం చర్యలను ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని పిఆర్‌టియు భవన్ వద్ద ఖమ్మం శత వసంతాల బహిరంగ సభ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడారు. ప్రధాని మోదీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండటంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా ఉద్యమాలపై అణిచివేత చర్యలు తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటాలు సాగించి వందేళ్ల త్యాగాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. జనవరి 18న ఖమ్మం బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు హన్మంత్ రావు, పట్టణ కార్యదర్శి రాధాకృష్ణ, సలీం, మన్నన్, శ్రీనివాస్, శంకర్, దత్తు, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

**ప్రజాపక్షం/చర్లపల్లి:** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హై కోర్టు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ మేడ్చల్ మల్కాజ్‌గిరి చైర్మన్,జిల్లా జడ్జి బాల భాస్కర్‌రావు ఆదేశాల మేరకు మంగళవారం రహదారి భద్రత కార్యాచరణ సందర్భంగా లయోలా అకాడమీ, అల్వాల్ ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు, శివ శివాని ఉన్నత పాఠశాల విద్యార్థులు సుచిత్ర సర్కిల్‌లో నిర్వహించిన రోడ్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో రహదారి భద్రత చర్యల గూర్చి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో మేడ్చల్ ట్రాఫిక్ డిసిపి వెంకటరెడ్డి, సిఐ, సురేష్, భాస్కర్, మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, సేవాధికార సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువలో రేషన్ దుకాణాలు

**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** సమీప ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులను అందించేందుకు ఎక్కడికక్కడ రేషన్ దుకాణాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ అన్నారు. జవహర్‌నగర్ సర్కిల్ పరిధిలోని బాలాజీనగర్ డబుల్ బెడ్‌రూం కాలనీలో నూతనం గా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లామార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు, కాంగ్రెస్ శ్రేణులు శ్రీకాంత్‌యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, శంకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**ప్రజాపక్షం/నవాబుపేట్ :** అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని అత్తాపూర్ గ్రామ సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ సమావేశం నిర్వహించారు. గ్రామంలో వున్న సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని అదే విధంగా గ్రామ ప్రజలకు పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, రోడ్లు, డ్వాక్రా భవనం, తదితర అంశాలపై చర్చించారు. గ్రామ ప్రజల పూర్తి సహకారంతోనే గ్రామ అభివృద్ధి చెందుతుందని, అందరూ పూర్తి సహకారం అందించాలని అన్నారు. పదవులు అంటే కేవలం అధికారం మాత్రమే కాదని, ప్రజాసేవకు అప్పగించిన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోంగుపల్లి పులెందర్, వార్డు సభ్యులు, మల్లేష్ గౌడ్, అరుణ, అరుంధ, శశికల, అమృతమ్మ, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ చీరలు పంపిణీ

**ప్రజాపక్షం/మర్పల్లి:** వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామ పంచాయతీ అనుమంద గ్రామం అని పట్లూర్ తండలో సర్పంచు పరుశురాం ప్రభుత్వం అందజేసిన ఇందిరమ్మ చీరలను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలకు అందజేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాశినాథ్, మహిళలు పాల్గొన్నారు.



## టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు

**ప్రజాపక్షం/నాగారం:** జిహెచ్ఎంసి 5వ వార్డు నాగారం డివిజన్ పరిధిలోని రాజ్‌సుఖ్ నగర్ కాలనీలో మదర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్, ప్రెసిడెంట్ బొజ్జ సంధ్యారెడ్డి ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్‌యాదవ్,మాజీ కౌన్సిలర్లు మాది రెడ్డి వెంకట్‌రెడ్డి,పంగ హరిబాబులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్‌గౌడ్, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో నూతన సబ్ స్టేషన్ పనులు

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు సబ్ డివిజన్ పరిధి పెద్దేముల్ మండలానికి మంజూరైన రెండు విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తాండూరు డివిజన్ విద్యుత్ శాఖ ఎడి శంకర్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని పాషాపూర్, కొండాపూర్ గ్రామాల పరిధిలో రూ.4కోట్ల రూపాయలతో విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ఏర్పాటు చేయడం ద్వారా ఆయా ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాలలో సబ్ స్టేషన్ నిర్మాణానికి భూసేకరణ కోసం రెవెన్యూ అధికారుల అధికారుల అనుమతి రావాల్సి ఉందని వివరించారు.

# అణుశక్తిని ప్రైవేటీకరించే "శాంతి" బిల్లు రద్దు చేయాల్సిందే





### ఎఐటియుసి జాతీయ కార్యదర్శి సి.శ్రీకుమార్ డిమాండ్

**ప్రజాపక్షం/కాప్రా :** అణుశక్తిని ప్రయివేటీకరించే "శాంతి" బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి జాతీయ కార్యదర్శి, కేంద్ర, రాష్ట్ర పబ్లిక్ సెక్టార్ యూనియన్ల జాతీయ నాయకులు సి.శ్రీకుమార్ డిమాండ్ చేసారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏఐటియుసి కాప్రా సమితి అనుబంధ ఎన్ఎఫ్‌సి, ఈసిఐఎల్ కార్మిక సంఘాల సంయుక్తంగా మంగళవారం ఈసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో అణు ఇంధన బిల్లును రద్దు చేసే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సస్టైయనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మరింగ్ ఇండియా పేరిట కేంద్ర ప్రభుత్వం రూపొందించిన శాంతి బిల్లు భారత అణు విద్యుత్ రంగంలో ప్రవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించే చట్టం, దీని ద్వారా ప్రయివేట్ కంపనీలు అణు విద్యుత్ ప్లాంట్లు నిర్మించేలా నీచ బిల్లు తెచ్చారన్నారు. కార్పొరేట్ శక్తులు ప్రభుత్వ మెడపై కత్తి పెట్టినట్లుగా అణుశక్తి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, పార్లమెంట్‌లోని ప్రతిపక్షాలు అణుశక్తి బిల్లుపై వెల్లడించిన సందేహాలకు కేంద్రం ఎలాంటి జవాబులివ్వకుండా అప్రజాస్వామికంగా బిల్లును ఆమోదించారన్నారు. వివాదాస్పదమైన ఈ బిల్లును జాయింట్ పార్లమెంట్ కమిటీకి కానీ సెలెక్ట్ కమిటీకి కానీ పంపాలన్న సూచనలను సైతం పట్టించుకోలేదన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎఐటియుసి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి విఎస్ బోస్ మాట్లాడు తూ అణుశక్తి రంగంలో విదేశీ పెట్టుబడులకు అవకాశం ఇస్తే దేశ అజమాయిషీ తగ్గి దేశ స్వావలంబనకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. అణుశక్తి నియంత్రణ బోర్డు కోరలు తీసేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ తీరు ఉందన్నారు. ప్రధాని మోడీ మాటలకు, చేతలకు ఏ మాత్రం పొంతన కనపడటం లేదని ఆయన ఆక్షేపించారు. పరిశ్రమల్లో కార్మిక సంఘాలు కాకుండా అసోసియేషన్లు ఏర్పాటు చేసుకొనేలా దుష్ట చట్టాలను తెస్తున్నారని, దీని వల్ల కార్మిక హక్కులకు చట్టబద్ధత లేకుండా పోతుందని, ఎన్ఎఫ్‌సి, ఈసిఐఎల్, బిహెచ్‌ఈఎల్, బెల్ సంస్థలు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నేతలు నారా నర్సింహ, జోషి కుమార్, నర్సింహారావు, మోహన్, గంధాలు, ఉపేందర్‌రెడ్డి, శివ, మురళి, దయాకర్, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



**ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి :** త్వరలో జరుగబోయే ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్తులు భారీ మెజార్టీతో విజయం సాధించేలా కార్యకర్తలు, నేతలు సమిష్టిగా క్షేత్రస్థాయిలో పని చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్ పిలుపిచ్చారు. ఎల్లంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విగ్నేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సోను ఫంక్షన్ హాలులో పార్టీ నేతలు, కార్యకర్తలతో విస్తృత సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తుందన్న విశ్వాసాన్ని ప్రజల్లో కలుగచేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల ముందుంచాలన్నారు. పార్టీని కింది స్థాయి నుండి మరింతగా బలోపేతం చేసేందుకు సమావేశంలో చర్చించి ఎన్నికల వ్యూహాలు, కార్యకర్తల బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌రెడ్డి, పెసరి మహిపాలరెడ్డి, తదితర పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అధ్యక్షుడిగా మందల గంగారెడ్డి

### అభినందించిన కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/శామీర్‌పేట:** జిల్లా దివ్యాంగుల సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. మంగళవారం శామీర్‌పేటలోని మిరియాల కిషన్‌రావు హాల్‌లో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి ఇండియా) మేడ్చల్ మల్కాజ్‌గిరి దివ్యాంగుల జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక నూతన కమిటి అధ్యక్షుడుగా మందల గంగారెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా సామిలేటి ధన్‌రాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొండ చంద్రయ్యలు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన సంఘం జాతీయ అధ్యక్షులు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు మల్లిఖార్జున్, జిల్లా ఇంచార్జ్ రాజేందర్‌ల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. అనంతరం తమ న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో వివిద మండలాల దివ్యాంగులు పాల్గొన్నారు.



## ఆర్‌టిసి ప్యాకెట్ క్యాలండర్ డైరీ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** నూతన సంవత్సరం పురస్కరించుకుని రాష్ట్ర రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్యాకెట్ క్యాలండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంగళవారం జిహెచ్ఎంసి పరిదిలోని హకింపేట డిపోలో డిపో మేనేజర్ సరిత మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్‌టిఎ సభ్యులు బీమిడి జైపాల్‌రెడ్డికి డైరీని అందజేశారు. అనంతరం డిపో మేనెజర్ సరిత మాట్లాడుతూ రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు డైరీని ఆర్‌టిఎ మెంబర్‌కు అందజేశామని తెలిపారు. అనంతరం జిల్లా ఆర్‌టిఎ మెంబర్ మాట్లాడుతూ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు మెరుగైన రవాణ సౌకర్యం కల్పిస్తున్నాడని చెప్పారు. డైరీ అందజేసినందుకు మంత్రికి డిపో మేనెజర్ సరితకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** జిహెచ్ఎంసి పరిధిలోని తూంకుంటలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ నివాసులకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా ఆర్‌టిఎ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం హకింపేట ఆర్‌టిసి డిపో మేనెజర్ సరితకు డబుల్ బెడ్‌రూమ్ నివాసులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్‌లలో నివసిస్తున్న ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అలాగే ప్రధాన రోడ్డు వద్ద బస్సు ఆపకపోవడంతో ప్రయాణికులు దూరం నడవాల్సి వస్తుందని చెప్పారు. అనంతరం డిపో మేనేజర్ సరిత మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజల అవసరాల మేరకు త్వరలోనే డబుల్ బెడ్‌రూమ్ వాసులకు బస్సు సౌకర్యం కల్పిస్తామని మేయిన్ రోడ్డు వద్ద బస్సులు ఆపడానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డబుల్ వాసులు అనిల్‌కుమార్, చంద్రశేఖర్, జానకి, శివనాయక్, రవి, నాగమణి, చంద్రకళ, బంటు, అక్బర్, హేమలత, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు గుర్తింపు

**ప్రజాపక్షం/మర్పల్లి:** సైబర్ నేరాల నియంత్రణలో , బాధితులకు సత్వర న్యాయం అందించడంలో విశేష ప్రతిభ కనబరిచిన మోమిన్‌పేట్ పోలీస్‌స్టేషన్ లో సైబర్ వారియర్ నిర్వహిస్తున్న ఎండి జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించిందని జిల్లా ఎస్‌పి స్నేహ మెహ్రా అన్నారు. ఈ పురస్కారం రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి చేతులమీదగా ప్రశంసాపత్రం,నగదు బహుమతి అందుకున్నారు. ఉత్తమ సేవ పతకాలు పొందిన ఐదుగురు పోలీస్‌లను అభినందించారు. విధి నిర్వహణలో చూపే అంకితభావానికి ఈ పతకాలు గుర్తింపు,మిగిలినసిబ్బందికి కూడా స్ఫూర్తినిస్తుంది అని అన్నారు. ఇదే ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలని ఎస్‌పి తెలియజేశారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

### కలెక్టర్ ప్రతీక్‌జైన్



**ప్రజాపక్షం/ వికారాబాద్ :** మంగళవారం మున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులను అదేశించారు.షెడ్యూల్ వెలువడిన వేంటనే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పా ట్లు చేయాలని అదేశించారు. ఒక్కో వార్డు వారీ గా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించారు. అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10 వతేదిన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగు నీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్ లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు.

ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తుచతప్పకుండా పాటించాలని,ఎన్నికల నిర్వహణ కు సంబంధించిన ప్రతిఅంశమంపై స్పష్టమైన అవగాహన కలిగిఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి శిక్షణ తరగతులు నిర్వహణకు ప్రణాళికలు రుపొందించుకోవాలని, ఎలాంటి వవాదాలు, తప్పులకు తవు లేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలన్నారు.

మున్సిపల్‌లోని అధికారులను నోడ ల్ అధికారులుగా నియమించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్లు జాకీర్ హౌషన్ , బలరాం నాయక్ , వెంటకయ్య , యాదగిరి,అనంతరం రాష్ట ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న వేర్ హౌస్‌ను సందర్శించి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ హర్స్ చౌదరి, ఇంచార్జీ అదనపు కలెక్టర్ రాజేశ్వరి , ఆర్‌డిఓ వాసుచంద్ర ,నేమత్ హలి పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

### మాగాని రాములుకు శిక్షతోపాటు రూ.వేయి జరిమానా

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మహిళను హత్యచేసి మొబైల్ ఫోన్‌ను దొంగిలించిన కేసులో నిందితుడు మాగాని రాములుకు రూ.వేయి జరిమానాతో పాటు జీవితఖైదు విధిస్తు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అదనపు సెషన్స్ జడ్జి భానుమతి మంగళవారం తీర్పు వెలువరించారని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16.03.2019లో ఓల్డ్ అల్వాల్ మంగాపురానికి చెందిన సడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి శామీర్‌పేటలోని ఒఆర్‌ఆర్ వద్ద ప్లాంటేషన్ రక్షణ కాంట్రాక్ట్ పనులు చేస్తుండేవారు. కాగా తేది 16.03.2019న ట్యాంకర్ డ్రైవర్ యాదగిరి ఒఆర్‌ఆర్ ఉప్పర్‌పల్లి సర్కిల్‌లో మొక్కలకు నీరు పడుతుండగా రాళ్ల మధ్య ఓ మహిళ మృతదేహం కుళ్లిన స్థితిలో కనిపించింది. సదరు కాంట్రాక్టర్ సడ్డి విష్ణువర్ధన్‌రెడ్డికి ఇట్టి విషయాన్ని ఫోన్‌లో చెప్పగా సంఘటనా స్థలానికి చేరుకున్న విష్ణువర్ధన్‌రెడ్డి మృతదేహం వద్ద ఎరుపు రంగు చీర, పక్కన బండ రాయి, మద్యం సీసాలు, వాటర్ బాటిళ్లు, కనిపించగా అనుమానం కలిగి శామీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి ఇన్‌స్పెక్టర్ బి.నవీన్‌రెడ్డి అనుమానాస్పద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తేది 02.04.2019న ఇన్‌స్పెక్టర్ నవీన్‌రెడ్డి అలియాబాద్ గ్రామానికి చేరుకుని అక్కడ నివసిస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా మృతురాలిని హత్యచేసి మొబైల్ ఫోన్‌ను దొంగిలించినట్టు స్వచ్ఛందంగా ఒప్పుకోవడంతో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణ పూర్తైన అనంతరం సాక్ష్యాధారాలతో న్యాయస్థానం ముందు పోలీసులు సమర్పించారు. పూర్వాపరాలు విచారించిన అనంతరం 06.01.2026 నాడు మేడ్చల్ జిల్లా కోర్టు అదనపు సెషన్స్ జడ్జి బానుమతి నిందితుడు మాగాని రాములుకు వేయి రూపాయల జరిమానాతో పాటు జీవిత ఖైదు శిక్ష విధించారని మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.




## పేదలకు సిఎం సహాయనిధి ఓ సంజీవిని

**ప్రజాపక్షం /కూకట్‌పల్లి :** ఆర్థికస్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు సీఎం సహాయనిధి సంజీవినిలా ఉపయోడపడుతుందని కూకట్‌పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని శ్రీ హేమ దుర్గ భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మూసాపేట్ డివిజన్‌కు చెందిన యు. సాయమ్మకు రూ.60,000, ఈశ్వరమ్మ భూపతికి రూ.60,000, సుజాత వరుడుకు రూ.38,000, ఫతేనగర్ డివిజన్‌కు చెందిన మొహమ్మద్ యూసఫ్ ఉద్దీన్‌కు రూ.60,000, అబ్బాస్‌కు రూ.60,000లను బండి రమేష్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధితో నియోజకవర్గంలో వందలాదిమంది బాధిత ప్రజలు మెరుగైన వైద్య సేవలతో తమ ఆరోగ్యాలకు స్వస్థత కల్పించుకున్నారని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, బండి రమేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డ్రైవర్లు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి : జైపాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** రోడ్డు భద్రత అనేది కేవలం వాహన నిబంధనలే కాకుండా డ్రైవర్లు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా ఆర్‌టిఎ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం హకింపేటలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో డ్రైవర్లుకు ఆర్‌టిసి ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ నర్సింహా ఆద్వర్యంలో బస్సు డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన జిల్లా ఆర్‌టిఎ మెంబర్ జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ అతి వేగంగా వాహనాలు నడపకూడదని ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని పేర్కొన్నారు. కంటి చూపు లోపాలు, రక్తపోటు, షుగర్ వంటి సమస్యలు రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతాయని సూచించారు. అనంతరం ఆర్‌టిసి ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ నర్సింహా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో మానవ తప్పిదాలే ప్రధాన కారణమని అందులో డ్రైవర్ల ఆరోగ్య సమస్యలు కూడ ముఖ్యమైన అంశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి డ్రైవర్లు పాల్గొన్నారు.



## మద్యం మత్తులో డ్రైవింగ్...నిండు ప్రాణం బలి

**ప్రజాపక్షం/దుండిగల్ :** మద్యం మత్తులో కారు నడిపిన సంఘటనలో ఇరువురికి తీవ్రగాయాలు కాగా ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చెయడం వల్లే ఇద్దరు తీవ్రగాయాలపాలైనట్లు సిసి ఫుటేజీలో స్పష్టంగా ఉంది, కేసు నమోదు చేసుకున్న పోలీస్‌లు ఆ దిశగా విచారణ చేపట్టారు. నాలుగు రోజులుగా మృతువుతో పోరాడిన బాధితుడు బానుదాస్(40) ఈ నెల 6న మధ్యాహ్నం తుదిశ్వాస విడిచాడు. దుండిగల్ పోలీస్‌లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మర్దారా గ్రామం, జాలకోట్ మండలం, లాతూర్ జిల్లా మహారాష్ట్ర కు చెందిన బానుదాస్ గంగారాం కాలే (40) నగరానికి బంధువులను కలిసేందుకు చుట్టం చూపుగా వచ్చాడు, బహదూరపల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలో బంధువుల కార్పెంటర్ షాప్ దగ్గర అతనితో పాటు అతని మనువడు తనీష్(16) కూర్చున్నారు. మృతు శకటంలా వచ్చిన ఏపీ16డిఎల్5216 గా ఐకో స్పోర్ట్స్ కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టగా తాతా మనవడికి తీవ్రగాయాలు అయ్యాయి. పక్కనే ఉన్న ద్విచక్రవాహనాలు సైతం ధ్వంసం అయ్యాయి, కుటుంబ సభ్యులు స్థానికంగా ఉండే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యంకోసం సోమవారం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు, చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నిందితులపై చర్యలు తీసుకునేందుకు పోలీసులు వెనకడుగు వేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. సిసి ఫుటేజీలో స్పష్టంగా ఉన్నా నిందితులను అరెస్ట్ చేయాల్సింది పోయి నిందితుల కుటుంబ సభ్యులను పిలిచి మాట్లాడడం వల్ల కేసు పక్కదోవ పట్టే ప్రమాదం ఉందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. దుండిగల్ సిఐ పి సతీష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. నిందితులు మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం సంభవించినట్లు తెలిపాడు. కారులో నలుగురు ఉన్నారని నిందితులపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.



## ప్రజల పక్షాన నిలుస్తున్న 'ప్రజాపక్షం'

### క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** వాస్తవాలను నిర్భయంగా తెలియజేస్తూ ప్రజల పక్షాన ప్రజాపక్షం దినపత్రిక నిలుస్తుందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం ప్రజాపక్షం 2026 సంవత్సరం క్యాలెండర్‌ను ఎల్‌బి నగర్ ప్రజాపక్షం విలేకరి మెగావత్ సీతారామ్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ప్రజాపక్షం దినపత్రిక పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ఏ. వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### క్యాలెండర్ ఆవిష్కరించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి

బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ఎల్‌బి నగర్ ప్రజాపక్షం రిపోర్టర్ సీతారామ్‌తో కలిసి వారి నివాసంలో ప్రజాపక్షం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానం చేయడంతో పాటు వారి పక్షాన నిలువాలని కోరారు.

## విద్యుత్‌సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** మంగళవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులోని క్రిష్టియన్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, శ్రీనగర్ కాలనీల్లో ప్రజాబాట పేరిట విద్యుత్ శాఖ అధికారులతోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, కత్తి చంద్రశేఖర్ అప్ప, చందులు పర్యటించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సరి చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఇందుకు విద్యుత్ డిఈ శ్యాంసుందర్‌రెడ్డి స్పందిస్తూ కాలనీల్లో విద్యుత్ సమస్యలు లేకుండా ప్రక్షాళన చేస్తామని, ప్రజలకు విద్యుత్ సమస్య అనేది లేకుండా చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎఇ వినోద్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు అండగా ఉంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** సర్పంచులకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఫరూఖ్‌నగర్ మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సర్పంచులు ముందుండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. **సర్పంచుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక...**సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా చించోడు సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మధురాపురం సర్పంచ్ ఎల్.శివారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆర్.బాబునాయక్, శమిమ్ భేగం, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ముడావత్ శ్రీనునాయక్, ఎంసి ప్రవీణ్‌కుమార్, కార్యదర్శులుగా గోపాల్‌రెడ్డి, రాజునాయక్, సహాయ కార్యదర్శులుగా ఆర్.మల్లేష్ గౌడ్, చక్కటి శివకుమార్ యాదవ్, ప్రచార కార్యదర్శులుగా శకుంతల ఆనంద్, వి.జంగయ్య, కోశాధికారిగా భవాని, సుజాత, మల్లేష్‌లు ఎన్నికయ్యారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం



**ప్రజాపక్షం/కేశంపేట:** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంగా మారిందని సర్పంచ్ భాస్కర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామానికి చెందిన మూడావత్ బిక్యా రూ.29,500, బద్క శిరీషకు రూ.11వేలు చొప్పున చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సపూరా ఆమేర్, వార్డు సభ్యులు చంద్రయ్య, రమేష్, రిజ్వానభేగం, మోహిజ్, వెంకటమ్మ, మల్లయ్య, నేతలు వెంకట్ రెడ్డి, జంగయ్య, శ్రీశైలం, ఖాజాపాషా, బద్క మల్లయ్య, ముత్యాలు, బద్రూద్దీన్, విరస్వామి, రమేష్, సాయిలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు



**ప్రజాపక్షం/మియాపూర్:** మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద నిత్యం నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశ గా చర్యలు తీసుకుంటున్నట్లు జిహెచ్‌ఎంసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ట్రాఫిక్ సిఐ ప్రశాంత్‌తో పాటు జిహెచ్‌ఎంసి అధికారులతో కలిసి బొల్లారం చౌరస్తా పరిసరాలను పరిశీలించారు. మియాపూర్ చౌరస్తా నుంచి బొల్లారం చౌరస్తా వరకు పర్యటించి మూల మలుపులు, డివైడర్లు, యూటర్న్‌లు తదితర అంశాలను పరిశీలించారు. ట్రాఫిక్ నిలిచిపోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ట్రాఫిక్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం అధికారులు డిఇ శ్రీదేవి, ఎఇ ప్రశాంత్, నాయకులు బందారు మోహన్ ముదిరాజ్, నరేష్, వెంకటేష్, శివ ముదిరాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు అన్వర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు సాధించిన ఘనత సిపిఐదే

### సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 18న ఖమ్మంలో నిర్వహించనున్న బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలిరావాలని సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ పిలుపునిచ్చారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని గురుబ్రహ్మ నగర్‌లో మంగళవారం సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా అరుణ పతాకాన్ని స్టాలిన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం శాఖా కార్యదర్శి న్యారా మోనీ నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ సిపిఐ అనేక త్యాగాలు చేసి ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, సామాన్యులకు చట్టబద్ధమైన హక్కులను సాధించి పెట్టిందని తెలిపారు. నగరంలో పేద ప్రజల కోసం వందల ఎకరాల ప్రభుత్వ భూములపై గుడిసెలు వేసి, రాజీలేని ఉద్యమాల ద్వారా లక్ష మందికి పైగా ప్రజలకు భూమిపై హక్కులు కల్పించడంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు. ఇంతటి పోరాట చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా పోరాటాలకు ఎర్ర జెండాలే కేరాఫ్ అడ్రస్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖైరతాబాద్ నియోజకవర్గ కార్యదర్శి మామిడి చెట్ల వెంకటస్వామి మాట్లాడుతూ పాలకులకు పేద ప్రజలపై చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఆశించిన అభివృద్ధి జరగలేదని విమర్శించారు. శ్రమనే నమ్ముకుని జీవించే కార్మిక వర్గానికి నాయకత్వం వహిస్తూ, యాజమాన్యాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీయేనని అన్నారు. విద్యార్థులు, యువజనులు, మహిళలు, రైతులు, బుద్ధిజీవుల హక్కుల కోసం అనేక సంఘాలను ఏర్పాటు చేసి, వారి సమస్యల పరిష్కారానికి సిపిఐ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సునీత కళ్యాణ్, భగత్ సింగ్ బాలరాజు, చిన్న భీమేష్, శ్రీనివాస్, తిరుపతి, లక్ష్మి నరసమ్మ, సాయి రాజా, నవీన్, సాయిలు, స్వప్న, అనిత లక్ష్మి పాల్గొన్నారు?

## పరిశుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి

### జిహెచ్‌ఎంసి అదనపు కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్‌ఎంసి పరిధిలో అమలవుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్.బి. నగర్ జోన్‌ల ఇన్‌చార్జ్ అదనపు కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి బోయిన్‌పల్లి సర్కిల్ లోని పారిశుద్ధ్య ఏర్పాట్లను మంగళవారం తనిఖీ చేశారు. తనిఖీ అనంతరం బోయిన్‌పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్‌డబ్ల్యుఎం), శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లతో అదనపు కమిషనర్ సమావేశమయ్యారు. ఇంటింటి చెత్త సేకరణను మరింత బలోపేతం చేయాలని, శాట్ ఆటోల క్రమబద్ధ హాజరు నిర్ధారించాలని, డివిజన్ స్థాయిలో పరిశుభ్రత నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ సామర్థ్యాన్ని పెంచుతూ జివిపిలను పూర్తిగా తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# 10న తుది ఓటరు జాబితా విడుదల

### రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**ప్రజాపక్షం/రంగారెడ్డి:** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు జరిపిన మీదట జనవరి 10వ తుది జాబితా వెలువరిస్తామన్నారు. మున్సిపల్ స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందని స్పష్టం చేశారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటర్ జాబితా తయారీలో బిఎల్‌ఓలు, బిఎల్‌ఏలు సమన్వయంతో పనిచేసి జాబితాను తయారు చేయాలని, వివాహాలు చేసుకొని వెళ్ళిన వారి



పేర్లు, ఇండ్లు మరిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, ఓటర్ జాబితాలో తప్పులు దొర్లకుండా క్షుణ్ణంగా పరిశీలించి ఫైనల్ గా ఓటర్ జాబితాను తయారు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ ను కోరగా అందుకు అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ ఓటర్ జాబితా తయారీలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఫైనల్ జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ సిహెచ్.కృష్ణారెడ్డి, పిడి మెప్మా వెంకట సత్యనారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు లక్ష్మీపతిగౌడ్, మదుపు వేణుగోపాల్, నిట్టూ జగదీశ్వర్, బి.శ్రవణ్, సిహెచ్.దేవదాస్, ఎన్.మల్లారెడ్డి,మల్లేశ్ యాదవ్, వై.నారాయణ యాదవ్, జెలమోని రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణకు 'హైడ్రా' దిక్సూచి : రంగనాథ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) విపత్తుల నిర్వహణలో కొత్త దిశను చూపుతోందని హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ తెలిపారు. ముస్సోరీలోని ఎల్‌బిఎస్‌ఎన్‌ఏలో జరిగిన సదస్సులో ఆయన హైడ్రా విధి విధానాలు, లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. చెరువులు, నాలాల పునరుద్ధరణతో హైదరాబాద్‌లో వరద ముప్పు గణనీయంగా తగ్గిందన్నారు. ఇప్పటివరకు హైడ్రా సుమారు 1,313 ఎకరాల ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుందని, వాటి విలువ సుమారు రూ.65,650 కోట్లు ఉంటుందని తెలిపారు. దేశవ్యాప్తంగా హైడ్రా వంటి వ్యవస్థ అవసరమని సీనియర్ ఐఏఎస్ అధికారులు ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు.



# పరిధి పెరిగింది.. బాధ్యతతో విధుల నిర్వహణ




జలమండలి ఉద్యోగులకు ఎండి అశోక్ రెడ్డి సూచన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జలమండలి ఇంజనీర్స్ అసోసియేషన్, టిజిఓ, టిఎన్‌జిఓ డైరీలు, క్యాలెండర్లను జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి పరిధి విస్తరించిన నేపథ్యంలో జలమండలి పరిధి కూడా పెరుగుతుందని, దాంతో ఉద్యోగుల బాధ్యత మరింత పెరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈడి మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ గత వేసవిలో ఉద్యోగులు సమర్థంగా పనిచేశారని, ఈ ఏడాది కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో టెక్నికల్ డైరక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రాజెక్ట్ డైరక్టర్ శ్రీధర్, ఆపరేషన్ డైరక్టర్ వినోద్ భార్గవ, జెఈఎ అధ్యక్షుడు రాజశేఖర్, టిజిఓ ప్రధాన కార్యదర్శి చంద్రజ్యోతి, టిఎన్‌జిఓ జలమండలి అధ్యక్షుడు మహేశ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అజయ్ సింగ్ ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### అక్రమ నల్లా కనెక్షన్లపై జలమండలి కొరడా
### 19 మందిపై ఎఫ్ఐఆర్

జలమండలి ఎండి అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు అక్రమ నల్లా కనెక్షన్లపై విజిలెన్స్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. జలమండలి ఓ అండ్ ఎం డివిజన్–6 (ఎస్ఆర్‌నగర్) పరిధిలో అక్రమంగా నల్లా కనెక్షన్లు తీసుకున్న 19 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. జిహెచ్‌ఎంసి రోడ్డు నిర్మాణాన్ని అదునుగా తీసుకుని అధికారుల అనుమతి లేకుండా తాగునీటి పైప్ లైన్ నుంచి అక్రమ కనెక్షన్లు తీసుకున్నట్లు గుర్తించారు. అక్రమ కనెక్షన్లు తొలగించి కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుండా తాగునీటి లేదా సీవరేజ్ కనెక్షన్లు తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని జలమండలి అధికారులు హెచ్చరించారు. అక్రమ కనెక్షన్‌లపై సమాచారం ఇవ్వాలనుకునేవారు 9989998100, 9989987135 నంబర్లకు ఫోన్ చేయవచ్చు అన్నారు.



## ఆరోగ్య కేంద్రాల ద్వారా నిరంతర ఉచిత ఆరోగ్య సేవలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వెంకటి




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (యుపిహెచ్‌సి) ద్వారా ప్రజలకు నిరంతరంగా మెరుగైన ఉచిత ఆరోగ్యసేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి వైద్యాధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రి సమావేశ మందిరంలో వివిధ కార్యక్రమాల అధికారులు, ఎస్‌పిహెచ్‌ఓలు, వైద్యాధికారులు,సూపర్వైజర్లు, సిబ్బందితో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి యుపిహెచ్‌సిలో గర్భిణీల నమోదు సంఖ్య పెంచాలని, ప్రభుత్వ లక్ష్యాలను వైద్యాధికారులు నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్, ఇన్‌చార్జ్ అడిషనల్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ జయశ్రీ, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీకళ, డాక్టర్ ఆశ్రిత రెడ్డి, డాక్టర్ శ్రీలక్ష్మి , జిల్లా మాస్ మీడియా అధికారి రాములు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

### ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** పార్కుల సుందరీకరణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎల్‌బి నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని వైదేహి నగర్ నార్త్ లో జిహెచ్‌ఎంసి నిధులతో మంజూరు చేసిన నూతన ఓపెన్ జిమ్‌ను బిఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్కుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందని, పార్కుల వలన కాలనీ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిమ్‌తో ప్రజలకు సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, రాజేందర్‌రెడ్డి, లక్ష్మి నారాయణ, వెంకట నరసింహారెడ్డి, మూర్తి వెంకటేష్ గౌడ్, చక్రధర్, వైదేహి నగర్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి వెంకటయ్య, ప్రకాష్ బాబు, వేణుగోపాల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## కరెంట్ సమస్యలు రాకుండా చర్యలు



**ప్రజాపక్షం/అబ్దుల్లాపూర్ మెట్ :** అబ్దుల్లాపూర్ మెట్ గ్రామంలోని 4,5 వార్డ్ లలో కరెంట్ వైర్ల కింద ఉన్న చెట్లను విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలకు ఆటంకం కలవకుండా కరెంట్ వైర్ల కింద ఉన్న చెట్లను తొలగించాలని అబ్దుల్లాపూర్ గ్రామ సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలంగౌడ్ మండల విద్యుత్ శాఖ అధికారి నరేందర్ కోరినట్లు తెలిపారు. కరెంట్ సమస్యలు రాకుండా చూడాలని, గ్రామంలో ఎక్కడనైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి, మచ్చగొని మహేందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బోడుసు రాఘవేందర్ యాదవ్ పాల్గొన్నారు.

## వినియోదారుడికి 24గంటలు సేవలు

### 8న ది విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ శాఖ ప్రారంభం



**ప్రజాపక్షం/హయత్ నగర్ :** ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ 59వ శాఖ హయత్ నగర్‌లో 8న సంస్థ పూర్వ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మనం ఆంజనేయులు,ప్రారంభిస్తారని ప్రస్తుత చైర్మన్ జెవి.సత్యనారాయణ మూర్తి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాంక్ కేవలం డిపాజిట్ల మీదనేకాకుండా పేద మధ్య తరగతి వారికీ అందుబాటులో ఉండి వారికి రుణాలు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. గోల్డ్ లోన్‌లు, ఎం ఎస్ఇలోన్ లు, లాకర్ సదుపాయాలున్నాయన్నారు. వినియోదారుడి 24గంటలు సేవలు అందించడమే బ్యాంక్ ప్రధాన ఉదేశ్యం అని తెలిపారు. కార్యక్రమములో డైరెక్టర్లు జొన్నలగడ్డ ప్రసాద్, చిన్న కోటేశ్వర్‌రావు, పెద్ది ప్రసాద్, అవని ప్రసాద్, వెంకట దుర్గ, బ్యాంక్ సిబంది పాల్గొన్నారు

# జూరాల నుంచి నీరు ఎలా తరలిస్తారో చెప్పాలి

### ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** జూరాల ప్రాజెక్టు నుండి 90టిఎంసిల నీటిని పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఎలా తరలిస్తారో చెప్పాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులోని నార్లపూర్ రిజర్వాయర్‌ను ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డితోపాటు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నేతలు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు నుండి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నీరు తీసుకోవాల్సి ఉండేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు తీసుకువెళ్ళడం జరిగిందని గుర్తు చేశారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం జూరాల ప్రాజెక్టు ద్వారా నీరు తీసుకోవాలని చెప్పడంలో అంతర్యమేమిటో చెప్పాలని పేర్కొన్నారు. వీలైతే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చి జూరాల ప్రాజెక్టుకు వచ్చి పరిశీలించి ప్రజలకు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. నార్లపూర్ వరకు ప్రాజెక్టుల పనులు పూర్తి చేశారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఎందుకు పనులు మొదలు పెట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు పనులు చేపట్టి పూర్తి చేయడంతోపాటు వెనకబడిన పాలమూరు జిల్లా ప్రజలకు సాగునీరు, తాగు నీరు అంధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణాల్లో ఆలసత్వం వహిస్తే ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం తద్యమని ఆయన పేర్కొన్నారు.



బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'రామమ్'. ఈ చిత్రాన్ని దోనేపుడి చక్రపాణి సమర్పణలో చిత్రాలయం బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ వేణు దోనేపూడి నిర్మిస్తున్నారు. లోకమాన్య దర్శకత్వం వహిస్తున్నారు. ది రైజ్ ఆఫ్ అకిరా ట్యాగ్ లైన్ తో తెరకెక్కుతున్న రామమ్ సినిమా నుంచి బెల్లంకొండ సాయి శ్రీనివాస్ షాడో తో రిలీజ్ చేసిన ప్రీ లుక్ పవర్ ఫుల్ గా కనిపిస్తోంది. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుగుతోంది.



## భారీ సెట్‌లో భోగి షూటింగ్

శర్వానంద్ హీరోగా సంపత్ నంది రూపొందిస్తున్న పాన్ఇండియా సినిమా భోగి. ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తున్నారు.1960 బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఈ సినిమా ఇది. ఈ చిత్రం టైటిల్ ఫస్ట్ స్పార్క్ అనే పవర్ ఫుల్ కాన్సెప్ట్ వీడియో అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా కొత్త షూటింగ్ హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్లో ప్రారంభమయ్యింది. ఈ కీలక షెడ్యూల్లో టాకీ పార్ట్ ని చిత్రీకరించనున్నారు. శర్వానంద్ సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి భీమ్స్ మ్యూజిక్ అందిస్తున్నారు. డిఓపి కిషోర్ కుమార్, కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్. భోగి సినిమాను తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు. ఈ చిత్రానికి రచయిత, దర్శకత్వం: సంపత్ నంది.


## ఆది, సాయి కుమార్‌లతో బొమ్మరిల్లు – 2 తీయొచ్చు




యుగంధర్ ముని దర్శకత్వంలో ఆది సాయి కుమార్ హీరోగా ఇటీవల విడుదలైన శంబాల సినిమా థాంక్స్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు హాజరై, చిత్రయూనిట్ మొత్తాన్ని అభినందించారు. ఈ సందర్భంగా దిల్ రాజు మాట్లాడుతూ విడుదలైన అన్ని సినిమాల ఫాలో అప్ చేస్తుంటే శంబాల 100 పర్సెంట్ సక్సెస్ అని విన్నా. ఈ సినిమాకు పబ్లిక్‌లో మంచి టాక్ రావడం, విజయవంతంగా నిలబడటం చాలా సంతోషకర విషయం. ఈ సినిమా ఆదికి 25వ సినిమా, ఈ 25వ సినిమా విజయవంతం కావడం రియల్లీ హ్యాపీ. ఒకప్పుడు బొమ్మరిల్లు సినిమా సినీ ఇండస్ట్రీలో చాలా చేంజ్ తీసుకొచ్చింది. నిజంగా బొమ్మరిల్లు 2 తీయాలంటే మాత్రం ఆది, వాళ్ళ నాన్న సాయి కుమార్‌లతో తీయాలి. కొడుకు సక్సెస్ కోసం తండ్రి పడే తపన మాటల్లో చెప్పలేం. అలా సాయి కుమార్ తన కొడుకుతో పాటు శంబాల టీమ్ మొత్తానికి బ్యాక్ బోన్‌గా నిలిచి సినిమా విజయంలో భాగమయ్యారు. ఈ థ్యాంక్స్ మీట్ లో ఆది , సాయికుమార్ , దర్శకుడు యుగంధర్, నిర్మాత మహిధర్ రెడ్డి ,మరో నిర్మాత రాజశేఖర్, హీరోయిన్ అర్చన అయ్యర్ పాల్గొన్నారు.

## 9న జన నాయకుడు

దళపతి విజయ్ హీరోగా నటిస్తున్న మూవీ 'జన నాయకుడు'. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యాన్ర హెచ్.వినోద్ దర్శకత్వంలో సినిమా రూపొందుతోంది. సంక్రాంతి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున జనవరి 9న ఈ సినిమా రిలీజ్ కానుంది. మూవీపై భారీ అంచనాలున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి 'ఒక పేరే అలరారు..' అనే లిరికల్ వీడియో సాంగ్ను రిలీజ్ చేశారు. రాక్స్టార్ అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యం వహిస్తోన్నజన నాయకుడు సినిమాలోని ఈ పాటను తెలుగులో శ్రీనివాస మౌళి రాయగా, శ్రీకృష్ణ, విశాల్ మిశ్రా ఆలపించారు. పాటలోని బలమైన సాహిత్యం దానికి తగ్గ బీట్ అందరినీ మెప్పిస్తోంది. తన అభిమానులతో దళపతి విజయ్కున్న గాఢమైన అనుబంధాన్ని ఈ పాట ద్వారా వ్యక్తం చేశారు. అన్నీ డిజిటల్ ఫ్లాట్ఫామ్స్లో పాట దూసుకెళ్తోంది. కెవిఎన్ ప్రొడక్షన్స్ నుంచి వస్తోన్న తొలి పాన్ ఇండియా మూవీ 'జన నాయకుడు' కావటం ఓ ప్రత్యేకత. అలాగే విజయ్ కెరీర్లోనే ఇదొక మైల్ స్టోన్ మూవీ. ఇంతకు ముందు ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ను గమనిస్తే.. అందులో ఆయన తన అభిమానులతో కలిసి ఓ సెల్ఫీ తీసుకుంటూ కనిపించారు. విజయ్కి ఉన్న తిరుగులని అభిమాన గణం. ఐదు రోజులు పండుగ వీకెండ్ కలిసి రావటం, ప్రపంచ వ్యాప్తంగా జన నాయకుడు సినిమాపై ఉన్న ఆసక్తితో సినిమా బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటుతుందని ట్రేడ్ సర్కిల్స్ అంటున్నాయి. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల హృదయాలను భావోద్వేగంగా తాకే, చిరకాలం గుర్తుండిపోయే సినీ అనుభూతిని అందించనుంది.





## టాక్సిక్‌లో రుక్మిణీ వసంత్ పోస్టర్ రిలీజ్

కేజీఎఫ్ హీరో యష్ నటిస్తున్న తాజా చిత్రం టాక్సిక్ : ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' సినిమా రిలీజ్కు కౌంట్ డౌన్ మొదలైంది. మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్డేట్స్ సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఇప్పటికే రగ్డ్ లుక్లో యష్ పోస్టర్ ను విడుదల చేసి, హుమా ఖురేషి పోస్టర్, నయనతార పోస్టర్ ను విడుదల చేసిన సినిమా నిర్మాతలు తాజాగా రుక్మిణీ వసంత్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. రుక్మిణీ వసంత్ మెలిసా అనే పాత్ర చేస్తోంది. ఈ సినిమాను పండుగల సీజన్ గుడి పద్వ, ఉగాది, ఈద్ కలిసి వస్తున్న సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత రాజీవ్ రవి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, సంగీతాన్ని యష్తో కేజీఎఫ్ లో కలిసి పనిచేసిన రవి బస్రూర్ అందిస్తున్నారు. ఎడిటింగ్ వర్క్ను ఉజ్వల్ కులకర్ణి ..ప్రొడక్షన్ డిజైన్ బాధ్యతలను టీపీ ఆబిద్ నిర్వహిస్తున్నారు. జాన్ విక్ వంటి చిత్రాలకు పని చేసిన హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జెజె పెర్రీ, జాతీయ అవార్డు గ్రహీత అన్బరివ్ కలిసి ఈ చిత్రంలోని కీలక యాక్షన్ సన్నివేశాలను రూపొందిస్తున్నారు. యష్, గీతూ మోహన్ దాస్ రాసిన ఈ కథను గీతూ మోహన్ దాస్ డైరెక్టర్ చేస్తున్నారు. ఇంగ్లీష్, కన్నడలో సినిమాను చిత్రీకరిస్తోన్న ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, మలయాళం సహా ఇతర భాషల్లో అనువాదం చేసి రిలీజ్ చేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్స్టర్ క్రియేషన్స్ బ్యానర్స్పై వెంకట్ కె.నారాయణ, యష్ ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## వేసవి సెలవుల్లో రానున్న చెన్నై లవ్‌స్టోరీ



కిరణ్ అబ్బవరం హీరోగా హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా 'కలర్ ఫొటో', 'బేబి' వంటి మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ 'చెన్నై లవ్ స్టోరీ'. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. 'చెన్నై లవ్ స్టోరీ' మూవీ రిలీజ్ చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఈ సమ్మర్ లో 'చెన్నై లవ్ స్టోరీ' సినిమా గ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మెలోడీ బ్రహ్మ మణిశర్మ 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ చిత్రానికి ఆర్ట్ భాస్కర్ ముదావత్, ఎడిటర్ సంతోష్ నాయుడు, డీవోపీ విశ్వాస్ డేనియల్, పాటలు అనంత శ్రీరామ్, సంగీతం మణిశర్మ, లైన్ ప్రొడ్యూసర్ శ్యామ్ ప్రసాద్ మేక, స్క్రీన్ ప్లే, డైరెక్షన్ రవి నంబూరి.

## 'సరస్వతి' షూటింగ్ పూర్తి

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న చిత్రం'సరస్వతి'. హైకాన్సెప్ట్ థ్రిల్లర్గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ చిత్రంతో తొలిసారిగా దర్శకురాలిగా మారిన వరలక్ష్మి శరత్ కుమార్, తానే ప్రధాన పాత్రలో నటిస్తూ పక్కా ప్లానింగ్, క్లియర్ విజన్తో అనుకున్న సమయానికి షూటింగ్ను పూర్తిచేశారు. ఫైనల్ అవుట్పుట్ అద్భుతంగా వచ్చింది. 'సరస్వతి' చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండబోతోంది. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ సరస్వతి చిత్ర షూటిం గ్ను విజయవంతంగా పూర్తి చేశాం. ఈ ప్రయాణంలో నాకు పూర్తి సహకారం అందించిన ప్రతి ఒక్క ఆర్టిస్ట్కు, టెక్నీషియన్కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ను ప్రారంభించబోతున్నాం అన్నారు. ఈ చిత్రంలో జీవా, ప్రకాష్ రాజ్, నాజర్, ప్రియమణి, రాధిక వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రానికి థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, ఎ.ఎం. ఎడ్విన్ సకే కెమెరా మ్యాన్. వెంకట్ ఎడిటర్, సుధీర్ ఆర్ట్ డైరెక్టర్. ప్రవీణ్ డేనియల్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.



## గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో 'రిమ్జిమ్'

1990ల కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో చోటుచేసుకున్న సంఘటనల ఆధారంగా హేమ సుందర్ దర్శకత్వంలో, సతీశ్ రెడ్డి, డా.మానస, శ్రీనివాసరావు నిర్మాణంలో తెరకెక్కుతున్న సినిమా 'రిమ్జిమ్'. 'అస్లీదమ్' అనే ట్యాగ్‌లైన్‌తో సినిమా రూపొందుతోంది. స్నేహం, ప్రేమ కథగా రూపొందిన ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఎ వి ఆర్ మాస్, సి విజువల్స్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఆస్కార్ అవార్డు విన్నర్ రాహుల్ సిప్లిగంజ్ కీలక పాత్రలో నటించగా, ఆయన పాడిన రెండు పాటలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. హేమ సుందర్ దర్శకత్వంలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రధాన పాత్రలో అజయ్ వేద్, హీరోయిన్‌గా ప్రజన నటిస్తున్నారు. ఇతర ముఖ్య పాత్రల్లో బిత్తిరి సత్తి, రాజ్ తిరందాస్ కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం కొక్కిలగడ్డ ఇఫ్రాయిం, సినిమాటోగ్రఫీ వాసు పెండం, ఎడిటింగ్ మత్స రోహిత్ నిర్వహిస్తున్నారు. 'గ్యాంగ్‌స్టర్' నేపథ్యంలో సాగే ఈ సినిమా త్వరలోనే విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



## వరంగల్ కోట భూముల్లో అక్రమ నిర్మాణాలు తొలగించండి

### సిఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వరంగల్ కోట భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని, కాకతీయుల వారసత్వ సంపదను కాపాడాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి కోరారు. వరంగల్ కోట భూముల్లో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని సిఎం రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి లేఖ రాశారు. ఎఎస్ఐ ఆధీనంలోని చారిత్రక వరంగల్ కోట భూములపై ఆక్రమణలు చట్టవిరుద్ధమన్నారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధీనంలో ఉన్న స్మారక ప్రదేశంలో ఆక్రమణలపై పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎఎస్ఐ అధికారులు లేఖలు రాసినా చర్యలు చేపట్టలేదన్నారు. రెవెన్యూ రికార్డుల్లో కోట భూములను ఎఎస్ఐకి చెందినవిగా కాకుండా ప్రభుత్వ భూములుగా చూపడం వల్ల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవడంలో అడ్డంకులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ తప్పులను సరిదిద్దాలని కోరారు. ఇటీవల మట్టిగోడ, రాతి కోడ ప్రాంతాల్లో ఆక్రమణలు జరిగి, కొత్త నిర్మాణాలకు మార్గం సుగమం చేస్తున్నారని తన లేఖలో కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వరంగల్ కోట పరిసరాల్లో అక్రమ నిర్మాణాలను తొలగించడం, ఆక్రమిత భూములను తిరిగి భారత పురావస్తు శాఖకు అప్పగించాలన్నారు. చారిత్రక వారసత్వ పరిరక్షణలో భారత పురావస్తు శాఖకు పూర్తి సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వం తరపున లేన లేఖలో కిషన్ రెడ్డి కోరారు.

## 'విద్యుత్ ఉద్యోగులకు వేతన సవరణ కమిటీని నియమించాలి'

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు ఉద్యోగులకు వేతన సవరణ కమిటీని నియమించి, ఏప్రిల్ నుంచి నూతన వేతనాలు చెల్లించాలని తెలంగాణ విద్యుత్తు ఒసి, బిసి ఉద్యోగుల జెఎసి విజ్ఞప్తి చేసింది. ంగళవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జెఎసి రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి, కన్వీనర్ ముత్యం వెంకన్నగౌడ్, కో–కన్వీనర్ సి.భానుప్రకాశ్‌లు మాట్లాడారు. 1999–2004 మధ్యలో ఉద్యోగాల్లో చేరిన విద్యుత్తు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. ఆర్టిజన్ ఉద్యోగులకు పదోన్నతులివ్వాలని, ఈపిఎఫ్ సీలింగ్‌ను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జెఎసి ప్రతినిధులు యాదగిరి, విజయ్‌కుమార్, బొబ్బిలి మురళి, అశోక్ కుమార్, శ్రీనివాస్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన క్రీడాకారుల బృందం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** న్యూఢిల్లీలో జరగనున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ (విబివైఎల్‌డి)–2026లో పాల్గొనడానికి తెలంగాణ నుండి ఎంపికైన 68 మంది యువ ప్రతినిధుల బృందంతో మంగళవారం తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను లోక్‌భవన్‌లో కలిశారు. ఈ పోటీలు ఈ నెల 9 నుంచి 12 వరకు జరగనున్నాయని గవర్నర్‌కు క్రీడాకారులు తెలిపారు. లోక్ భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమము లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ యువ నాయకులను అభినందించారు. జాతీయ స్థాయి కార్యక్రమంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. విబివైఎల్‌డి–2026 కు ఎంపిక ప్రక్రియ ద్వారా రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచిన యువ ప్రతినిధులు, తమ వినూత్న ఆలోచనలు, నాయకత్వ అనుభవాలు , దేశ నిర్మాణం కోసం దార్శనికతను గవర్నర్‌తో పంచుకున్నారు. యువ నాయకుల ఉత్సాహం, నిబద్ధత, భవిష్యత్తును చూసే ఆలోచనలను గవర్నర్ ప్రశంసించారు.వైబివైఎల్‌డి వంటి వేదికలు దేశ భవిష్యత్ నాయకులను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, సమాజానికి, ప్రజా జీవితానికి అర్థవంతంగా తోడ్పడటం కొనసాగించాలని పాల్గొనేవారిని ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యువజన సర్వీస్ ల శాఖ డైరెక్టర్ డాక్టర్ సోనిబాలా దేవి, సెట్విన్ ఎండి కె. వేణుగోపాల్ రావు, యువజన సేవల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## డెంగీ నియంత్రణలో హైదరాబాద్ దేశానికి ఆదర్శం

### జిహెచ్ఎంసికి కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భాగ్యనగరంలో డెంగీ సహా ఇతర కీటకజనిత వ్యాధుల నియంత్రణకు మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి) తీసుకుంటున్న చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. అత్యాధునిక సాంకేతికతను జోడించి వ్యాధుల కట్టడిలో జిహెచ్ఎంసి సాధించిన పురోగతిని కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించింది.

**జాతీయ వేదికపై హైదరాబాద్ సక్సెస్ స్టోరీ**

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో నిర్వహించిన మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్స్ (ఎంఎస్‌యు) జాతీయ సమీక్షా సమావేశంలో హైదరాబాద్ మోడల్‌పై చర్చ జరిగింది. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పాల్గొని, నగరంలో వ్యాధుల నియంత్రణకు చేపట్టిన వ్యూహాలపై 'సాంకేతిక ఆధారిత వాహకజనిత




వ్యాధుల పర్యవేక్షణ, నిర్వహణ హైదరాబాద్‌లో డెంగీ నియంత్రణ విజయ గాథ' అనే అంశంపై ఆయన సమగ్ర పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో డెంగీ కేసులను గణనీయంగా తగ్గించడంలో సాంకేతికత కీలక పాత్ర పోషించిందని కమిషనర్ కర్ణన్ వివరించారు. వెక్టర్ బోర్న్ డిసీజెస్ (విబిడి) యాప్ ద్వారా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసిన విధానాన్ని తెలిపారు. జిఐఎస్ ఆధారిత డ్యాష్‌బోర్డులు, రియల్ టైమ్ డేటా అప్‌డేట్స్ ద్వారా క్షేత్రస్థాయిలో వెంటనే చర్యలు తీసుకోవడంతో డెంగీ నియంత్రణ సాధ్యమైందన్నారు. టెక్నాలజీ ఆధారిత డేటా విశ్లేషణతో పాటు వివిధ శాఖల మధ్య సమన్వయం కీల క పాత్ర పోషించిందని కర్ణన్ తెలిపారు. జిహెచ్ఎంసి అనుసరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డేటా ఆధారిత విధానం ఫలప్రదంగా ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. హైదరాబాద్ అనుసరిస్తున్న ఈ వినూత్న విధానం ఇతర మెట్రోపాలిటన్ నగరాలకు ఆదర్శనీయమని కేం ద్ర అధికారులు ప్రశంసించారు. డేటా ఆధారిత పర్యవేక్షణ, వేగవంతమైన స్పందన వల్ల ప్రాణనష్టాన్ని నివారించవచ్చని, ఇదే నమూనాను దేశవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## వెనిజులా అధ్యక్షుడి అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం: ఐప్సో

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** వెనిజులా అధ్యక్షుడిని అమెరికా అక్రమంగా అరెస్ట్ చేసి తమ దేశానికి తీసుకెళ్లడాన్ని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, మదురోతో పాటు ఆయన సతీమణినీ వెంటనే విడుదల చేయాలని ఐప్సో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.నాగేశ్వరరావు, కార్యదర్శి ఉమామహేష్‌లు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా, అమెరికా సైన్యం, వెనిజులా భూభాగంలోకి వచ్చి, ఇంట్లో ఉన్నటువంటి మదురోను, ఆయన సతీమణినీ అక్రమంగా అరెస్ట్ చేసి, తీసుకెళ్లడం గుండాయిజమనీ, అప్రజాస్వామికమని నాగేశ్వరరావు, ఉమామహేష్‌లు అమెరికా తీరును తీవ్రంగా ఖండించారు. మేడ్చల్ జిల్లా ఐప్సో కమిటీ ఆధ్వర్యంలో ఇసిఐఎల్ సెంటర్‌లో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అమెరికా, వెనిజులాలోని చమురు నిక్షేపాల మీద కన్నేసి, తప్పుడు కేసులు పెట్టి, తప్పుడుగా వ్యవహరించడాన్ని ప్రపంచమంతా ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐప్సో రాష్ట్ర నాయకులు డి.జి.నరేంద్ర ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రాంనారాయణ, వెంకటేశ్వర్లు, నిమ్మల నర్సింహా, రచ్చ కిషన్, మహాలక్ష్మి, ప్రమీల, జె.లక్ష్మి , సల్మాన్, బాబు తదతరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

పెన్షన్, ఆర్టిజన్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చేస్తామన్నారు. రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం ప్రజలతో విజయవంతంగా అమలవుతుందన్నారు.రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ లో అంతరాయం వచ్చినప్పుడు కార్మికులు తక్షణమే స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటున్నారన్నారు.అనంతరం ఎమ్మెల్సీ ప్రొఫసర్ కోదండరాం మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా కార్మికుల హక్కుల సాధన కోసం 75 సంవత్సరాలుగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ పని చేసిందన్నారు. టిఆర్ఎస్ హయాంలో కార్మికులు హక్కులను కోల్పోయారని, అలాంటి సమయాల్లో యూనియన్ కార్మికులకు అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఆర్టిజన్ కార్మికుల సమస్య కీలక ఉందన్నారు. ఎలక్ట్రిసిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్లు బలంగా పోరాటం చేస్తాయన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, ఉద్యమకారులకు గుర్తింపు లేకుండా చేసిందన్నారు.ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చక్కగా పరిపాలిస్తుందన్నారు. కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక అధ్యక్షులు కే రాజేందర్,ప్రధాన కార్యదర్శి సాయిబాబు,అదనపు ప్రధాన కార్యదర్శి వరప్రసాద్,సలహాదారులు జనార్ధన్ రెడ్డి,సంతోష్ కుమార్,సర్వేశ్వర్,మురళీ మోహన్,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హతమార్చిన తండ్రి

(మొదటి పేజీ తరువాయి)

నారాయణపేట జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల సమాచారం మేరకు. మరికల్ మండల పరిధిలోని తేలేరు గ్రామానికి చెందిన శివరాములు దంపతులకు రిత్విక (8), చైతన్య (5) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా, భార్య గతంలోనే విడాకులు ఇవ్వగా శివరాములు పిల్లలతో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలోనే పిల్లలకు క్రిమి సంహారక మందులు తాగించినట్లుగా సమాచారం. పిల్లలు త్వరగా చనిపోకపోవడంతో కోయిల్ సాగర్ కాలువలోని తీసుకెళ్లి కర్కశంగా తొక్కి చంపేసినట్లుగా తెలుస్తోంది. అనంతరం శివరాములు కూడా క్రిమిసంహారక మందు తాగినప్పటికీ ప్రాణాలు పోకపోవడంతో సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్‌ఫార్మర్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చివరకు చావలేని.. బతకలేని పరిస్థితులలో శివరాములు జరిగిన విషయాన్ని తెల్లవారుజామున గ్రామస్తులకు తెలిపాడు. ఈ సమాచారాన్ని పోలీసులకు తెలుపగా అక్కడికి మరికల్ సిఐ రాజేందర్, ఎస్సై రాములు పోలీసులతో కలిసి పిల్లలను పడేసిన కోయిల్ సగర్ కాలువ వద్దకు చేరుకున్నారు. అనంతరం పిల్లలను బయటకు తీయగా వారు అప్పటికే మృతిచెందారు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఉన్న శివరాములుకు మెరుగైన వైద్యం కోసం మహబూబ్ నగర్ లో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాము పేర్కొన్నారు.

## 'ఫాల్కన్' ఎండి అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

ఆమె తెలిపారు.

**నకిలీ వెబ్‌సైట్, యాప్‌తో మోసం:** నిందితులు www.falconsgroup.com పేరిట నకిలీ వెబ్‌సైట్‌తో పాటు మొబైల్ యాప్‌ను రూపొందించి, పేరున్న బహుళజాతి కంపెనీల పేర్లతో తప్పుడు ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ డీల్స్ సృష్టించారు. తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ప్రచారం చేసి పెట్టుబడిదారులను ఆకర్షించారని సిఐడి చీఫ్ చారుసిన్హా పేర్కొన్నారు. ఈ కుంభకోణంలో మొత్తం 7,056 మంది డిపాజిటర్ల నుంచి సుమారు రూ.4,215 కోట్లను అక్రమంగా సేకరించగా, అందులో 4,065 మంది పెట్టుబడిదారులు రూ.792 కోట్ల మేర మోసపోయినట్లు గుర్తించామన్నారు. బాధితుల ఫిర్యాదుల మేరకు 2025లో సైబరాబాద్ ఇఒడబ్ల్యూ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి, అనంతరం దర్యాప్తును తెలంగాణ సిఐడికి బదిలీ చేశారు. నిందితులపై బిఎ న్ఎస్ సెక్షన్లు 316(2), 318(4), 61(2)*తో పాటు టీఎస్‌పీడీఈఎఫ్ చట్టం, 1999 – సెక్షన్ 5 కింద కేసులు నమోదు చేశారు.

**ముంబయి విమానాశ్రయంలో అరెస్ట్..**

లుక్ అవుట్ సర్క్యులర్ ఆధారంగా, ఇరాన్ నుంచి తిరిగివస్తున్న సమయంలో జనవరి 5న ముంబై విమానాశ్రయంలో అమర్‌దీప్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తరలిస్తున్నారని చారుసిన్హా తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు డైరెక్టర్లు, సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, ఒక చార్టెర్డ్ అకౌంటెంట్ సహా మొత్తం 11 మందిని అరెస్ట్ చేశామని ఆమె వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా నిందితులకు చెందిన 12 ప్లాట్లు,4 లగ్జరీ కార్లు,రూ.8 లక్షల నగదు,21 తులాల బంగారం, రూ.20 కోట్ల విలువైన షేర్లు, రూ.8 కోట్ల బ్యాంక్ నిల్వలు, మొత్తం సుమారు రూ.43 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించి, అటాచ్ చేసే ప్రక్రియ కొనసాగుతోంది.అధిక లాభాలు ఇస్తామని హామీ ఇచ్చే ఆన్‌లైన్ పెట్టుబడి పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాస్తవికత లేని హామీలను నమ్మవద్దని సిఐడి అదనపు డిజి చారుసిన్హా హెచ్చరించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com